Vol. XI
No. 5.

29th September, 1978.
(Friday)
7 Asvin, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions. .. 649

Short Notice Questions and Answers. .. 676

Announcement:

re: Questions and Answers. .. 683

Business of the House. .. 683

Messages from the Council:

re: Passing of Bills. .. 693

Announcement:

re: Constitution of Committees. .. 694

Matters Under Rule 329:

re: Murder of Sri Chinna at Kothagudem. .. 697

re: Deterioration of Law and Order situation in Khammam Taluq. .. 699

re: Opening of Fire by a Landlord on Demonstrators at Chinamettalli Village, Karimnagar District. .. 703

re: Giving of Arrack Shops to Individual Societies against Group Societies. .. 707

re: Irregularities in Survey and Localization of Lands under Nagarjunasager Left Canal in Nalgonda District. .. 712

Mismanagement of Funds of Hanuman Co-operative Sugar Factory, Hanuman Junction, Krishna District. .. 714

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1981.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : .. Sri D. Kondiah Chowdary.

Deputy Speaker : .. Sri K. Prabhakar Reddy.

Panel of Chairmen : .. 1. Sri A. Eswara Reddy.
2. Smt. M. N. Vijayalakshmi Devi.
3. Sri S. Alwar Dass.
4. Sri K. B. Siddayya.
5. Sri S. Sambiah.
6. Sri K. Govinda Rao.

Secretary : .. Sri K. Sriramachari

Joint Secretary : .. Sri E. Sadasiva Reddy.

Deputy Secretary : .. Sri D. L. Narasimham.

Assistant Secretaries : 1. Sri M. Ramanadha Setty.
2. Sri S. Purnananda Sastry.
3. Sri R.N. Sharma.
4. Sri Md. Ghouse Khan.
5. Sri T. L. Balaram.
6. Sri M. Vishwanatham.
7. Sri P. Bashaiah.
8. Sri A. V. G. Krishna Murthy.
9. Sri V. S. R. Sarma.

Chief Reporter : .. Sri Habeeb Abdur Rehman.

CONTENTS—(Contd.)

Calling Attention to Matters of Urgent Public Importance:

re: Drought conditions in Srikakulam District.

re: Lapses on the part of the Management of Co-operative Sugar Factory, Amadalavalasa.

re: Possibility of General Strike by Jute Mill Workers for Interim Relief.

Papers Laid on the Table.

Papers Placed on the Table.

Government Bills:

Andhra Pradesh Appropriation (No .3) Bill, 1978.

Andhra Pradesh Appropriation (No.4) Bill, 1978.

Andhra Pradesh Appropriation (No.5) Bill, 1978.

Andhra Pradesh Appropriation (No.6) Bill, 1978.

Non-official Bill:

Andhra Pradesh Prevention of Legislators Defection Bill, 1978 (Introduction)

Non-official Resolution:

re: Legislation for Equal Rights and Opportunities to Women with Men in all Fields of Activity.

Statistics for the Meeting of the Assembly from the 9th August to 29th September, 1978.

Vol. XI

No. 6

29th September, 1978.
(Friday)
7 Asvin, 1900 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Answers to Starred Questions. (48)	.. 735
Answers to Unstarred Questions. (141)	.. 777

(Note: Answers to Starred and Unstarred Question placed on the Table of the House are Printed in this Book. For other Proceedings of 29th September, 1978, Book No. (5) Vol. XI may be seen.)

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : .. Sri D. Kondiah Chowdary.

Deputy Speaker : .. Sri K. Prabhakar Reddy.

Panel of Chairmen : .. 1. Sri A. Eswara Reddy.
2. Smt. M. N. Vijayalakshmi Devi.
3. Sri Alwardas.
4. Sri K. B. Siddayya.
5. Sri S. Sambiah.
6. Sri K. Govinda Rao.

Secretary : .. Sri K. Sriramachari.

Joint Secretary : .. Sri E. Sadasiva Reddy.

Deputy Secretary : .. Sri D. L. Narasimham.

Assistant Secretaries : .. 1. Sri M. Ramanadha Sastry.
2. Sri S. Purnananda Sastry.
3. Sri R. N. Sarma.
4. Sri Md. Ghouse Khan.
5. Sri T. L. Balaram.
6. Sri M. Viswanatham.
7. Sri P. Baabaiah.
8. Sri A. V. G. Krishna Murthy.
9. Sri V. S. R. Sarma.

Chief Reporter : .. Sri Habeeb Abdur Rahman.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fortieth Day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 29th September, 1978.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Housing Corporation for providing accomodation to Revenue Officials

606—

*530 –Q.–Sri Bhattam Sriramamurthy (Paravada) : —Will the Minister for Revenue be pleased to state:

(a) whether the Government are proposing to form a housing corporation specially for providing accommadation to the revenue officials from village to the District level;

(b) if so, the details of the same?

రెవెన్యూశాఖ మంత్రి (శ్రీ యన్. జనార్థన్ రెడ్డి) :—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తి :— హౌసింగ్ కార్పొరేషను పెట్టే ఆలోచన వున్నా లేకపోయినా కనీసము వారికి యిళ్లు కట్టే ప్రపోజల్స్ ఏమైనా ఉన్నవా? ఏ స్టేజిలో వుంది? ఏ రూపములో కట్టాలని యోచన చేస్తున్నారు?

శ్రీ యన్. జనార్థన్ రెడ్డి :- మొదట నేను ఈపదవిని చేపట్టగానే హౌసింగ్ కార్పొరేషను పెడితే బాగుంటుందని ఆలోచించాము. ఫైనాన్స్ డిపార్టుమెంటు సెక్రటరీ, రెవెన్యూ సెక్రటరీలను ఆలోచించి చెప్పమన్నాను రెవెన్యూ హౌసింగ్ కార్పొరేషను స్టార్టు చేస్తే యల్.ఐ.సి. క్నీ, హడ్కో కాని ఎలాంటి లోను యిచ్చే అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వము తెల్పడం జరిగింది. ఆ పద్ధతిని మార్చి

---

*An asterisk before the name indicates confirmation by the Member.

వేసి శ్రీరామమూర్తి గారు చెప్పినట్లు డిపార్టుమెంటువారే దశలవారీగా హౌసెస్ కాని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల ఆఫీసులు కాని కట్టాలని, ఈ సంవత్సరం నుంచే దీనిని ప్రారంభించాలని నిర్ణయించాము. ఆ ప్రకారముగా చేసాగించాలని నిర్ణయించాము.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :— ఉద్యోగులు అద్దె ఇళ్లలో వుంటూ అవస్థ పడుతున్నారు. హౌస్ సైట్స్ ఎక్వయిర్ చేసిన వాటిని అయినా దృష్టిలో పెట్టుకుని ఇళ్లు కట్టడానికి ప్రారంభిస్తారా ?

శ్రీ యన్. జనార్దన్ రెడ్డి :—దశలవారీగా రెవెన్యూ డిపార్టుమెంటు ఉద్యోగులకు గృహ వసతి కల్పించాలనే ప్రయత్నముతో ప్రారంభము చేస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— రెవెన్యూ అధికారులకు ఋణము అవసరము లేదని బ్యాంక్ వారికి తెలిసినట్లు వుంది. అందువల్ల వారు సహకరించడం లేదేమో. కొత్తగా తాలూకాలను ఏర్పాటు చేస్తున్నాము. అందువల్ల తప్పనిసరిగా కొన్ని ప్రాంతాలలో అయినా తహశీల్దారు కేటగరీవరకైనా ఇళ్లు కట్టించడం అవసరమవుతుంది దీర్ఘకాల ప్రణాళిక కాకుండా తక్షణమే వారియొక్క సౌకర్యము కోసము కొన్ని ఇళ్లు కట్టే ఏర్పాటు చేస్తారా?

శ్రీ యన్. జనార్దనరెడ్డి :— కొత్త తాలూకాలు వస్తున్నవి. ఆఫీసు బిల్డింగ్స్ కట్టవలసిన అవసరం వుంది. ఆఫీసు బిల్డింగ్స్‌కి, అధికారుల యిళ్లకు పెద్ద ఎత్తున ఒక పథకము వేసి దీర్ఘకాలము కాకుండా వారు చెప్పినట్లు దశల వారీగా చేయాలని ఉద్దేశ్యము,

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— గ్రామ స్థాయిలో, జిల్లా స్థాయిలో అన్నాము. గ్రామ స్థాయిలో చేయలేక పోవచ్చు. జిల్లా స్థాయిలో అయినా జరగాలి, డివిజన్ స్థాయిలో అయినా జరగాలి. ఏదో ఒక స్థాయిలో చేయడానికి అవకాశం వుంటుంది. దానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? ఈ రూపములో తీసుకోవాలని యిదమిద్ధమైన ఆలోచన వుంటే దాన్ని గురించి చెబుతారా ? మంచి ఆలోచన చేసి ప్రకటించారు నేను దానికి మంత్రిగారిని అభినందిస్తున్నాను, ఆ ఆలోచన కొనవగు నడిపి చి కార్యరూపము ధరించేటట్లు చూస్తారా?

శ్రీ యన్. జనార్దనరెడ్డి :— గ్రామ స్థాయిలో అంటే రెవెన్యూ డిమాండుకు రిప్లయి యిచ్చేటప్పుడు మనవిచేశాను. రికార్డు ఆఫ్ రైట్స్ పని జరుగుతున్నది. ఆ రికార్డులన్నీ పదిలపరచడానికి బిల్డింగ్స్ కట్టడం కోసము కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడగడం జరిగింది. కేంద్ర ప్రభుత్వమునుంచి నిధులు, ఫుడ్ ఫర్ వర్క్ క్రింద, రెండు విధాలుగాను సేకరించాలని, ఎంత సేకరించగలము, ఎన్ని ఆఫీసులు కట్టాలి, దానికి ఎంత ఖర్చు అవుతుంది అనేది ఆలోచన దశలో వుంది. ఈ సంవత్సరం ఎన్ని ఆఫీసులు కట్టగలుగుతామనే భావనతో వర్క్ చేస్తున్నాము, ఈ ప్లాన్ ని ఫార్మ్యులేట్ చేస్తున్నాము.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :— ఇప్పుడు యల్.ఐ.జి. హెచ్. క్రింద యిళ్లు కడుతున్నారు. వాటిల్లో రెవెన్యూ అధికారులకు యిళ్లు కేటాయించే విషయంలో ప్రత్యేకమైన ప్రిఫరెన్సు యిస్తారా ?

(శ్రీ) ఎన్. జనార్దనరెడ్డి :—ఇది హౌసింగ్ వారిది. నాకు సంబంధంలేదు. నేను కూడా వారికి పిటిషన్ పెట్టుకోవాలి.

(శ్రీ) పూల సుబ్బయ్య :—వారికి నెల జీతాలు వస్తున్నాయి కదా. మనం హోమీ వుండి కమర్షియల్ బ్యాంకుల ద్వారా ట్ వారి జీతాలనుండి తీసుకో 8-40 a. m.
వచ్చు కదా. అది ఎందుకు ఆలోచించకూడదు

(శ్రీ) ఎన్. జనార్దనరెడ్డి :—ఎల్. ఐ. సి. పద్ధతగ్గించి ఇస్తే కూడా తీసుకోవచ్చు. ఫైనాన్షియల్ పోర్సెస్ సమకూర్చుకుని, మన ప్లాన్స్ చూసుకుని ఒక ఫేజ్డ్ ప్రోగ్రాంకింద పోవాలి. సభ్యులు చెప్పింది ఆలోచిద్దాము.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి :—పుడ్ ఫర్ వర్క్ స్కీము క్రింద కొంత మెటీరియల్ ఇవ్వడం జరుగుతున్నది. ఆ రకంగానే వచ్చినదానిని ఉపయోగించి బిల్డింగ్స్ కట్టటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

(శ్రీ) ఎన్. జనార్దనరెడ్డి :—ప్రధానమైన ఆలోచన అదే అని మనవిచేశాను.

Construction of Buildings for Tahsil & other Offices in Tq. Headquarters in Srikakulam istrict

607—

*2124-Q.—Sri Ch. Shyamala Rao (Chepurpalli) :—Will the Minister for Revenue be pleased to state :

(a) whether there is any proposal before the Government to construct buildngs for Tahsil and other offices in the taluk headquarters of newly upgraded taluks in Srikakulam district; and

(b) if so, by which time?

రెవెన్యూశాఖ మంత్రి (శ్రీ యన్. జనార్దన్ రెడ్డి) :—

(ఎ) అవునండీ.

(బి) ఈ భవనాలను దశలవారీగా రెండు, మూడేండ్లలో [illegible]

వాటికి కేటాయించిన మొత్తం ప్రభుత్వం ఆలోచించి తప్పకుండా సహాయ చేస్తాము.

(శ్రీ పూల సుబ్బయ్య :—తాలూకాలను అప్‌గ్రేడ్ చేశారు కాని అక్కడ ఒక వ్యూన్, గుమాస్తా తప్ప ఇతరులు లేరు. ప్రజలు వెడితే స్టాఫ్ లేదు అని అంటున్నారు. మార్కాపురం తాలూకా ఎర్రగొండపాలెంలో అప్‌గ్రేడ్‌చేశారు. అక్క ఒక వ్యూన్, ఎల్. డి. సి. తప్ప ఇంకెవరూ లేరు. అప్‌గ్రేడ్ చేసినప్పుడు ఫుల్‌ఫ్లేడ్జ్‌డ్ తాలూకాగా ఎందుకు చేయలేదు ?

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—ఫుల్ ఫ్లేడ్జ్‌డ్ అంటే బిల్డింగా, స్టాఫా ?

(శ్రీ పూల సుబ్బయ్య :—స్టాఫ్.

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—ఇది స్టాఫ్‌కు సంబంధించిన ప్రశ్న కాదు అయినా నేను మొన్న వేరే సందర్భంలో ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వడం జరిగింది. స్టాఫ్‌ను మండ ఎప్పాయింట్‌మెంట్ చేయండి అన్నాము. ల్యాండ్ ట్రిబ్యునల్ విత్‌డ్రా చేసిన తరువాత సర్‌ప్లస్ స్టాఫ్ వుంటే వారిని వేయడం జరిగింది. సభ్యులు చెప్పిన ప్రత్యేక విషయం నేను తెలుసుకుంటాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—1955 నుండి శ్రీకాకుళం జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఆఫీసులు రావడం లేదు. కొత్త తాలూకాలు, కొత్త జిల్లాలు పెడతామని అంటున్నారు. వాటికి ప్రపోజల్ చేశారా, డబ్బు వున్నదా లేక ఇవి గాలిలో మేడలా ?

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—సుమారు 87 లక్షల రూపాయలు ఫేజ్డ్ ప్రోగ్రాం క్రింద అప్‌గ్రేడ్ చేసిన తాలూకా భవనాలకు కేటాయించడం జరిగింది. అప్‌గ్రేడ్ చేసే తాలూకాలు ఎప్పుడు వస్తాయి అని కాకుండా ఒకప్రక్క భవనాలకు ప్రపోజల్స్ తయారు చేయించి మనకు వున్న ఆర్థిక వనరులను పరిశీలించి చేయాలని అనుకుంటున్నాము.

(శ్రీ సిహెచ్. శ్యామలరావు :—శ్రీరామమూర్తి గారు చెపినట్లు శ్రీకాకుళం జిల్లా మీద శీతకన్ను వేశారు. స్వంత భవనాల సంగతి దేవుడెరుగు. కనీసం అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసు, లైబ్రరి, మునిసిఫ్ మెజిస్ట్రేట్ ఆఫీసులు అద్దె ఇండ్లలో అయినా అప్‌గ్రేడ్ అయిన తాలూకాలో ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—శ్యామలరావు గారు కోరిన మేరకు నేను కలెక్టరును కాంటాక్ట్ చేసి ఏదో ఒక సదుపాయం కలుగచేయటానికి ప్రయత్నిస్తాను.

(శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి) :—భవనాలు కట్టడానికి స్థలాలు వున్నవా ? వాటిని ఎక్వైర్ చేశారా ?

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—స్థలాల విషయం పెద్ద సమస్య కాదు. ప్రభుత్వ స్థలం వుంటే తీసుకుంటాము. లేకపోతే ఎక్వైర్ చేస్తాము.

Breaches to tanks in Burgampad

608—

*1837 Q.–Sri Ch. Kasaiah (Kothagudem) :- Will the Minister for Revenue be pleased to state :

(a) the number of tanks breached in Burgampad taluk of hammam district due to heay rains in June, 1978;

(b) whether it is a fact that two hamlets of Karagudem Tribal village including two children had been washed away in the floods; and

(c) the steps taken by the district administation and the State Government?

(శ్రీ యన్. జనార్దన్ రెడ్డి : –

(ఎ) అధిక వర్షాలవల్ల 1978, ఎూన్ నెలలో ఆరు పి, డబ్ల్యు. డి. నీటి పారుదల వనరులు, పంచాయతి సమితికి చెందిన 27 చిన్న తరహా నీటిపారుదల చెరువులకు గండ్లు పడ్డాయి.

(బి) వరదలవల్ల కరగూడెం సమీపానగల ఖాశేపల్లి కి చెందిన లక్ష్మీ పురం శివారు గ్రామంలో 11 ఇళ్లు పూర్తి గాను 38 ఇళ్ళు కొంతవరకు పాడు అయ్యాయి. చాదాపు ఒక ఏడాది వయస్సు గల శిశువు వరదలలో కొట్టుకుపోయింది.

(సి) ఖాశేపల్లి కి చెందిన లక్ష్మీపురం శివారు గ్రామంలోని వరద బాధితులలో ఒక్కొక్క ఇంటి యజమానికి రూ. 100 చొప్పున, ఒక్కొక్క ఆద్దె దారుకు రూ 75 ల చొప్పున ఆర్థిక సహాయం జేయడానికి గాను ఎల్లందు తహసీలుదారు రూ 1975 ల మొత్తాన్ని మంజూరు చేశారు.

Assignable Banjar Lands Under Marella Tank, Kanigiri Taluq

609—

*2284-O-Q.–Sarvasri Poola Subbaiah, K. Govinda Rao, and Sri Ch. Vithal Reddy:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether assignable banjar lands under Marella tank, Kanigiri taluk, Prakasam district are assigned to one Sri Obul Reddy of that village in exchange of submerged lands in the tank;

(b) whether the stated banjar lands already in the occupation of landless poor of that village; and

(c) if so, what action is proposed therefor?

Sri N. Janardhan Reddy:–

(a) No Sir.

(b) Yes Sir. Part of the land only.

(c) The matter is under consideration.

శ్రీ పూల సుబ్బయ్య :—యీ విషయం కలెక్టరు వరకూ వచ్చింది. ఓబుల రెడ్డిగారి భూములు చెరువులో మునిగిపోయాయని, 30 సంవత్సరాల నుండి పేదలు సాగు చేసుకుంటున్న భూమి తనకు పట్టాకు ఇవ్వాలని వారు అంటే ఓబుల రెడ్డిగారు దరఖాస్తు పెట్టుకున్నారు. దానికి మంత్రిగారు లేదు అన్నారు. సంతోషం. మళ్ళీ మీ దగ్గరకు వస్తే అంగీకరించకుండా స్ట్రిక్ డౌన్ చేస్తారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—చెరువులో మునిగిపోయిన భూములకు బదులుగా ఇవ్వబడినవా అంటే లేదన్నాను. మేము రెప్యూజ్ చేయలేదు. పరిశీలిస్తున్నాము. అక్కడ వున్న పరిస్థితి మీకు, నాకూ కూడా తెలుసు. ఓబుల రెడ్డిగారి భూమి సబ్ మెర్జ్ అయింది. ఆ భూమికి కాంపెన్సేషన్‌గా ఇది ఇవ్వాలన్నారు. ఆనాడు కనిగిరి తాలూకా నెల్లూరు జిల్లాలో వున్నప్పుడు ఆనాటి కలెక్టరు కొన్ని భూములను కేటాయించినప్పుడు ఎవరి భూములు సబ్ మెర్జ్ అయ్యాయో వారికి ప్రత్యామ్నాయంగా ఇవ్వాలన్నారు. ఆ భూమిని కొంతమంది హరిజనులు ఆక్రమించుకుని సాగు చేస్తున్నారు. ఇతను ఆ భూమి కావాలని కోరాడు. తహసిల్దారు ఆ భూమి ఆక్రమించుకోటానికి వీలులేదని స్వాధీనం చేసుకున్నారు. హరిజనులు స్వాధీనం చేసుకుని దున్నారు. మాకు అది కావాలని కోర్టుకు వెళ్ళారు. తహసిల్దారు మాది అని అంటున్నారు. ఈయన సబ్ మెర్జు అయిన భూమికి బదులుగా ఇది ఇవ్వండి అని అడుగుతున్నాడు. ఇవన్నీ కలెక్టరు పరిశీలిస్తున్నారు.

8-50 a.m.

శ్రీ పూల సుబ్బయ్య :—అది ఓబుల్ రెడ్డిగారి భూమి కాదు. ఆయన యింకొకరి ద్వారా క్రాయించుకున్నాడు—సబ్ మెర్జబుల్ ల్యాండ్సు—తరువాత నాకు కావాలి అంటున్నాడు. వాస్తవం పరిశీలించాలి. అసలు ఓనరు ఏమి క్లేం చేయలేదు. ఓబుల్ రెడ్డి క్రాయించుకొని క్లేం చేస్తున్నాడు. వారు చెప్పింది కరక్టు కాదు. హరిజనులు దాదాపు 20 సంవత్సరాలనుండి అందులో చేసుకుంటున్నారు. చేసుకుంటున్న భూములను ఓబుల్ రెడ్డిగారికి ఎట్లా యివ్వాలనీ వుద్దేశపడుతున్నారు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఇవ్వాలని వుద్దేశపడడం లేదు. పరిశీలనలో వుందని మాత్రం చెప్పాను. 20 సంవత్సరాలనుండి వారి స్వాధీనములో వున్నట్లు రికార్డు లేదు. 77 వ ఫస్లీ నుండి వారి వారి స్వాధీనములో వున్నట్లు రెవిన్యూ రికార్డులో వుంది. అది కోర్టులో వుంది. కాబట్టి యిది నిర్ణయం అని యిప్పుడు చెప్పడం బాగుండదు. ఈ రోజు ఉదయం టెలిఫోనులో కలక్టరుగారితో వేరే విషయం మాట్లాడే సందర్భములో యీ విషయానికి సంబంధించి న్యాయం చేయమని చెప్పడం జరిగింది. న్యాయం జరుగుతుంది. కోర్టులో వుంది గాబట్టి యిలా చేస్తామని చెప్పడం బాగాలేదు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—ఇనెలిజిబుల్ శివాయ జమేదారుల భూమి మునిగిపోతే కాంపెన్సేషను యివ్వవలసిన అవసరం ఏమిటి ? ఇనెలిజిబుల్ శివాయ జమేదారులను తొలగిస్తామని కమిటెడ్ పాలసీ వున్నప్పుడు వారికి కాంపెన్సేషను అనే సమస్య ఎందుకు రావాలి ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఏ రైనా ప్రాజక్టు కట్టేప్పుడు ప్రాజక్టు క్రింద భూములు మునిగిపోతే రైతులకు కాంపెన్సేషను యివ్వాలి. డిస్ప్లేస్డ్ పీపుల్ కు

అలా వచ్చాడు ఓబుల్ రెడ్డిగారు, ఆ చెరువు క్రింద మునిగిపోయింది. అందుకని ఒరిజినల్‌గా ఏమి చెప్పడం జరిగింది అంటే యీ ప్రాజక్టు కట్టేప్పుడు ప్రభుత్వ భూములు వుంటే ఎసైన్ చేయవద్దని. భూమి అడిగినవారికి భూమి యివ్వాలి డబ్బు అడిగినవారికి డబ్బు యిచ్చాం. ఆయన యిది నాది అని క్లేం చేస్తున్నాడు. ఆయనది కాదని కొందరు అంటున్నారు. వ్రాయించుకున్నామని అంటున్నాగు. ఇవి అన్ని కోర్టులో వున్నవి కోర్టులో వున్నది చెప్పడం జాగుండదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు కోర్టు ప్రవక్తి తెచ్చారు. ఓబుల్ రెడ్డిగారి పట్టా భూమి ఔనా కాదా అని కోర్టులో విచారణ చేస్తారు. మాకు సంబంధం లేదు ప్రభుత్వ భూములకు సంబంధించినంతవరకు—కోర్టులో వున్నప్పటికి నిర్ణయానికి రావచ్చు ఆ భూమి 20 సంవత్సరాలనుండి హరిజనుల ఆక్రమణలో వుంది. వారికి యివ్వాలోశున్నామని స్పష్టంగా నిర్ణయం చేయాలి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—భూమి విషయములో ఓబుల్ రెడ్డి తగాదాలేదు, తహసిల్దారు పట్టాడోవరు చేసుకున్నాడు. దానిని హరిజనులు దున్నుకున్నారు. ఆ భూమి విషయం సబ్ జ్యుడీస్ కాకపోయినా, యీ భూములు యివ్వాలని హరిజనులే కోర్టుకు వెళ్ళారు యాజ్ ఎగేనెస్టు దిగవన్మెంటు. కోర్టు ఏమి నిర్ణయం చేస్తుందో. హరిజనులు పోకపోతే ప్రభుత్వం వెంటనే నిర్ణయించివుండేది. కోర్టులో వుంది గాబట్టి చెప్పకూడదు. మేము నిర్ణయం చేస్తాం. హరిజనులకు న్యాయం జరుగుతుందని చెబుతున్నాను.

L. A. Q. Postponed from 22-9-78 to 29-9-78.

Creation of the Post of Commissinor For Welfare Schemes

555—

*289 Q.—Sri E. Seetharamasastry (Chodavaram) :—Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether there is any proposal to create the post of a Commissioner for Welfare schemes;

(b) if so, whether the present post of directors will be abolished;

(c) the additonal advantages accuring out of this change; and

(d) the amount of additional expenditure, if any, on account of this change?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ వై. వెంకటరావు (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి తరపున) :—

(ఎ), (బి), (సి) మరియు (డి) : ఈ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—పరిశీలనలో వుంది అన్నారు. సంతోషం. ఇంతవరకు యివి అన్ని పెండింగ్ అయిపోయినవి అన్నారు. మొన్న మాకు చెప్పింది ఏమిటి? యివాళ యిచ్చిన జవాబు ఏమిటి? రెండింటి మధ్య తేడా వుంటే బాగుంటుందా?

(వోట్ అన్సర్)

L.A.Q. No. 518 postponed.

Expansion of Bobbili Sugar Factory

610—

*1347-Q.—Sarvasri Bhattam Srirama Murthy and K. Govinda Rao :—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Industries be pleasd to state :

whether the Government are proposing to expand Bobbili Sugar Factory at a cost of about Rs. 2 crores to attain 12500 tonnes capacity?

చిన్న తరహా పరిశ్రమలు, వాణిజ్య, చక్కెర శాఖల మంత్రి (శ్రీ కె. బి. నరసప్ప) :— లేదండి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఎక్స్‌పాండ్ చేయాలనే ఆలోచన చేస్తున్నామని పత్రికలలో వార్త వచ్చింది. దాని ఖర్చు రెండు కోట్లు అన్నారు. ఆలోచనలో వుంది ప్రయత్నం జరుగుతుందని వార్త వచ్చిన తరువాత యిప్పుడు ఆలోచనలో లేదు అంటున్నారు, ఏమిటి?

శ్రీ కె.బి. నరసప్ప:—ఒకప్పుడు ఆలోచనలోకి వచ్చింది. కాని ఇప్పుడున్న పరిస్థితులలో రెండు కోట్లు షేర్ ధనం పెట్టి ఎక్స్‌పాండు చేసే పరిస్థితి లేదు. ఎక్స్‌పాన్షన్ అంటే భారత ప్రభుత్వం పర్మిషను యివ్వాలి.

శ్రీ కె. గోవింద రావు:—మన రాష్ట్రములో వున్న షుగరు ఫ్యాక్టరీస్ ఎక్నామిక్‌గా జరుగాలంటే ఎక్స్‌పాన్షన్ అయితే గాని లాభం లేదనే దృష్టితో అప్లికేషన్సు పెట్టడం జరిగింది. రాష్ట్రములో ఏ ఏ షుగరు ఫ్యాక్టరీస్‌కు ఇలాంటి లోన్సు కొరకు స్టేటు గవర్నమెంటు రికమండు చేసింది?

శ్రీ కె. బి. నరసప్ప :—గౌరవసభ్యులు చెప్పింది ఒప్పుకున్నాను, ఎక్స్‌పాన్షన్ లేకపోతే ఎక్నామిక్ యూనిట్సు కావని మేము రికమండు చేశాము. తుని ఫ్యాక్టరీ 350 టన్నులు పెడితే గిట్టదని 1250 టన్నుల ఎక్స్‌పాన్షన్ ఆర్డరు తీసుకోవడం జరిగింది. నుమారు కోటి రూపాయలు దానికి కేటాయింపు జరిగింది.

Sri K. Govinda Rao :—What about Anakapalli Sugar Factory?

Sri K. B. Narasappa:— It is under consideration. యిప్పుడు మన ఆర్థిక పరిస్థితులు బాగా లేవు. కాబట్టి తీసుకోవడం లేదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—ఒకసారి ఆలోచన చేశామన్నారు. తరువాత డ్రాప్ చేశామన్నారు, ఏ పరిస్థితులలో డ్రాప్ చేశారు?

శ్రీ కె. బి. నరసప్ప:—భారత ప్రభుత్వం పాలసీ మార్పుల్లోనూ చాలామార్పులు వచ్చినవి. వారు సాంక్షన్ చేసిన సొమ్ము టైముకి చెప్పిన ప్రకారం యివ్వలేకపోతున్నారు. వారు అంటున్నారు. "We have no funds forsugar

Do not ask anything". అగ్రికల్చర్ మినిస్టరుగారు నేను ఏమి చేయలేమ, ఫైనాన్స్ మినిస్టరుగారికి వాగ్నికోండి అన్నారు. ఫైనాన్స్ మినిస్టరుగారిని అడిగితే నాకు సంబంధం లేదు అంటున్నారు. మూరు రెండున్నర కోట్లు ఖర్చుపెట్టిన పాలేరు, హనుమాన్ జంక్షన్ ఫ్యాక్టరీల ఎరక్షన్ కొరకే డబ్బు యివ్వలేకపోతున్నారు. పాత ఫ్యాక్టరీల ఎక్స్‌పాన్షన్ క్వశ్చన్ ఇప్పుడు ఎరైజ్ కాదు.

(శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి:—డైరక్టుగా దీనికి సంబంధం లేకపోయినా తుంపాల మగరు ఫాక్టరీ గురించి అడిగితే వారు సమాధానం చెప్పారు, దృష్టిలో వుందని చెప్పారు. చాలా కాలము నుండి పెండింగ్‌లో వుంది. కనీసము రైతులకు యివ్వవలసిన డబ్బు ఇవ్వలేని పరిస్థితి వుంది. దాని గురించి చర్య తీసుకుంటారా?

(శ్రీ కె. బి. నరసప్ప:—60 లక్షలు యిస్తున్నాం.

(శ్రీ యం. ఓంకార్:—గోవిందరావుగారు అడిగిన పూర్వ ప్రశ్నకు ఉదాహారణగా తుని ఫ్యాక్టరీ సంగతి చెప్పారు. అసలు రాష్ట్రములో ఏ ఏ ఫ్యాక్టరీ ఇట్లా ఎక్స్‌పాన్షన్ చేయడానికి స్కీము వేసుకున్నారు? రెండవది, కేంద్రప్రభుత్వం తన పాలసీని మార్చుకుంది అన్నారు. ఏకారణాల మీద మార్చుకుంది పాలసీని? డబ్బు లేకనా? ఉత్పత్తి అధికంగా అవుతుందనా? ఏమిటి కారణాలు?

Sri K.B. Narasappa:—The entire cane position is in doldrums 9-00 a.m.
ఈ డీకంట్రోలువల్ల చాలా బ్యాడ్ ఎఫెక్టు ఉన్నాయి, గుడ్ ఎఫెక్టు ఉన్నాయి, ఇప్పుడు కమిటీ లెవెల్‌లో the entire thing is being examined at Delhi. దీనిని ఎక్స్‌పాండు చేయాలనే నా దృఢ నిశ్చయం. కాని ఆర్థికపరిస్థితులవల్ల చేయలేకపోతున్నాము.

Spending of Amount earmarked in 1977-78 for Small Scale Industries

611—

*2287(B)—Q.—Sri B. Sammaiah (Parakala):—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state:

(a) whether the amount earmarked in the previous budget 1977-78 for Small Scale Industries were spent;

(b) if not, how much amount was unspent: and

(c) the reasons therefor?

Sri K.B. Narasappa—(a), (b) and (c) Out of the total allocation of Rs. 57.88 lakhs an amount of Rs. 56.88 lakhs was spent during 1977-78 leaving a balance of Rs. 14,000/- which is negligible and on establishment.

(శ్రీ బి. సమ్మయ్య:—రూ. 57.02 లక్షలలో రూ. 56.88 లక్షలు ఖర్చు చేసారని మంత్రిగారు చెప్పారు. మిగతా డబ్బు ఖర్చు చేయకుండా ఉండడానికి గల కారణం ఏమిటి? దానికి బాధ్యులెవరు?

మిస్టరు డిప్యూటీ స్పీకరు :—మొత్తం అంతా ఖర్చు చేసారు. 14 వేల రూపాయలు ఎస్టాబ్లిష్‌మెంటులో ఖర్చు చేయలేదని అన్నారు.

Implementation of Wage Rates by the Employers of Beedi Factories in Warangal City

612—

*2283—(G-)Q.—Sri M. Omkar:— Will the Minister for Labour & Employment be pleased to state:

(a) whether the Government are aware of the fact that the employers of the Beedi Factories in Warangal city are not implementing the wage rates fixed by the G.O.Ms. No. 370 Employment and Social Welfare Department dated, 13-4-1976 to the 6000 workers;

(b) whether it is a fact that the employers of the Beedi Factories in Warangal are running Commission Branches in contravension of the Act and paying low wages;

(c) whether it is also a fact that the Gharkhata labourers are not being paid the wage rates as per the said G.O ; and

(d) if so, the steps taken in this regard?

ఉపాధికల్పన కార్మిక కార్య మంత్రి (శ్రీ జి. వెంకటస్వామి) :—వరంగల్లులో కనీస వేతనాల రేట్లను అమలు పర్చడం జరుగుతున్నది.

(బి) మరియు (సి) అవునండి.

(డి) కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు నిర్ణయించబడిన అధికారులవద్ద దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా నిబంధ ఇవ్వడమైనది.

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—మంత్రిగారు (ఎ) కు చెప్పిన సమాధానం వాస్తవానికి దూరంగా ఉంది. వాడగట్టు టేబుల్ తోనో ఇన్స్పెక్షను ఉంది. ఫ్యాక్టరీలో ఏ విధంగా నిర్ణయించినటువంటి రేట్లకన్నా తక్కువ ఇస్తున్నారనే ఇన్స్పెక్షను ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం దరఖాస్తులు పెట్టుకొని తిరిగి తిరిగి విసుగుతున్నారు. అందువల్ల విధిలేక ఈ అసెంబ్లీలోకి తీసుకొని రావడం జరిగింది. తమరు ఒక రిప్రజంటేషను ఇవ్వడం జరిగింది. ఇంకా పైకము పొడిగించకుండా వెంటనే మీరు ఏమి చర్యలు తీసుకుంటారు ?

(శ్రీ) జి. వెంకటస్వామి :—ఈ బీడీ కార్మికుల సమస్య ఓంకార్ గారికి తెలుసు. ఫ్యాక్టరీలో చేసేవారి గురించి చేసే డిమాండ్లు వేరు. తొంభైశాతం యాచనను తీసుకొంటున్నది. ఎవరైతే ఇవ్వకుండా తిప్పించుకొని పోయి చేసేవారో అటువంటివారు లక్షలమంది ఉన్నారు. అప్పుడప్పుడు ఇన్స్పెక్టరు వచ్చి వీరి కూలి వాళ్ళకు చెబుతూ ఉంటారు. ఏవైనా తప్పులు జరిగితే చెప్పండి మేము ప్రాసిక్యూట్ చేస్తామని చెబుతూ ఉంటారు. ఇప్పటికి మూడు సార్లు ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. 1977లో బీడీ అండ్ సిగార్ చట్టాన్ని [illegible]

ప్రాసిక్యూట్ చేసి 1800 రూపాయలు జరిమానా క్రింద వసూలు చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇక్కడ రెండు మెయిన్ పాయింట్సు ఉన్నాయి. 1. కమిషను బ్రాంచెస్ నడపడం అనేది క్లాండెస్టయిన్, ఇల్లిగల్. It is not permitted by law. They are being run openly and not secretly. Gharkatha is permitted. Rates also have been fixed by G. O ఫుర్ ఖాతాకు ఆ ఫిక్సు చేసిన రేటు ప్రకారం ఇవ్వడం లేదు. కమిషన్ బ్రాంచెస్ గురించి మీ దృష్టికి తీసుకొని వస్తాను. గౌరవనీయులైన మంత్రిగారు చెప్పినట్లు Some lakhs of workers are employed in these Commission branches. So why should not apply the same rules to the Commission branches also.

శ్రీ జి. వెంకటస్వామి :—కమిషను బ్రాంచిలలో ఏ రూల్సు అప్లయి చేయమంటున్నారు ?

శ్రీ ఎమ్. ఓంకార్ :—కమిషను బ్రాంచెస్ వేరు, ఫుర్ ఖాతా వేరు. రెండూ వేరువేరుగా ఉన్నాయి. ఫుర్ ఖాతా అనేది చట్టరీత్యా అనుమతించింది. వాళ్ళకు ఫుర్ ఖాతా ప్రకారంగా మీరు జి. ఓ. ద్వారా నిర్ణయించినటువంటి రేట్సు వారికి అమలు జరిగేట్లు చూడండి. ఫ్యాక్టరీలో పని చేసినవాళ్ళకి ఏ రేట్లు అయితే ఉన్నాయో అదే ప్రకారంగా వీరికి ఉత్పత్తి తేడాతో రేట్లు ఫిక్సేషను జరిగిపోయింది. ఫుర్ ఖాతావాళ్ళదే ఆ ఫిక్సేషను ప్రకారం అమలు జరిగేట్లు చూడండి. కమిషను బ్రాంచిలు ఉన్నాయి. అవి ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిని ఆపడానికి మీ చర్యలు చాలడంలేదు మీరు వాటిని ఆపలేనప్పుడు ఈ ఫుర్ ఖాతాకు లేక వీడీ ఫ్యాక్టరీలకు మీ జి.ఓ. ల ద్వారా అయితే వర్తింప చేస్తున్నారో ఆ జి.ఓ.ల ద్వారానే ఆ కమిషను బ్రాంచీలకు వర్తింపజేసి ఈ ప్రకారంగా కూలి రేట్లు అమలు జరిగేట్లు చూస్తారా ?

శ్రీ జి. వెంకటస్వామి:—తప్పకుండా చూస్తాము. వారి వేతనాల గురించి ఓంకార్ గారు తెలియజేసారు. ఒక లక్ష కన్నా ఎక్కువ ఉన్నటువంటి వర్కింగు క్లాసులలో 4-85 పైసలు ఇవ్వబడుతున్నది. ఇది తక్కువ ఉందని ప్రభుత్వం డ్రాఫ్ట్ గెజిట్ కూడా ఇస్యూచేయబడింది. అందులో 5-50 పైసలు ఇవ్వాలని డ్రాఫ్ట్ గెజిట్ ప్రకటించాము. దానిమీద యాక్షను తీసుకుంటాము. కమిషను బ్రాంచీస్, ఫుర్ ఖాతా వాళ్ళ విషయంలో డిస్పారిటీ ఉంటే తప్పకుండా మేము తగిన చర్యలు తీసుకొనే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ అంగా రెడ్డి (కామారెడ్డి):—కమిషను బ్రాంచీలు అంటే వారికి ఆదరం అయినట్లు లేదు. పెద్ద కాంట్రాక్టరుకు అనేకమైన బ్రాంచీలుంటాయి. ఒకొక్కరికి ఒక్క కూలీలు వచ్చినప్పుడు మీరు వెళ్ళి ఇన్స్పెక్షన్ చేస్తే [illegible] అక్కడ అమలు చేయమని ఇచ్చే చార్టులో ఒక రూపాయి [illegible] కాబట్టి ఆ కమిషను బ్రాంచీలకు ఇచ్చేటటువంటి వివరాలను [illegible] చర్యలు తీసుకొంటుంది ?

(శ్రీ జి. వెంకటస్వామి:—ప్రాసిక్యూషను చేస్తున్నాము. యాక్షను తీసుకొంటున్నాము.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—మినిస్టరుగారు కన్ఫ్యూజ్ అవుతున్నారు, లేబరు కమీషనర్ గారిని వరంగల్‌కు పంపించండి. మేము యిచ్చిన రిప్రజంటేషను ప్రకారంగా మమ్ములను, ఇతర యూనియన్లను పిలిచి మీరు చర్చించడానికి అక్టోబరు మొదటి లేక రెండవ వారంలో ఏర్పాటుచేస్తారా ? వర్కర్సునుంచి కూడా రిప్రజంటేషన్ను తీసుకోండి. అలాగ చేస్తామని హామీ ఇవ్వాలి.

(శ్రీ జి. వెంకటస్వామి:—తప్పకుండా పంపిస్తాను.

Closing of Karim Beedi Industry In Warangal

613—

*2283-V-Q.-Smt M. Swarajam(Thungathurthi) Sarvasri M. Omkar and N. Raghava Redy:-Will the Minister for Labour and Employment be pleased to state :

(a) whethes it is a fact the Kari Beedy Iudustry in Warangal has been closed for the last one year;

(b) if so, the steps taken by the Goveenment to get it opened again?

(శ్రీ జి. వెంకటస్వామి :—

(ఎ) వాస్తవమేనండీ, వరంగల్లులోని బీడీఫ్యాక్టరీ, దాని బ్రాంచీలు 10-4-1977 నుండి మూసివేయబడినాయి.

(బి) వరంగల్లులోని బీడి, చుట్ట కార్మికుల యూనియను ఈ ఫ్యాక్టరిని మూసివేయడానికి అంగీకరించినందున ప్రభుత్వం దానిపై ఎట్టి తదుపరి చర్య తీసుకోడానికి సాధ్యపడదు.

(శ్రీ ఎమ్ ఓంకార్ : గౌరవనీయులైన మంత్రిగారికి మేము రిప్రజంటేషను ఇచ్చి చెప్పాము. యూనియన్ వారు అంగీకరించారు. అనే మాట ఏదైతే ఉందో అది మేనేజిమెంటు చేసిన మోసం. అందులో ఒకరిని, ఇద్దరిని పట్టుకొని సంతకాలు తీసుకున్నారు. అది తప్పు. వేలమంది కార్మికులకు మేనేజిమెంటు బాకీ ఉంది. ఈ బకాయి ఇమ్మని అన్నందుకు ఆ యూనియన్ పేరుతో వ్యతిరేకించే ఒకరిద్దరిని కూడగట్టుకొని సంతకాలు తీసుకొని ఆసలు ఫ్యాక్టరీనే మూసివేసారు. ఈ రోజువరకు బకాయలు ఇవ్వలేదు, కనీసం పనిచేసుకోనడానికి ఫ్యాక్టరీని తెరవడం లేదు. నిరాహారదీక్షలు జరుగుతున్నాయి. ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా పెక్నిక్ కారణాలు ప్రక్కకుపెట్టి ఫ్యాక్టరీని వెంటనే తెరిపించేట్లు చూస్తారా ? కనీసం గాంధీ జయంతినాటికి అయినా తెరిపించేట్లు చూస్తారా ?

(శ్రీ జి వెంకటస్వామి:—అక్కడ ఇద్దరు, ముగ్గురిని కట్టుకొని ఎగ్రిమెంటు చేసుకున్నారని గౌరవసభ్యులు అంటున్నారు. ఉండవచ్చు, అందులో ఆశ్చర్యం తరం లేదు. దానిని వేరే మేనేజిమెంటుకు ఇచ్చారు. ఆయన పేరు (శ్రీ అబ్దుల్ వకీల్ సైలాని. అతను దానిని ఓపెన్ చేసాడు. తరువాత అతను కూడా క్లోజ్ చేసుకొని వెళ్లిపోయాడు. ఇప్పటికి అతను వేతనాలు వే చేయవలసి ఉంది. ఆ విషయంలో లేబరు డిపార్టుమెంటు ప్రయత్నం చేస్తున్నదిగా.

(శ్రీ ఎం. ఓంకార్ :—దీంట్లో చాల కుంభకోణాలు జరిగాయి, ఏమైనా కానివ్వండి, తరువాత చర్యలు తీసుకుందురుగాని. మీ పక్షు ప్రకారంగా వెంటనే ఆ ఫ్యాక్టరిని తెరిపించేందుకు ఏమి చర్య తీసుకుంటారు ? కనీసం అక్టోబరు మొదటి వారములోనో రెండవ వారంములోనో తెరిపిస్తారా ? జనం కూడు లేక చస్తున్నారు. ఖచ్చితమైన హామీ ఇవ్వండి.

(శ్రీ జి. వెంకటస్వామి :—(శ్రీ ఓంకారుగారు మొదటి మేనేజిమెంటు వారి విషయంలో అడుగుతున్నారా ? లేక తరువాతి మేనేజిమెంటువారి విషయం అడుగుతున్నారా ?

(శ్రీ ఎం. ఓంకార్ :—యజమానులు ఎవరైనా గాని, ఏ యజమాని అనేదానితో నాకు నిమిత్తం లేదు. ఫ్యాక్టరీ తెరవబడాలి. కార్మికులకు పని దొరకాలి. బకాయిలు ఎవరి దగ్గరనుంచి రాబట్టాలో అది అంతా సెకండరీ ఐటమ్ లో చూడండి.

(శ్రీ జి. వెంకటస్వామి :—మొదటివారు యూనియన్‌తో క్రిందమీద చేసుకొని చేశారని అన్ని వారే చెబుతున్నారు. ఎగ్రిమెంటుతో సహా. బీడి క్వాలిటి బాగా లేదు, దాని వల్ల ఫ్యాక్టరీ నడుస్త లేదు, అని యూనియన్‌తో ఎగ్రిమెంటు చేసుకొని ఫ్యాక్టరీ క్లోజు చేసుకోవడం జరిగింది. దీంట్లో మాత్రం అతనిని పట్టే విషయం ప్రభుత్వం యోచన చేస్తున్నది కాని రెండవ వాడు, అబ్దుల్ వకీలు సైలాని అనేవాడు వేరుకు లేకుండానే పోయాడు. లేబరు డిపార్టుమెంటు సెర్చి చేస్తూ ఉంది. ఎక్కడా కూడా కనబడడంలేదు. అతడు ఎక్కడ ఉన్నాగాని సెర్చి చేసి పట్టి వేమెంటాఫ్ వేజస్ క్రింద ఆ సేబ్ ఇప్పించే ప్రయత్నం చేద్దాము. తెలిసే విషయం లోపల మీకు తెలుసు మరి లేబరు డిపార్టుమెంటు. ఏమి చేయగలుగుతున్నాము ? వేమ వీరికే బలహీ ఇవ్వగలుగుతున్నాను. ఒక కోవరేటివ్ సొసైటి పెట్టి నడిపియ్యండి, ప్రభుత్వం ద్వారా మేము ఎంత సహాయము కావలెనో అంతా చేస్తాము. (శ్రీ నర్సప్పగారు ప్యాల్ ప్యాక్ ఇండస్ట్రీస్ మినిష్టరు గారు ఇక్కడ కూర్చున్నారు, వడిపివ్వండి. మా పూర్తి సహాయం మీకు ఉంటుంది.

(శ్రీ కొర్రపాటి సత్యవారాయణ (రేపల్లే) :—అధ్యక్షా, ఒక ఫ్యాక్టరీని మూసి వేయాలి అన్నప్పుడు లేబరు కమిషనర్ యొక్క అనుమతి పొందవలసి ఉన్నది. మీకు అట్లా వాందాలా ? మొదటి వారు కూడా.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—అతడు కనిపించకుండా పోయాడు.

9-10 a. m.

శ్రీమతి ఎం స్వరాజ్యం :—మూసేసి వారు పారిపోయే దానికి అవకాశం ఉంటే ఎట్లాగా ? కార్మికులకు రక్షణ ఏమిటి ? కనీసం వారికి వచ్చేది అయినా ఇప్పించడానికి ప్రయత్నం చేయాలి. కొన్ని లక్షల రూపాయలు కొన్ని వేలమంది కార్మికులకు రావాలి. ఆ కార్మికులందరు ముఖ్యంగా స్త్రీలే. పోలీసు వర్గం ఏమి చేస్తోంది ?

మిష్టరు డిప్యూటీ స్పీకరు :—ఆయన చెప్పారు కదా.

Recommendations of Wages Boards

614—

*2384 Q.—Sri K. Govinda Rao : —Will the Minister for Labour & Employment be pleased to state :

(a) whether the recommendations of the Wagas Boards are obligatory or statutory;

(b) if they are obligatory. whether the Government bring a legislation to make them statutory; and

(c) if not, the reasons therefore?

శ్రీ జి. వెంకటస్వామి :—

(ఎ) కేంద్ర ప్రభుత్వంచే లేక రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడే వేతన మండలుల సిఫారసులు సలహాల రూపంలో ఉంటాయి. కేంద్ర ప్రభుత్వంచే వర్కింగు జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేయబడ్డ వేతనమండలి చట్టబద్ధమైనది

(బి) లేదండి.

(సి) వేతన మండలులలో ఎక్కువ భాగం కేంద్రప్రభుత్వంచే ఏర్పాటు చేయబడ్డవి. అందువల్ల అఖిల భారత ప్రాతిపదికపై ఈ సిఫారసులను చట్టబద్ధం చేయడానికి వారు విధాన నిర్ణయం తీసుకోవలసి యున్నది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే శాసనాన్ని తీసుకురావడానికి వీలుపడదు.

శ్రీ కె. గోవిందరావు :—రాష్ట్ర ప్రభుత్వం శాసనము చేయలేకపోతుంది కనుక కేంద్రప్రభుత్వం చేయాలి అని మనం అడగడానికి అభ్యంతరము లేదుకదా.

శ్రీ జి వెంకటస్వామి :—తప్పకుండా. అదే కావాలి. రాష్ట్రప్రభుత్వాలకు లేక భారత ప్రభుత్వం, గవర్నమెంటాఫ్ ఇండియా చేస్తున్నటువంటి వేజి బోర్డుకి వాళ్ళే చేస్తే మేము అంతా ఇంప్లిమెంటు చేయడానికి తీరుగా ఉన్నాము. వర్కింగు జర్నలిస్టు చట్టము ప్రకారంగా అది ఇంప్లిమెంటు అవుతూ ఉంది. అదే ప్రకారంగా గవర్నమెంటాఫ్ ఇండియా చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా అమలు జరుపుతాయి.

(శ్రీ ఎం. ఓంకార్ :—ఈ వేజి బోర్డులు రికమెండేషన్స్ ఎప్పుడు వచ్చాయి? అవి చట్ట రూపము దాల్చడానికి ఎంత సైము తీసుకుంటుంది?

(శ్రీ జి. వెంకటస్వామి :—ఈ వేజి బోర్డులు అన్నీ వేరు వేరు డాట్స్‌లో వచ్చినాయి. ప్రతి వేజి బోర్డుకి టైమ్‌షేషన్ ఉంటుంది. కావున మెంబరుగారు వేరే క్వశ్చన్ వేస్తే నేను డిటేల్స్ రిపోర్టును ఇస్తాను

(శ్రీ పూల సుబ్బయ్య:—వేజిబోర్డు స్టాట్యుటరి. దీంట్లో ఇద్దరి అభిప్రాయం అక్కరలేదు. కాని అవి అమలు జరపడంలో చాలా లోపాలు ఉన్నాయి. మన లేబరు డిపార్టుమెంటు కూడా ఫెయిలు అవుతున్నది. పొగాకు ఇండస్ట్రీకి వేజిబోర్డు ఉంది. వర్కింగు జర్నలిస్టులకు వేజి బోర్డు ఉంది. అవి అమలు జరగడం లేదు దీనిని సక్రమంగా అమలు జరపడానికి చర్యలు తీసుకుంటారా?

(శ్రీ జి. వెంకటస్వామి :—కొన్ని వేజి బోర్డులు స్టాట్యుటరీ. వర్కింగు జర్నలిస్టులది మాత్రం గట్టిగా అమలు జరుగుతూ ఉంది. వేరే వేజి బోర్డులలో ఇప్పటివరకు గవర్నమెంటాఫ్ ఆంధ్రప్రదేశ్‌కి తెలిసినంతవరకు ఏ కార్మికుడు ఊరికే ఉండడు. వేజి బోర్డు అయిన తరువాత అవి అన్ని ఇంప్లిమెంటు అవుతున్నాయని ఇన్‌ఫర్మేషన్ మాకు ఉంది. ఏమైనా ఇంప్లిమెంటు కానట్లయితే మెంబరుగారు మాకు వ్రాయండి.

(శ్రీ పూల సుబ్బయ్య :—టొబాకో వేజి బోర్డు....

(శ్రీ జి. వెంకటస్వామి :—అది గవర్నమెంటాఫ్ ఇండియా వేజి బోర్డు కాదు. ఇక్కడ గవర్నమెంటాఫ్ ఇండియా వేజి బోర్డు విషయంలో అడిగారు. ఇది స్టేటు గవర్నమెంటు వేజి బోర్డు. దీనికైనా అమలు జరగనట్లయితే మీరు లెటరు వ్రాయండి. నేను తప్పకుండా లేబరు మెషినరీని పంపించి ఇంప్లిమెంటు చేయించే ప్రయత్నం చేస్తాను.

(శ్రీ ఎం. ఓంకార్ :—వేజి బోర్డు స్టేటు గవర్నమెంటు ఏర్పాటు చేసినా వారికి సెంట్రల్ గవర్నమెంటు ఏర్పాటు చేసే దానికి చట్టరీత్యా ఏమైనా తేడాలు ఉన్నాయా ? వీటిని అమలు జరిపించే విషయంలో స్టాట్యుటరీ స్టేటస్ వీటికి ఇవ్వించడంలో ఏమైనా తేడాలు వస్తున్నాయా?

(శ్రీ జి. వెంకటస్వామి :—వేజి బోర్డులలో రెండు ఉన్నాయి. ఒకటి స్టేట్యుటరీ. తప్పకుండా చేసే తీరాలి. రెండవది ఆబ్లిగేటరీ. దీని విషయంలో పని కార్మిక యూనియన్ వాళ్ళు ఎక్కువ అయితే వేజి బోర్డు [illegible] వాళ్ళు సోటేసు ఇచ్చి బాగుచేత [illegible] వీలుగాను ఎగ్గొట్టడానికి [illegible] వాళ్ళు [illegible] ఆబ్లిగేటరీ ఎగ్రిమెంట్ [illegible] ఇవ్వడం జరిగింది. [illegible] ఏమైనా తేడాలు వస్తే [illegible] ఇంప్లిమెంటు చేస్తాను, అని వారికి [illegible]

Application of A. P. Mutha Etc. Manual Workers Employment Act for Warangal City

615—

*2283–E—Q.—Sri M. Omkar :—Will the Minister for Labour and Employment be pleased to state:

(a) whether it is a fact that the "A. P." Mutha, Jathu' Hamal and other Manual Workers Regulation of employment and Welfare Act, 1976" has not been applied for arangal city so far;

(b) whether the Government have received a memorandum from the Warangal Hamale Workers union dated 8-8-1978;

(c) the demands mentioned in the said memorandum; and

(d) the steps taken to get the said act applied to Waranga[1] city and to redress their grievances?

(శ్రీ జి. వెంకటస్వామి :—

(ఎ) అవునండీ.

(బి) అవునండీ. ఆ మెమొరాండం 16-8-1978 తేదీన ప్రభుత్వానికి అందింది.

(సి) సదరు చట్టాన్ని వరంగల్లు పట్టణానికి వర్తింపచేయాలని, ఆ పట్టణంలో పనిచేస్తున్న హమాలీలకు తగిన సౌకర్యాలు, పనిభద్రత కల్పించవలసిందని వారు ఆ మెమొరాండంలో కోరారు.

(డి) 1976, ఆంధ్రప్రదేశ్ ముఠా, జట్టు, హమాలీ తదితర కార్మికుల (ఉద్యోగ క్రమబద్ధీకరణ మరియు సంక్షేమం) చట్టంలోని 14వ విభాగం క్రింద ఒక సలహాసంఘం ఏర్పాటుచేయబడింది. ఆ సంఘం 22-7-1977 తేదీన సమావేశమై, హైదరాబాదు, విజయవాడ, ఆదోని పట్టణాలకు ప్రభుత్వం ఈ చట్టాన్ని వర్తింపచేసింది. కనుక ఆ పట్టణాలలో ఆ చట్టం ఏలా అమలు జరుగుతున్నది గమనించిన తరువాత ఇతర ప్రదేశాలకు ఈ చట్టంలోని నిబంధనలను విస్తరింపజేసే విషయాన్ని మరెప్పుడైనా పరిశీలించవచ్చునని ఏకగ్రీవంగా నిర్ణయించింది.

(శ్రీ ఎమ్ ఓంకార్ :—ఇలా పరస్పరం విరుద్ధమైన స్టేట్‌మెంట్స్ ఉన్న దృష్ట్యా అవన్నీ పరిశీలించి మీరు ఎక్స్‌పీరియెంట్ చేసింది ఏమీలేదు. వాటిని అమలు జరపడంవల్ల నష్టం వస్తే వస్తుంది. ఇంకా దానిని పరిశీలించుకోవచ్చు తప్ప లాభమే కలుగుతుంది గానీ నష్టం కలగదు. ఈ దృష్ట్యా మీరు కనీసం ఈ ఆర్నెలలో అయినా వరంగల్లు పట్టణానికి వర్తింపచేస్తూ జీ.ఓ. జారీచేస్తారా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని పట్టణాలకు కూడా, అమలులో లేని అన్నిచోట్ల వాటి జవాబుతో సంబంధం లేకుండా ఇది అమలు చేస్తారా? ...

(శ్రీ జి. వెంకటస్వామి :—సభ్యులు చెపిన మాట నిజమే. ఎక్కువ కష్ట పడే వాళ్ళు ఈ ముఠా, జట్టు పనిచారు. వారి విషయంలో డెస్పారిటీ ఆఫ్ వేజ్, కొన్ని స్థలాలలో ఎక్కువ కొన్ని స్థలాలలో తక్కువ ఇస్తున్న మాట నిజమే. దాని విషయ లో సభ్యులు ఎంత తొందరగా చేయాలని అనుకుంటు న్నారో నేనూ అంత తొందరలో నే చేయాలని అనుకుంటున్నాను. కానీ ఎసెంబ్లీలో బిజీగా ఉండడం వల్ల కొంత ఆలస్యం అవుతున్నది. డిపార్టుమెంట్‌కు కూడా ప్రాసాను ప్రతి జిలాలో అమలు చేయించే పయత్నం చేయాలని ప్రపో జల్సు వస్తున్నాయి. మళ్ళీ వచ్చే సెషన్ వరకు కనీసం వరంగలులో తప్పక అమలు అవుతుందని మనవిచేస్తున్నాను

Supply of Textile Requirements by Khadi Borrd

616—

*2150 Q --Sri K. Govinda Rao :—Will the Minister for Rural developm.nt be pleased to state

(a) whether it is a fact that only five percent of the textile requirements are being purchased by the Government from the Khadi Board;

(b) whether the Government propose to enhance it to fifty percent; and

(c) if so, when?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. శేషావతారం) :—

(ఎ) ఇటీవల వరకూ ప్రభుత్వశాఖలు అవసరమైయుండే వస్త్రాలలో 5 శాతం మాత్రమే ఖాది బోర్డు నుండి కొనుగోలు చేస్తున్నాయి.

(బి) మరియు (సి) ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి లేక సర్టిఫైడ్ ఖాదీ యూనిట్ల నుండి 5 శాతానికి బదులుగా 50 శాతం ఖాదీ వస్త్రాలను తీసుకొనే దుకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలు అన్నిటికి పంచాయితీలు, జిల్లా పరిషత్తులలో కలిపి అన్ని స్థానిక సంస్థలకు అనుమతి ఇస్తూ 15-7-78 తేది హోం (ప్రింటింగ్-ఎ) శాఖ ఎం. ఎస్. నెం. 3385 జి. ఓ. లో ప్రభుత్వం ఇప్పటికే ఉత్తరువులను జారీ చేసింది

(శ్రీ కె. గోవిందరావు —అది అమలు జరుగుతున్నదా?

(శ్రీ పి శేషావతారం.—అక్టోబరు 1 వ తారీఖున చూసుకోండి.

Submersion of Villages under Srisailam Project.

617—

*2228 Q.—Sri M. Jaya Rambo (Wanaparthy) :—Will the Minister for Rehabilitation be pleased to state :

(a) whether it is a fact that several villages will be submerged under Srisailam Project; and

(b) whether it is also a fact that it is proposed to reduce the rate for house site in those villagers from 80 paise to 60 paise per foot?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ జి. రాజారాం) :—

(ఎ) అవునండీ.

(బి) కాదండీ.

శ్రీ జయరాములు :—శ్రీశైలం ప్రాజక్టులో మునక రైతులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు ఈ కొద్ది పైసలు ఇస్తుంటే వాళ్ళు ఎట్లా ఇళ్ళు కట్టుకుంటారు? పునరావాసం ఎట్లా ఏర్పాటు చేస్తారు? మీరు ఇచ్చే డబ్బు సరిపోతుందా?

శ్రీ జి. రాజారాం :—ఎంత డబ్బు ఇస్తే సరిపోతుంది అనే సమస్యకాదు. ఈ ఇళ్ళ నేకరణ ఒక చట్టప్రకారం జరుగుతుంది. ల్యాండు ఎక్విజిషన్ మేన్యువల్ కింద. దానిప్రకారం కంపెన్సేషన్ ఇవ్వడం జరుగుతుంది. తక్కువ ఎక్కువ అన్న సమస్య కాదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—రెండు మాసాల క్రింద శ్రీశైలం ప్రాజక్టు క్రింద మునకవచ్చే నందికొట్కూరు, కొల్లాపూరు తాలూకా రైతుల ప్రతినిధివర్గంతో ముఖ్యమంత్రి గారు తమ ఛాంబరులో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తే దానికి మేము ఎటెండ్ అవడం జరిగింది. దానికి ఈ విషయంతో సంబంధం ఉన్న ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రులు కూడా హాజరయ్యారు. ఈ నీటిముణక గ్రామాలకు సంబంధించిన అపరిష్కృతంగా ఉన్న సమస్యలగురించి అక్కడ ముఖ్యమంత్రిగారు సమక్షంలో ఒక మెమోరాండం సమర్పించడం జరిగింది. అన్ని పాయింట్సు డిస్కషన్ జరిగిన తరువాత కొన్ని అప్పటికప్పుడు మేము పరిష్కారం చెసే దశలో లేము, దానిని పరిశీలించడానికి ఒక కేబినెట్ సబ్‌కమిటీ ఉంది. ఆ సబ్‌కమిటీలో ఇళ్ల స్థలాల గురించి పరిశీలిస్తారు రెవన్యూ కమిషనర్ ఇటీవలనే కొన్ని ఆదేశిక సూత్రాలు ప్రకటించారు. ప్లింత్ ఏరియా రేట్సును పూర్తిగా ఆర్బిట్రరీగా తగ్గించి కొన్ని సూత్రాలు విస్తరించి ఒక మేండేట్ లాగా కమాండ్ చేస్తూ ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసర్సుకు ఆదేశాలు ఇవ్వడం జరిగి ది. ఇది చాలా అన్యాయం. ప్రస్తుతం మేము ఇళ్ళూ వాకిళ్ళూ వదిలి, కట్టుగుడ్డలతో కాందిశీకులలాగా బయటపడి ఉంటే మాపట్ల ఇంత నిర్దాక్షిణ్యంగా ఇంత అమానుషంగా ప్రవర్తిస్తున్నారు, ఇది సమంజసం కాదు అని చెప్పినవ్యక్తి, కేబినెట్ సబ్‌కమిటీలో ఈ విషయం సానుభూతితో పరిశీలించి తప్పనిసరిగా పరిష్కారం చేస్తామని చెప్పినారు. కానీ మంత్రిగారి సమాధానలో ఇది చట్టబద్ధంగానే జరుగుతుంది. అంటున్నారు. చట్టబద్ధంగా జరగడం లేదని మనవి చేస్తున్నాను. రిజిస్ట్రేషన్ డీడ్సు లేనిచోట ల్యాండు ఎక్విజిషన్ కోడ్ అప్లయి చేయడానికి వీలులేదు. ఆ పరిస్థితులలో కనీసం ప్రాక్టికల్ డిఫికల్టీస్ దృష్టిలో పెట్టుకొని, ఆ ప్రాంతంలో

పి)వెయిలింగ్ మార్కెట్ రేట్లు దృష్టిలో పెట్టుకొని నిర్ణయం చేయడానికి ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసర్సుకు ఆదేశాలు ఇవ్వకుండా ఉన్నారు ఈ విషయం పరిశీలించే నిమిత్తం కేబినెట్ సబ్‌కమిటీ ఎప్పుడు సమావేశం అవుతుంది ?

(శ్రీ జి. రాజారాం — 22-7-78 నాడు ముఖ్యమంత్రి గారి దగ్గిర మనక గ్రామాల నుంచి వచ్చిన ప్రతినిధులు సమావేశం అయిన మాట వాస్తవమే. అప్పుడు వారికి చెప్పడము జరిగింది. అటువంటి అడ్‌హాక్ నిర్ణయము తీసుకొనడానికి వీలులేదు, ఎందుకంటే దాని పర్యవసానాలు ఇతర ప్రాజెక్టులపై పడుతుంది, అయినప్పటికి కేబినెట్ సబ్‌కమిటీకి ఈ విషయాన్ని కూడా రిఫర్ చేస్తామని. ఆ సబ్‌కమిటి ఇంకా కలవలేదు కలిసిన తరువాత నిర్ణయము తీసుకొంటుంది.

(శ్రీ కొరటాల సత్యనారాయణ :— సబ్‌కమిటీ నిర్ణయము చేయక ముందే కమీషనర్ ఆదేశాలు పంపిస్తున్నారు. కమిషనర్ ఒకసారి అప్రూవ్ చేసిన తరువాత వారి పరిస్థితి ఏమి అవుతుంది?

(శ్రీ జి. రాజారాం :—కేబినెట్ సబ్‌కమిటి త్వరలోనే కూర్చోబోతున్నది.

(శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడ):— ఇది చాలా ముఖ్యమైన సమస్య ప్రాజక్టులు నిర్మాణం చేసేప్పుడు ముంపు గ్రామాలకు సంబంధించి ప్రభుత్వము లోగడ నిర్ణయము తీసుకొంది. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారిని అక్కడ రిహేబిలిటేట్ చేయాలని. ఈ మధ్య కాలములో పోచంపాడు ప్రాజక్టు క్రింద శ్రీశైలం ప్రాజక్టు క్రింద మునక గ్రామాలలో అతకు ముందు తీసుకొన్న నిర్ణయాలకి భిన్నంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారిని రిహేబిలిటేట్ చేసే కార్యక్రమాన్ని తిరోగమించినారా? లేపోతే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, వారికి కనీస సౌకర్యాలు కల్పించి వారిని రిహేబిలిటేట్ చేయడానికి పూనుకుంటారా?

(శ్రీ జి. రాజారాం :— గతంలో నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమే. దాని ప్రకారం కొన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడము కూడా జరిగింది. కానీ అనుభవంలో అవి సక్సెస్‌ఫుల్‌గా లేనందువల్ల ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంది—ఈనాడు కూడా ఎవరయితే పునరావాస కేంద్రాలలో ఉండదలచుకున్నారో ఉండవచ్చు. ఎవరైతే ఉండదలచుకోరో వారికి క్యాష్ కంపెన్‌సేషన్ ఇవ్వడం జరుగుతుంది.

(శ్రీ పూల సుబ్బయ్య :— ఇది దాదాపు 90 గ్రామాల సమస్య కంపెన్‌సేషన్ ఇచ్చేప్పుడు ఆ ఏరియాలలో మార్కెట్ వేల్యూ ఇంత ఉన్నది అనేది రిజిస్ట్రారు ఆఫీసులో ఉన్నది కదా, కొన్ని గ్రామాలకు ఇంత ఇవ్వి ఉంది కదా, ఆ మార్కెట్ వాల్యూ బేసిస్ మీద వీరికి నష్టపరిహారం ఇవ్వడం మంచిది కదా, ప్రభుత్వం ఎందుకు ఇది ఆలోచన చేయడం లేదు? వారికి క్లియర్‌గా ఆదుకోడం లేదు?

(శ్రీ జి. రాజారాం :— ల్యాండు ఎక్విజిషన్ మాన్యువల్‌లో మార్కెట్ వేల్యూ బేస్డ్ ఆన్ రిజిస్టర్డ్ సేల్స్ అని ఉన్నది, ఆ రిజిస్టర్డ్ సేల్ ఉంటే దానిప్రకారంగానే ఇస్తున్నాము.

9-30 a. m.

(శ్రీ) పూల సుబ్బయ్య:—క్రయవిక్రయాల విషయంలో ఆ రేట్లు రిజిస్ట్రార్ ఆఫీసులు ఏ గ్రామానికి సంబంధించినవి ఆ గ్రామానికి విడిగా ఉంటాయి. రేటు ఆ ప్రకారంగా ఇస్తే మేము ఒప్పుకుంటాము.

(శ్రీ) జి. రాజారామ్:—హైదరాబాదులో సేల్ డీడ్‌ను బట్టి మార్కాపురంలో ఇవ్వవలెనా? ఏ గ్రామంలో ఉన్న సేల్ డీడ్ ఆ గ్రామానికే వర్తిస్తుంది.

(శ్రీ) పూల సుబ్బయ్య:—అది ఇస్తారా?

(శ్రీ) జి. రాజారామ్:—మాన్యుయల్ ప్రకారంగా ఇవ్వవలసినదే.

(శ్రీ) కె. వెంకటేశ్వరరావు:—కేబినెట్ సబ్-కమిటీ సమావేశం జరిపి ఒక నిర్ణయానికి రానంతవరకు పి.వి. స్టేటుమెంట్లు అప్రూవ్ చేయకుండా మ త్రిగారు చర్యలు తీసుకుంటారా?

(శ్రీ) జి. రాజారామ్:—అది అవసరం లేదు. కేబినెట్ మీట్ అవుతుంది నిర్ణయం తీసుకున్న దానికి భిన్నంగా ఏదయినా జరిగితే అప్పుడు చేస్తాము.

L.A.Q. Postponed from 21-9-78 to 29-9-78.

Transfer of Registrations from District. Employment Exchange to Hyderabad Employment Exchange.

543—

*2075 Q.—Sri Ch. Yerraiah (Yellandu) ;—Will the Minister for Labour and Employment be pleased to state :

(a) whether it is a fact that the Government have issued instructions recently to the employment exchanges in the twin-cities not to sponsor the names of the candidates who got their registrations transferred from districts to Hyderabad;

(b) if so, the reasons therefor;

(c) whether a copy of the instructions be placed on the table of the House;

(d) whether it is not a fact that the employment potential in the twincities of Hyderabad and Secunderabad is much more particularly due to industrial expansion and whether the candidates from the districts would be deprived of the same: and

(e) if so, whether the Government would consider to issue revised instructions in this regard ?

(శ్రీ) జి. వెంకటస్వామి :—(ఎ) ఈ విషయంలో ప్రభుత్వం ఎట్టి ఆదేశాలు జారీ చేయలేదు. అయితే 12-11-1976 తేదీన ఉద్యోగ పవతి, శిక్షణ డైరెక్టరు ఈ ఆదేశాలను జారీ చేశారు. కాని 21-11-1977 నుండి వాటిని అయిన ఉపసంహరించుకోవడం జరిగింది. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి హైదరాబాదులోని ప్రాంతీయ ఉద్యోగ పవతి కార్యాలయానికి, విశాఖపట్నంలో

జిల్లా ఉద్యోగ వసతి కార్యాలయానికి ఇతర జిల్లాల నుండి బదిలీ చేయబడిన అభ్యర్థుల పేర్లను ఈ కార్యాలయాలలో రిజిస్టరు చేయబడిన తేదీ నుండి ఆరు నెలల వరకు పంపించే విషయం పరిశీలించవచ్చని లోగడ ఉద్యోగ వసతి, శిక్షణ శాఖ డైరెక్టరు జారీ చేసిన ఆదేశాలను తిరిగి అమలు పరచవచ్చిందని, 28-9-78 తేదీన ఆయనకు ఆదేశాలు జారీ చేసింది.

(బి) అభ్యర్థులు రాగల ఖాళీల సమాచారాన్ని యజమానుల నుండి ముందుగానే సేకరించి తమకు అనుకూలంగా ప్రయత్నం చేసుకోడానికి వీలు లేకుండా ఇతర ఉద్యోగ వసతి కార్యాలయాల నుండి బదిలీ చేయబడిన రిజిస్ట్రేషను లను పంపించవద్దని హైదరాబాదులోని ప్రాంతీయ ఉద్యోగ వసతి కార్యాల యానికి అనుబంధించబడిన ప్రత్యేక కమిటీ సూచించింది. హైదరాబాదు, విశాఖపట్నాలకు మాత్రమే తమ రిజిస్ట్రేషనలను బదిలీ చేయించుకొనగోరు అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయవలసిందని రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ వసతి కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేశాడు,

(సి) ఉద్యోగ వసతి, శిక్షణ శాఖ డైరెక్టరు లోగడ జారీచేసిన ఆదేశాల ప్రతి, ప్రభుత్వ ఉత్తరువుల పరిశీలన సభా సమక్షంలో ఉంచబడినాయి.

(డి) ఇతర జిల్లాలతో పోల్చి చూస్తే హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో ఉద్యోగ వసతి సౌకర్యాలు ఇతోధికంగా పెరిగినమాట నిజమే. బదిలీ చేయబడిన రిజిస్ట్రేషన్లు ఆరు నెలల తరువాత మాత్రమే పంపించబడటం వల్ల, ఏ అభ్యర్థిగాని ఉద్యోగావకాశాలను కోల్పోయే ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) పై (ఎ), (డి) ఖండాలకు ఇచ్చిన సమాధానం దృష్ట్యా, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

Statement Placed on the Table of the House.

Government of Andhra Pradesh

Directorate of Employment and Training, Hyderabad.

Memo No :2223/76/G3. Dated: 12-11-1976.

Sub: Employment and Training Deptt.-Special Committee to examine the fairness of submission—Certain instructions issued-Regarding.

The Special Committee to examine the fairness of submission of the Regional Employment Exchange, Hyderabad made a suggestion that registrations received on transfer from other Employment Exchanges should not be sponsored for a period of six months, to avoid manipulations by the candidates with the advance information about vacancies that are likely to be notified by various employers.

The above suggestion was examined in detail and it is now decided that registrations received from other Districts on transfer to Regional Employment Exchange, Hyderabad and District Employment Exchange, Visakhapatnam should not be considered for sponsoring for a period of six months from the date of registration at these Exchanges.

All the District Employment Officers and Regional Employment Officers in the State are instructed to bring this information to the notice of the registrants who seek transfer of their registrations to Hyderabad or Vizag and obtain their consent before effecting transfer. This rule is however not applicable to transfer made to Districts other than vizag and Hyderabad.

All Employment Officers are requested to implement this strictly. They will acknowledge receipt of this.

Government of Andhra Pradesh

Directorete of Employment and Training, Hyderabad.

Circular Memo. No. N1/50712/77. Dated : 21—11—77.

Sub : Employment & Training Deptt.–Special Committee to examine the fairness of submission- Instructions issued- Withdrawn.

Ref: Directorate Memo. No. G3/22239/76, dated: 12—11—76.

In the reference cited, instructions were issued that registrations received from other Districts on transfer to Regional Employment Exchange, Hyderabad and District Employment Exchange, Visakhapatnam should not be considered for sponsoring for a period of six months from the date of registration at these Exchanges.

Representations are being received from the registrants of the various Employment Exchanges in the State who got their registration cards transferred to the Employment Exchanges at Hyderabad and Visakhapatnam requesting for the waival of the time limit. The matter has been fur her examined in detail and decided to withdraw the instructions issued in this Directorate Memo. dated: 12-11-1976.

All the Employment Officers in the State are therefore instructed to restore the status-quo-ante with immediate effect.

Government of Andhra Pradesh

Labour, Employment And Technical Education Department

Memo. No. 2917/Emp. II/79-1. Dated: 22-9-1978)

Sub: Employment of Local Candidates in Public Secter Undertakings—Instructions—Issued/

Ref: 1. D.E. & T's Memo. No. G3/22239/76, dated: 12-11-76.

2. D.E. & T's Circular Memo. No. N1/50712/77, dated; 21-11-77.

In the Memo. 1st cited the Director of Employment and Training issued instructions that registrations received from other Districts on transfer to Regional Employment Exchange, Hyderabad and District Employment Exchange, Visakhapatnam should not be considered for sponsoring for a period of six months from the date of regisration at these exchanges. Subsequently, in Circular Memo. second cited the instruction issued in the Memo. 1st cited were withdrawn by the Director, Employment and Training. The Government have examined the matter and have decided that the status-quo-ante prior to the instructions issued in the Circular Memo. second cited should be restored. The Director of Employment and Training is, therefore, requested to re-introduce the orders issued in his Memo. No. G3/22239/76, dated: 12-11-76.

A copy of instructsons may be furnished to Government immediately.

Government of Andhra Pradesh

Directorate of Employment and Training

Circular Memo. No. N1/49212/J8. dated: 23-9-1978.

Sub : Employment of Local Candidates and Public Sector Undertaking—Instruction...Issued.

Ref : 1. This Office Memo.No.D3/33329/76, dt. 12-11-76.

2. This Office circular Memo. No. N1/50112/77, dt. 12-11-1977.

3. Govt. Memo. No. 2917/Emp.II/78, L.E. & T.E. dated: 22-9-1978.

In the Memo. 1st cited instructions were issued that registrations received from other Districts on transfer to Regional Employment Exchange, Hyderabad and District Employment Exchange, Visakhapatnam should not be considered for sponsoring for a period of 6 months from the date of re-registration at these Exchanges. Subsequently these instructions were withdrawn vide reference 2nd cited.

2. Now the Government. have examined the matter and have decided that the status-quo-ante prior to the instructions issued in the circular Memo. 2nd cited should be restored.

3. The Regional Employment exchange, Hyderabad and District employment exchange. Visakhapatnam are requested to follow orders issued in reference 1st cited with immediate effect.

4. The receipt of this Memo. should be acknowledged.

శ్రీ ఇ. మల్లారెడ్డి :— పై ప్రశ్నకి ఎప్పటికి ఎంతమందిని అభ్యర్థులను సిలబస్ ప్రకారం తీసుకోవడం జరిగింది ఇంకా ఎంతమంది ఇంకా ఎంతకాలంలో ఖాళీలు వచ్చివున్నవి

పంపించాలని జి. వో. యిచ్చారు. ఆ జి. వో. జిల్లాలలో అనువర్తింపచేస్తున్నారు ఇది పట్టణాలలో కూడా అనువర్తింప చేస్తారా ?

(శ్రీ జి. వెంకటస్వామి :—ఎక్కడయితే వారు కోరతారో అక్కడ జి. వో. ప్రకారంగా ప్రయత్నం చేస్తాము.

L.A.Q. Postponed from 21-9-78 to 29 9-78.

Utilisation of Sugarcane Purchase Tax for the Development of Ayacut Roads.

470—

*1705 Q.-Sri V.Sivaramakrishna Rao (Badvel) —Will the Minister for Commerce Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state:

(a) whether it is a fact that 50% of the sugarcane purchase tax is utilised for the development of Ayacut roads

(b) if so. the reasons for the delay in allotting the funds to the specified purpose ; and

(c) whether the particulars of the factorywise allotment of funds will be pleaced on the Table of the House ?

(శ్రీ కె.ఐ. సరసవ్ప:—(ఎ) కాదండి.

(బి) అండ్ (సి) ఈ ప్రశ్నలకు తావులేదు.

Sri K. Satyanarayana :— There is no separate allotment for Khandsari Unit for road development ఇప్పుడు మా జిల్లాలో పంచదార ఫ్యాక్టరీలు అనేటటువంటివి లేవు. ఉన్నవి అన్నీ ఖండసారి యూనిట్లే. ఖండసారి 400, 500 ఎకరాల ఉన్న పరియాళు ఉంది. కంపాక్టు ఎరియాగా లేదనిగు. టూరు జిల్లాలో పంచాయతీరాజ్‌కు,ఇతర సంస్థలకు ఎలాట్ మెంటు ఇవ్వలేదు. అందువల్ల మంత్రిగారు పునరాలోచించి ఎక్కడయితే ఖండసారీ యూనిట్లు ఉన్నాయో,అక్కడ వసూలు చేస్తున్న పర్ చెఱింగు టాంక్సు ఇతర పరియాలలో ఇస్తున్నట్లే ఈ ప్రాంతానికి సంబంధించి పంచాయితీరాజ్ డిపార్టు మెంటుకు ఆ ఫండ్సు ఇవ్వవలేనని కోరుతున్నాను. ఖండసారీ యూనిట్లు ఉన్న చోట్ల మున్సిపాలిటీలు ఉండవు.

(శ్రీ కె. ఐ. సరసవ్ప :—ఈవిషయం ఇంతకుముందే దీర్ఘంగా చర్చించాము. ఇంతవరకు పెర్సంటేజ్ నిర్ణయం కాలేదు. అది త్వరలో నిర్ణయించబడుతుంది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఈ విషయంలో ఖండసారీ ఫ్యాక్టరీలకు అన్యాయం జరిగినట్లు కనపడుతోంది. ఖండసారీ అసోసియేషన్ వారు ఈ విషయం గురించి చర్చించడానికి ఈ రోజున ముఖ్యమంత్రి గారిని కలుస్తున్నారు.

(శ్రీ యం. ఓంకార్ :—మాకు ఇచ్చిన పద్ధతిలో కృష్ణా, కడప, నల్లగొండ జిల్లాలలో మున్సిపాలిటీలకు ఎలాట్ చేసిన మొత్తము వారు యుటిలైజ్ చేశారు అన్నది లేదేలేదు. ఆర్. అండ్ బి. కి పంచాయితీబిల్డింగులకు బిల్డ్ ఇండివిడ్యువల్‌గా ఎంత ఖర్చు చెట్టారు, వారికి ఎంత ఎలాట్ అయింది ?, ఎక్కువ [illegible]

"నాట్ ఫర్ నిమ్డ్" అని ఉంది. మేము ఎస్టిమేట్స్ కమిటీలో తిరిగినప్పుడు ఈ ఆర్. అండ్ బి. వర్క్స్‌కు యిచ్చిన డబ్బు రోడ్లు వేయడానికి యుటిలైజ్ చేయడం జరగడం లేదని మాకు తెలిసింది. అంతే కాకుండా ఆర్. అండ్ బి. వారితో ఈ షుగర్ ఫ్యాక్టరీల వారు సహకరించడం లేదని కూడా మాకు తెలిసింది. ఈ విషయంలో మంత్రిగారు వివరిస్తారా ?

శ్రీ కె. బి. నరసప్ప :—గౌరవసభ్యులు చెప్పిన దాంట్లో కొంత వాస్తవం ఉంది. ఆ విషయంలో అవకతవకలు ఉండడం బట్టి ఈ నిష్పత్తి ఆర్. అండ్ బి.కి ఎంత ఇవ్వాలి, మున్సిపాలిటీలకు ఎంత ఇవ్వాలి, పంచాయతీరాజ్ వారికి ఎంత ఇవ్వాలి అన్నది ఆలోచిస్తున్నాము. 1971 లో 50 శాతం అన్నారు. 1976లో మార్చేశారు. ఇప్పుడు యింకా ఇది పైనలైజ్ కాలేదు ఆ విషయాలు అన్నీ ఉన్నంగా పరిశీలిస్తున్నాము.

శ్రీ పూల సుబ్బయ్య :—ఈ రేషియో 55, 35, 10 అని ఉంది. ఆర్. అండ్ బి.కి 35 శాతం. ఈ 35 శాతం కూడా వారు ఖర్చు పెట్టడం జరగడం లేదు. దానికి తగిన కారణాలు ఏమిటి? ఈ ప్రభుత్వ లోపం ఏమయినా ఉందా ?

శ్రీ కె బి. నరసప్ప :—ఈ నిష్పత్తి 1976 లో నిర్ణయించారు. దాని మీద పునఃపరిశీలన జరుగుతున్నది. 35 శాతాన్ని 50 చేయాలి అని మేము అనుకుంటున్నాము. ఆర్. అండ్ బి వారికి ఎక్కువ డబ్బు ఇవ్వాలనే విషయం పరిశీలన జరుగుతోంది. అంతే కాకుండా ఏ జిల్లాలోది ఆ జిల్లాలోనే ఖర్చు పెట్టడం జాగుటుందా అనే విషయాన్ని కూడా సమగ్రంగా పరిశీలిస్తాము.

శ్రీ పూల సుబ్బయ్య :—ఈ పట్టికను చూస్తే ఎలాట్ చేసిన 35 శాతం కూడా ఖర్చు పెట్టలేకపోవడం అన్యాయం. మీరు ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ఖర్చు పెట్టకపోవడానికి అసలు కారణాలు ఏమిటి ?

శ్రీ కె. బి. నరసప్ప :—ఆర్. అండ్ బి. లో కొంత అలస్యం జరిగిన మాట నిజమే. ఆ పెరసెంటేజి ప్రకారం ఖర్చు పెట్టలేదు. దానికి అడక్కుండానే ఏమను తీసుకుంటున్నాము మొన్ననే ఈ సభలో కూడా ఆన్సర్ చేశాను. ఆర్. అండ్ బి. నుంచి రికార్డ్సు ఆడిగాము.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :—ఈ వివరాలు వాస్తవ పరిస్థితిని మా దృష్టికి తీసుకురావడం లేదు. ఎందుకంటే ఎక్కడ amount allocted amount spent అనేది మాత్రం ఉంది. amount collected లేదు. అందుచేత దాని గురించి పూర్తి అవగాహన పర్చడంలేదు. మంత్రి గారు వచ్చే సెషన్‌కు అయినా మొత్తము జిల్లా వారీగా ఎలాట్ చేసింది ఖర్చు పెట్టినది ఇవ్వాలి. అట్లాగే ఎమౌంట్ కలక్ట్ చేసింది కూడా ఇందులో ఉండాలి. మా వుయ్యూరు షుగర్ ఫాక్టరీ నుంచి 65 రూపాయలు ఇన్ కమ్ టాక్స్ వస్తున్నది. అంతకు ముందు 74-75లో, 75-76లో మాకు ఖర్చు పెట్టినది 7.5

లక్షలు, 6.11 లక్షల రూపాయలు. ప్రధానమైన రెండు రోడ్లు అలాగే ఉంటున్నాయి. చెరుకు ఫ్యాక్టరీకి తోలాలంటే ఎడ్ల కాళ్ళు పోతున్నాయి, మెడలు విరిగిపోతున్నాయి. బళ్ళు విరిగిపోతున్నాయి. ఈ విధంగా జరుగుతున్నది. మొత్తం ఎమౌంట్‌లో 50 పర్సంట్ కంపల్సరిగా ఖర్చు పెడతారా లేదా ?

0-40 a.m.

(శ్రీ) కె. బి. నరసప్ప:— గౌరవ సభ్యులు చెప్పినది ఒప్పుకుంటున్నాను. కొంత అవకతవకలు జరిగాయి. ఎమౌంట్ కలెక్ట్ చేశారు. గవర్నమెంట్ డిపాజిట్ చేసుకొన్నారు. కాని నిష్పత్తి తేలలేదు. అందుచేత తరువాత ఖర్చు పెట్టాలి అనుకొన్నారు. 50 పర్సంట్ రోడ్స్, బిల్డింగ్స్‌కు యిచ్చి, 50 పర్సంట్ ఎమర్జెన్సీ కోసం సీతానగరం షుగర్ ఫ్యాక్టరీ వంటి దానికి సహాయం పడడానికి కొంత నిధులు సేకరించిడానికి కొంత పర్సంటేజ్ తీసివున్నది. అది పరిశీలనలో వున్నది. ఖర్చు పెట్టాలనే అనుకొన్నాము.

(శ్రీ) పి. శ్రీరామమూర్తి (ఆముదాల వలస):— ఉన్న ఎమౌంట్‌లో 50 పర్సంట్ ఆర్. అండ్ బి. వారికి, మిగతాది బెనిఫిట్ ఆఫ్ ది షుగర్ ఫ్యాక్టరీస్, ఏదైనా చేయడానికి అని మంత్రిగారు శెలవిచ్చారు. యాక్చువల్‌గా ఫీల్డ్సునుంచి షుగర్ కేన్ ఆర్. అండ్ బి. రోడ్స్ నుంచి, లారీ రూట్ నుంచి వచ్చేది చాల తక్కువ. మాస్టర్ ప్లాన్‌లో రోడ్స్ వున్నాయి. జోను ఏరియాలో ఆముదాల వలసకు 18 లక్షలు, శ్రీకాకుళం జిల్లాకు 18 లక్షల రూపాయలు యిచ్చారు. మూడు ఫ్యాక్టరీ ఏరియాలలో యిచ్చారు. చాల మినిమమ్ ఎమౌంట్. 85 పర్సంటు యిచ్చినప్పటికి కూడ 30 లక్షల రూపాయల వరకు వస్తుంది. షుగర్ కేన్ ఏరియాలో డెవలప్ చేసే రోడ్స్ దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు ఎలాట్ చేసేటట్లు చూస్తారా ?

(శ్రీ) కె.బి. నరసప్ప:— అదే ఆలోచిస్తున్నాము. తప్పకుండా చేయాలనే మా ఉద్దేశ్యం.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ:— షుగర్ కేన్ ఏరియా కాకుండా మొత్తం రాష్ట్రానికి వర్తింప చేయాలి అంటున్నారు. ఎక్కడైతే షుగర్ కేన్ ఏరియా వున్నదో, పర్ చేజింగ్ టాక్స్ ఎక్కడ వసూలు చేస్తున్నారో ఆ ప్రాంతం యొక్క రోడ్స్ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టాలి. రాష్ట్రము యొక్క జనరల్ ఫండ్స్‌లో కలిపి ఖర్చు పెడతాము అనేది న్యాయం కాదు. తిరిగి ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

(శ్రీ) కె.బి. నరసప్ప:— ఇంతకుముందు చెప్పాను ఇదే విషయం ఆలోచిస్తున్నాను. ఇది న్యాయమా, అన్యాయమా అని మేము ఆలోచిస్తున్నాము. నిష్పత్తి తేలాలి. కృష్ణా జిల్లాలో డబ్బు ఎక్కువ వస్తుంది. నల్గొండ బాక్‌వర్డ్ ఏరియా. అక్కడ రాదు అనుకోండి. బాక్‌వర్డ్ ఏరియాస్‌కు సహాయం చేయడానికి వర్సంటేజ్ తగ్గించి ఏదైనా నిధి ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నాము అని చెపుతున్నాను.

(శ్రీ ఎన్ పి. వేంకటేశ్వర చౌదరి (చిత్తూరు):— మంత్రిగారు యిచ్చిన స్టేట్ మెంట్‌లో— చిత్తూరు జిల్లాలో 5 సంవత్సరాలలో 8 లక్షల 90 వేల రూపాయలు మాత్రమే పంచాయితీ రాజ్‌లో ఖర్చు పెట్టినట్లు చూపించారు. చిత్తూరు జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీ, స్టేట్‌లో ఉండే అన్ని షుగర్ ఫ్యాక్టరీల కంటె ఎక్కువ షుగర్ కేన్ క్రషింగ్ చేసిన విషయం వాస్తవమేనా? అలాంటప్పుడు రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటె చిత్తూరు జిల్లాకు తక్కువ డబ్బు ఎలాట్ చేశారు. షుగర్ కేన్ ఏరియాలో రోడ్స్ డెవలప్‌మెంట్ కోసం. ఇది అన్యాయం కాదా? 21 లక్షల రూపాయలు పోయిన సంవత్సరము చిత్తూరు జిల్లాలో షుగర్ కేన్ మీద టాక్స్ వసూలు చేశారు, ఆ 20 లక్షలలో ఈ సంవత్సరం లక్షా 78 వేల రూపాయలు మాత్రమే ఎలాట్ చేసి ఉన్నారు. అది అన్యాయం అవునా కదా?

(శ్రీ కె.బి. నరసప్ప:— ఇప్పుడే ఒప్పుకోన్నాము. కొన్ని ఫ్యాక్టరీస్‌లో అవకతవకలు జరిగినాయి. ఖర్చు పెట్టలేదు. ఎమౌంట్ మాత్రం జనరల్ ఎక్కౌంట్ క్రింద డిపాజిట్ చేసుకొని కూర్చున్నారు. ఇది పరిశీలించి ఈ పర్సంటేజ్ ఎక్కువచేసి వారికి సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము.

(శ్రీ కె గోవిందరావు:— ఈ పరిశీలన రీజనబుల్ టైమ్‌లో పూర్తి చేస్తారా?

(శ్రీ కె. బి. నరసప్ప:—నిష్పత్తి ఎట్లా తేల్చాలనే విషయంలో ఈ వారం, వచ్చే వారంలో కూర్చుంటున్నాము.

(శ్రీ ఎమ్. ఓంకార్:—ఖండసారి ఫ్యాక్టరి విషయంలో 1976లో ఎస్టిమేట్స్ కమిటి ఒక రికమెండేషన్ చేసినది. రోడ్ డెవలప్ మెంట్ టాక్స్ ఖండసారి ఫ్యాక్టరీస్‌కు వర్తింపచేయాలని. అది దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు యిప్పటి కైనా వీటికి దీనిని వర్తింపచేస్తారా?

(శ్రీ కె.బి. నరసప్ప:—ఖండసారి ఫ్యాక్టరీస్‌కు అన్యాయం జరిగింది వాస్తవం అని ఒప్పుకుంటున్నాను. ఆ విషయం ఖండసారి ఎసోసియేషన్ వారు చీఫ్ మినిస్టర్‌తో టైమ్ తీసుకొని డిస్కషన్స్ చేస్తున్నారు. ఈ విషయాలన్ని సమగ్రంగా పరిశీలించబడతాయి.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— 10 రూపాయలు పర్ చేజ్ టాక్స్‌లో నుంచి వచ్చిన డబ్బులో నుంచి కొంత సిక్ యూనిట్స్ నడవడానికి, తీసి వాడతామని మంత్రిగారు ప్రకటించారు. ప్రైవేటు సెక్టార్‌లో రెండు కోట్ల రూపాయలు, మూడు కోట్ల రూపాయలు యిన్‌కంటాక్స్ పే చేసేటటువంటి, ప్రాఫిట్స్ వచ్చే ఫాక్టరీస్ ఉంటే వాటిమీద టాక్స్‌గాని, సెస్‌గాని ఏదైనా తీసుకొని దానినుంచి సిక్ యూనిట్స్ నడపాలిగాని రోడ్స్ కోసం యిచ్చిన దానిని వాడడం అధర్మం. మంత్రిగారు అటువంటి ఆలోచన విరమించుకుంటారా లేదా?

(శ్రీ కె.బి. నరసప్ప:— ప్రైవేటు ఫ్యాక్టరీస్ ద్వారా కలెక్టు చేయడం కష్టం, దానికి నిర్దుష్టమైన ఆర్డర్స్ లేవు. వారు కూడ రివర్స్ అండ్ డెవలప్‌మెంట్ సైడ్ చాల డబ్బు ఖర్చు పెడుతున్నారు. అది పరిశీలనలో వున్నది. ఈ దినమే ఖండసారి వాటి విషయం యివన్నీ చర్చించబడుతున్నాయి.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Allegations against Sri Madhavan, Chairman of aware:
617-A

S.N. Q.No. 2296-O.—Sarvasri Gouthu Latchanna (Sompeta) Bhattam Srirama Murthy, Ch. Rajeswara Rao, S. Jaipal Reddy (Kalvakurthy)and M. Omkar-Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that allegations against Sri Madhavan Chairman of AWARE, Hyderabad based organisation receiving funds from international charitable organisations, were referred to the Distric Collector of Mahaboobnagar by the Government in 1977, and

(b) if so, findings of the enquiry and action taken thereon

ముఖ్యమంత్రి (డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి):—(ఎ) అవునండీ.

(బి) దర్యాప్తు నివేదిక ఇటీవలే అందినది. అది పరిశీలనలో వున్నది.

(శ్రీ) ఎస్. జైపాల్ రెడ్డి:— ఇతనిపైన ఎంక్వయిరీ కొరకు పార్లమెంటరి సెక్రటరి రవీంద్రనాయక్ గారు, వారు ఎం. ఎల్ ఎ. కానప్పకు గవర్నరుకు రిప్రజంటేషన్ చేస్తే డిస్ట్రిక్టు కలెక్టరుకు అప్పజెప్పినారు. జిల్లా కలెక్టరు రిపోర్ట్ పంపించినారు. జిల్లా కలెక్టరు రిపోర్టు యొక్క సారాంశం ఏమిటి?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:— వివరాలు పరిశీలనలో ఉన్నాయి. నా దగ్గర లేదు. ఒకసారి ఒక యూనిట్‌ను ఎగ్జామిన్ చేయడం వల్ల వివరాలు తెలియవు. దీని ఫంక్షనింగ్ కృష్ణా జిల్లాలో, ఖమ్మం జిల్లాలో కూడ జరుగుతున్నది. అక్కడ హెడ్ ఆఫీస్‌లో చూసి అందులో ఏదైనా సి. ఐ. డి. వారు యిన్‌వెస్టిగేట్ చేసి, ఆడిట్ అండ్ అక్కౌంట్స్‌కు పోయి వివరాలు వస్తేనే తెలుస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు ఒక ఆర్.డి.ఓ. ను ఎప్పాయింట్ చేశారు. జి. నారాయణరావు అనే ఆయనను. ఆయన యిచ్చిన రిపోర్ట్. ఒక యూనిట్ విచారణ చేయడం వల్ల మాకు ఏమి క్లియర్ పిక్చర్ రావడం లేదు అయితే అంత బాగా ఉన్నట్లు కనబడడం లేదు అని చెప్పారు.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి:—ఇంటర్ నేషనల్ ఏజెన్సీస్ నుంచి దాదాపు 60 లక్షల రూపాయలు ఈ సంవత్సరం సేకరించారు. ఇంత డబ్బు సేకరించినా దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణ వచ్చిన తరువాత కలెక్టరు నుంచి 1977 సంవత్సరంలో రిపోర్టు వస్తే, ఇది సి.బి.సి.ఐ.డి కి ఎన్‌ట్రస్ట్ చేయడం అవసరం అని కలెక్టరు చెప్పిన తరువాత ఇంతవరకు సి.బి సి.ఐ.డి. కి ఎన్‌ట్రస్ట్ చేయలేదు. ఎప్పుడు ఎన్‌ట్రస్ట్ చేస్తారు? ఎప్పటిలోగా ఈ రిపోర్టు తెప్పిస్తారు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఆయన యిచ్చిన రిపోర్టు కన్‌సరన్డ్ డిపార్టుమెంట్‌లో విచారణలో వున్నది. తొందరలో దానిని చేసి మిగతా రెండింటిలో విచారణ చేయించడమా మరి ఏదైనా మార్గం తీసుకోవలని ఉంటుందా అని ఆప్పుడు చూస్తాము.

(శ్రీ పి. జనార్థన రెడ్డి :—చాలాకాలంనుంచి ఫారెన్ కంపెనీస్ మీద, సంస్థల మీద ప్రభుత్వం నిఘా వుంచినది. వీరు సి.ఐ.ఎ. ఏజెంట్ అని వార్తలు వచ్చినాయి. అంతర్జాతీయంలో హెడ్‌లైన్స్‌లో వచ్చాయి. 60, 70 లక్షలు, యింకా కోటి రూపాయలదాకా యిస్తే పోగుచేసుకొన్నది మీకు తెలుసు. ధర్మతేజా ఎట్లా పోయినాడో తెలిసిన విషయమే. రేపు యిన్వెస్టిగేట్ చేయిస్తాను, సి.ఐ.బి. కి ఇస్తాను అంటే వాడు ఉండకపోవచ్చు. ఈ ఎమౌంటును సీజ్ చేయడానికి ఇవ్వాళనే ఏదయినా ప్రయత్నం చేస్తే బాగా వుంటుంది. లేకపోతే మనపై దకూడ నింద వచ్చే అవకాశం వున్నది.

డాక్టర్ ఎమ్. చెన్నా రెడ్డి:—నింద వస్తుందని చాలఆప్యాయతతో చెప్పారు. లీగల్‌గా చేసుకోవలసి వుంది. వెంటనే చేయాలని నాకుకూడ యాంగ్జయిటి వున్నది. మాకేమీ యింటరెస్టు లేదు. లీగల్‌గా చేయిస్తాను, తొందరగా చేయడానికే మేము తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తిలో లంబాడాస్ విషయంలో సోషల్ యాక్టివిటీస్ తీసుకంటాము అని చెప్పారు. అక్కడ వారు లంబాడాలను మోసం చేశారు. ఒకవైపున ఫారెన్ ఫండ్స్ కిసు కుంటూ, బ్యాంక్ లోన్సు నేను ఇప్పిస్తాను అని ఈ విధంగా చేశారు. ఫారెన్ సోర్సెస్‌నుంచి కల్వకుర్తిగరించి వచ్చినది డిస్ట్రిక్టు కలెక్టరు, ఇతను ఒప్పుకున్నారు. కల్వకుర్తి ఎమ్.ఎల్.ఎ. గా చెపుతున్నాను. కనీసం లక్ష రూపాయలుకూడ ఖర్చు పెట్టలేదు కృష్ణా జిల్లాలో పైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు 25 లక్షల రూపాయలు ముట్టినవి అని చెప్పినారు. ఖమ్మం జిల్లాకోరకు 25 లక్షల రూపాయలు అని చెప్పినారు. ఈ విధంగా 60 లక్షల రూపాయలు ఏప్రిల్ వరకు ముట్టినవి. ఫాదర్ ఫెరోల్ పని చేసినప్పుడు సి.ఐ.ఎ. కనెక్షన్స్ వున్నాయి. He is not a Telugu speaking man; he may run away at any time. He must take steps to preeze the accounts in the bank. Otherwise, he will knock off the money. ఈడబ్బు మొత్తంకూడ వేరియస్ ఎక్కౌంట్స్‌లో కమర్షియల్ బ్యాంక్స్‌లో వున్నది. The Chief Minister must take necessary steps in this matter immediately.

డాక్టర్ ఎమ్. చెన్నా రెడ్డి :—ఈ సజెషన్ నేను ఎగ్జామిన్ చేయిస్తాను, ఏమి యాక్షన్ తీసుకోవడానికి వీలవుతుందో చూస్తాను. 9-50 a. m

(శ్రీ పూల సుబ్బయ్య :—ఈజ్ దిచీఫ్ మినిస్టర్ ఎవేర్ ఆఫ్ ది ఎవేర్ యాక్టివిటీస్ ? వారు ఇంటర్నేషనల్ ఛారిటబుల్ ఆర్గనైజేషన్స్ నుండి ఫండ్సు వసూలు చేస్తున్నారు. వెల్ ఫేర్ యాక్టివిటీస్ పై ఖర్చు పెడుతున్నామంటున్నారు. ఏ ఏ వెల్ ఫేర్ యాక్టివిటీస్ పై ఖర్చు పెట్టినట్లుగా పరిశుభ్రానికి భోగట్టా అందిపది ?

డాక్టర్ ఎమ్. చెన్నా రెడ్డి :—ఇప్పుడు గౌ. సభ్యులు జైపాల్ రెడ్డిగారు చెప్పినట్లుగా—లంబాడీ వెల్ ఫేర్ మొదలయినవాటికి పెట్టాలని. ఐతే ఆ విధంగా పెడుతున్నారా, లేదా ? లేక మిస్‌యూజ్ చేస్తున్నారా, మిసప్రోపియేట్

చేస్తున్నారా? అనేదానిపై విచారణ జరిగింది. ఆ ఎక్కౌంట్ సరిగా కొరులేట్ కావడం కష్టంగా వుంది.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇప్పుడు 60 లక్షల రూపాయలు వారు వసూలు చేశారు, ఈ విధంగా వేరియస్ ఇంటర్నేషనల్ ఛారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్స్‌నుంచి వచ్చినప్పుడు వానిని వారు ఏ ఏ ప్రజాక్షేమ కార్యక్రమాలపై ఖర్చు పెట్టారు, బలహీనవర్గాలపై ఖర్చు పెట్టారు? ఆ వివరాలు తెలివిస్తారా? అప్పుడు మాకు అర్థమవుతుంది.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—ఈ 60 లక్షలు అనే అంకె నేను చెప్పలేదు, గౌరవ సభ్యులు అన్నారు. నేను అవన్నీ విచారణ చేయిస్తాను. త్వరగానే చేయిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—డిస్ట్రిక్టు కలెక్టరు రిపోర్టులో అది వుంది.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—డిస్టిక్టు కలెక్టరు రిపోర్టు ఎగ్జామిన్ చేస్తున్నారు. అది యింకా నా స్టేజ్‌వరకూ రాలేదు. అందువలన నేను యిక్కడికి తేలేదు. క్లుప్తంగా ఐడియాస్ చెప్పారు, వారి డిఫికల్టీస్ ఏమిటో.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్స్ నుంచి యీ రాష్ట్రంలో వున్న ఏదయినా సంస్థకు డబ్బు వచ్చేటప్పుడు అది రాష్ట్ర ప్రభుత్వానికి తెలుస్తుందా? తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికిగాని, తెలియజేయవలసిన బాధ్యత వారిపైనగాని వుందా? అదేమీ లేకుండా, ఫ్రీగా అక్కడ నుంచి డబ్బు రావడం, వారు ఎంత ఖర్చు పెడితే అంత ఖర్చు పెట్టడం, ఖర్చు పెట్టకపోతే ఖర్చు పెట్టకపోవడం—ఎవరైనా ఒక పెటిషన్ పెట్టిన తరువాత దానిపై తాపీగా, నత్తనడకను విచారణ చెయ్యడం—యీ పద్ధతి అమల్లోవుందా? అసలు పొలిసీజర్ ఏమిటో మాకు తెలియజేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—గౌరవసభ్యులకు మంత్రిగా, సోషల్ వెల్ ఫేర్ మంత్రిగా చాలా అనుభవం వుండవచ్చు, నాకు అంతలేదు, అయితే నాకు తెలిసినంతవరకు—వాడు ఏమేమి చేసినా అది ఆ కాలందే, అయినప్పటికి, యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఆఫ్ ది ఆర్. డి. ఓ. యీజ్ ఎసెన్షియల్ ఫర్ ఎలవింగ్ దెమ్ టు గెట్ ఫర్‌దర్ ఫండ్స్ అనే బేసిక్ ఐడియా మాత్రం నాకు తెలుసు, మిగతా వివరాలు నాకు తెలియవు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—'ఆ కాలంది' అన్నారు కాబట్టి నేను చెబుతున్నాను. రవీంద్రనాయక్ నుంచి రిపోర్టు వచ్చిన వెంటనే జిల్లా కలెక్టరుకు పంపి చి, దానిపై ఎంక్వయిరీ చేయమని, రిపోర్టు పంపించమని ఆ ప్రభుత్వం అడిగింది. ఇప్పుడు ఆ రవీంద్రనాయక్ యీ ప్రభుత్వంలో పార్లమెంటరీ సెక్రెటరీగా వున్నారు, కంప్లెయినెంట్, పార్లమెంటరీ సెక్రెటరీగా యీ ప్రభుత్వంలో బాధ్యత వహిస్తున్నప్పటికి, ఈ నాటి వరకూ దాని గురించి ఏమీ తెలియని దుస్థితి ఏర్పడింది కాబట్టి నేను అడుగుతున్నాను—ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్స్ నుంచి ఈ రాష్ట్రంలోవున్న ఒక సంస్థకు ఏదయినా డబ్బు వచ్చేటప్పుడు అది ఫ్రీగా

వచ్చింది, ఏ రకంగా వస్తున్నది? అనేది యీ ప్రభుత్వానికి తెలుస్తుందా, తెలియదా? తెలుసుకోవలసిన అవసరం వుందా, లేదా? చెప్పవలసిన బాధ్యత వారిపై వుందా, లేదా? అది సమంగా ఖర్చు అయిందీ, లేనిదీ చూడ వలసిన హక్కు, బాధ్యత మీకు వుందా, లేదా? కనీసం యీ జనరల్ ప్రపొజిషన్ గురించయినా ముఖ్యమంత్రిగారు చెబుతారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— ప్రొసీజర్ ఏమిటి? అని అడిగితే—సభ్యులకు బాగా తెలుసునని చెప్పానే తప్ప మరేమీ కాదు, ఆ విషయాన్ని తెలుసుకుంటాము, విచారణ చేస్తాము అని నేను యిదివరకే మనవిచేశాను.

శ్రీ గౌతులచ్చన్న :— కలెక్టరు రిపోర్టు వచ్చింది, పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఆ రిపోర్టులో వున్న ప్రధానమైన ఫీచర్స్ ఏమిటో చెబుతారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— నేనిదివరకు చెప్పాను. వివరాలన్నీ మాకు అందలేదు. వారు ప్రాక్టికల్ డిఫికల్టీస్ తెలియజేశారు. ఒక యూనిట్‌లో యిన్వెస్టిగేట్ చేయడంవలన అది కాంప్రెహెన్సివ్ కాజాలదు అన్నారు, నేను ఆ రిపోర్టు త్వరలోనే తెప్పించుకుని, తగిన చర్యలు, కాంప్రెహెన్సివ్ స్టెప్స్ తీసుకోవడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షా, గత మూడు సంవత్సరాలలో మా కల్వకుర్తి తాలూకాకు యితను ఫారిన్ విజిటర్స్‌ను కనీసం వందసార్లయినా పైగా తీసుకొచ్చాడు. ఆ ఫారినర్స్ ఎవరో నాకు తెలియదు. ఇంతమంది ఫారినర్స్ యిన్నిసార్లు కల్వకుర్తి తాలూకాకు, ఖమ్మం జిల్లాకు, ఇటీవల కృష్ణా జిల్లాకు వెడుతుంటే – నాకు చాలా భయంగా వుంది కేవలం ఫండ్స్ మిస్‌యూజ్ చేయడమేగాకుండా, యితని కనెక్షన్స్ చాలా హైడ్ రేంజింగ్‌గా వున్నాయి. చాలా మిస్టీరియస్‌గా వున్నాయి కాబట్టి ; కమర్షియల్ బ్యాంక్సులో యిప్పటికీ వేరియస్ పేర్స్ క్రింద యితనికి రూ. 30–40 లక్షలవరకు ఎక్కౌంట్స్‌లో వున్నాయి కాబట్టి ముఖ్యమంత్రిగారు వెంటనే ఆ ఎక్కౌంట్స్ ఫ్రీజ్ చేసి తరువాత సి. బి., సి. ఐ. డి. ద్వారా ఎంక్వయిరీ చేయిస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— నేను వెంటనే యీ రోజు వరకూ దానిలో ఏమి జరిగుతున్నది తెలుసుకుంటాను. అయితే గౌ. సభ్యులకు మనవిచేస్తున్నాను– యిటువంటి రహస్యమైన, చాలా ముఖ్యమైన విషయాలను వారు యీ వేదికపై గాకుండా నాకు పర్సనల్‌గా చెబితే మంచిది. వారు ఫ్రీజ్ అంటున్నారు. ఇది వారిపై ప్రభావం కలిగించవచ్చు. ఏమి వున్నప్పటికి నన్ను కాన్‌ఫిడెన్స్‌లోకి తీసుకుని చెబితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నేను కూడా అదేవిధంగా అనుకుంటున్నాను.

శ్రీ గౌతులచ్చన్న :— ముఖ్యమంత్రిగారు ప్రకటించిన సందేహం గృహ్యాన్ని చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు వెంటనే తమ ప్రైవేట్ సెక్రెటరీని విలపించి–

వెంటనే దీనిపై తగు చర్యలు తీసుకుంటే వారు సందేహించే ప్రమాదం రాకుండా వుండడానికి, పిలవుతుంది. ఆ విధంగా చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— ప్రైవేట్ సెక్రెటరీని పిలిపించవలసిన అవసరం లేదు. నేను యిక్కడ చెబుతుండగానే వారు నోట్ చేసుకోవడం రొటీన్‌గా జరిగి పోతుంది. అయితే పైన (గాలరీ) వుండవచ్చు ఆ మహాశయుడో, ఆయన ఏజెంటో ; అందుకని ఆ విషయం చెప్పాను.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారి నోటి నుంచి వెళ్ళింది ఆర్డరు కాబట్టి యిదివరకే ఆర్డర్సు వెళ్ళివుంటాయనుకుంటాను.....

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— లేదు. మీరు చెప్పిన తరువాతనే నా విషయం తెలిసింది.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు :—ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ డెప్యూటీ కలెక్టరు రిపోర్టులో 'ఆల్ యీజ్ నాట్ వెల్' అన్నట్లుగా చెప్పారు. ఆల్ యీజ్ నాట్ వెల్ అంటే ఎక్కడ, ఏ విషయంలో కుంభకోణం వుందో చెప్పండి

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—ఆ కంప్లీట్ పిక్చర్ రావాలి. ఎక్కౌంట్సు విషయంలో ఒక ప్రపోసిజర్ వుంది. ఒక యూనిట్ ఎకౌంట్సు చూస్తే తెలియక లేదు హెడ్ ఆఫీస్, ఖమ్మం, కృష్ణా మూడు వున్నాయి, వాటిని చూడండి అని సలహా కూడా ఆయన యిచ్చారు. ఆ ఒక్క మాట మాకు వారి పంపించారు

(శ్రీ) ఎం. ఓంకార్ :—కలెక్టరుగారి నుండి రిపోర్టు మీకు ఏ తేదీన అందింది రెండవది ఫాదర్ ఫ్రెరర్ అనంతపురం జిల్లాలో వున్నప్పుడు, ఆయనపై ఆరోపణలు రావడం, కలెక్టరు రిపోర్టు యివ్వడం, ఆ తరువాత రాష్ట్రప్రభుత్వం ఆయనపై అంశులు విధించడం మనకు తెలిసినదే, ఆయన క్రింద పనిచేసిన యీ మాన్యువల్ విషయంలో కేవలం ఆర్థిక కార్యకలాపాలేగాకుండా, ఆయన యితర రంగాలలోని కార్యకలాపాల గురించి కూడా సమగ్రమైన విచారణ జరపడానికి ప్రభుత్వం ఏవి చర్యలు తీసుకుంటున్నది?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఈ రిపోర్టు జి. నారాయణరావు అనే ఆఫీసర్ కలెక్టరుకు సెప్టెంబరు 8 న సరిగా 20 రోజులకు పూర్వం ఇచ్చారు. దాని తరువాత వారం రోజులకు మా వద్దకు వచ్చింది. ఆయన చెప్పింది నేనొకసారి మనవి చేస్తాను He has reported that enquiry conducted by him is neither exhaustive nor complete since it is based on the material available to him. It is not known that the information furnished by him is correct. It is after the inspection of the main office by competent Agency CID or Accountant General (Audit Party), the exact nature of the functions of the Agency will be known. It is further reported that he has got a feeling that all is not well with this Agency. have takin the sentence all is not well from that repost:

(శ్రీ) సిహెచ్. పరశురామ నాయుడు (పార్వతీపురం) :— కమర్షియల్ బ్యాంకులలో ఉన్న ఫండ్సు వెంటనే సీజ్ చేసే మార్గం ఏమిటి? ఆ మార్గం ఉన్న

తక్కిన విచారణలు ఇన్నీ జరుగుతాయి. కలెక్టరు విచారణ జరిపించాలని రిపోర్టు 10-01 a. m.
పంపారు. ఫెర్రర్ యాంటిసిడెంట్సు తెలిసినవే. ఆయన శిష్యుడు ఈ మాధవన్ క్రిమినల్ ఇన్వెస్టిగేషనుకు రిఫర్ చేసి వెంటనే ఫండ్సు సీజ్ చేయవచ్చును. ఆ మార్గం అవలంబిస్తారా ?

Dr. M. Channa Reddy ;—Sir I acknowledge with thanks the legal advice.

(శ్రీ ఖాట్టు శ్రీరామమూర్తి : - మిగతా జిల్లాలకు సంబంధించి కూడా సమగ్రమైన ఇంక్వైరీ సాధ్యమైనంతతొందరలో చేయిస్తామని అన్నారు. వచ్చే శాసన సభా సమావేశం నాటికైనా ఎంక్వైరీ రిపోర్టు మొత్తం తెప్పించి తీసుకున్న చర్యలతో వివరంగా శాసన సభ ముందు ఉంచుతారా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి :—మొత్తం వచ్చిన తరువాత చెడతాను.

(శ్రీ సి. జంగారెడ్డి :—ఆయన ఫెర్రర్ శిష్యుడు. రాష్ట్రం నుంచి బహిష్కరించడానికి ప్రయత్నం చేస్తారా ?

డా. ఎమ్ చెన్నారెడ్డి :—రిపోర్టు వచ్చిన తరువాత ఏ చర్యలు అవసరమైతే వాటిని తీసుకుంటాము.

ILLEGAL OCCUPATION OF BINAMI LANDS BY V. M. OF GANGAPURAM VILLAGE, SRIKAKULAM DISTRICT

617—B

S. N. Q. No. 2296—Q.—Sri Ch. Parasurama Naidu: - Will the Minister for Revenue be pleased to state :

(a) whether representations were received by the Government and by the Local and District Officers that a temporary V. M. Sri Tanna Appalaswamy of Gangapuram village in Srikakulam District is cultivating and is in occupation of a lot of land which is put in the names of his sister-in-law and other relations and also some tribals ; and

(b) whether it is a fact that after enquiry the Tahasildar found that the V.M. is in occupation of Binami as alleged and no action is taken so far to evict him and so punish him for such fraud and gross dereliction of duty?

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—

(ఎ) అవునండీ.

(బి) అది నిజమేనండీ, బినామీ కేటాయింపును రద్దు చేయడానికి విచారణ పూర్తి అయిన తరువాత గ్రామ మున్సిఫ్ పై క్రమశిక్షణ చర్యల తీసుకోవడం జరుగుతున్నది.

(శ్రీ వి.హెచ్. వరకురామవాయుడు :—ఆరోపణల్లన్నీ నిజమే అని చెబుతున్నారు. ఇంక్వైరీ మూలంగా పైండింగ్స్ వచ్చి నాలుగైదు మాసాలైనది.

ఐనప్పటికి లోకల్ ఆఫీసర్లు ఇవిక్షన్ చర్య తీసుకోవడం లేదు. ఈ విషయం మంత్రిగారికిస్తే 15 రోజుల లోగా భోగట్టా పంపాలని అన్నారు. ఇదివరకు ఒక ప్రశ్న మీద తమరు రిఫర్ చేసారు. ఐనా రాదు. తక్షణమే ఇవిక్షన్‌కు పనిష్ చేయడానికి చర్య తీసుకుంటారా ? ఎప్పటిలోగా తీసుకుంటారు?

(శ్రీ) ఎన్. జనార్ధన రెడ్డి :—ఇవిక్షన్ ప్రొసీడింగ్ ప్రారంభమైనవి. 12-6-78 న తహసిల్దారు ప్రొసీడింగ్ స్టార్ట్ చేసారు. 1-7-78 న మునసబును సస్పెండ్ చేయడం జరిగింది.

(శ్రీ) ఇ. సుబ్బారావు :—పెంపరరీ మునసబే ఇంత కాలేసినప్పుడు పర్మనెంటుగా ఉండే మునసబులు వందల ఎకరాల పెట్టుకుంటున్నారు. అటు వంటి వారిపై రిపోర్టులు వచ్చినప్పుడు తహసిల్దారులు కఠిన చర్య తీసుకోడానికి ఆదేశాలిస్తారా?

(శ్రీ) ఎన్. జనార్ధన రెడ్డి :—తప్పకుండా.

(శ్రీ) గౌతు లచ్చన్న :—బి-కి అవును అని సమాధానం చెప్పారు. డెరిలిక్షన్ ఆఫ్ డ్యూటీ ఉన్న అధికారులపై చర్య తీసుకుంటారా ? మునసబుపై డెరిలిక్షన్ ఆఫ్ డ్యూటీ ఉంది. తగిన చర్య తీసుకోనందుకు తహసిల్దారుపై కూడా ఉంది.

(శ్రీ) ఎన్. జనార్ధన రెడ్డి :—బి-కి అవునని చెప్పలేదు. మునసబుపై క్రమశిక్షణ చర్య తీసుకోబడుతున్నదని చెప్పాను. 1-7-78 న సస్పెండ్ చేయడం జరిగింది.

(శ్రీ) సి హెచ్. పరశురామ నాయుడు :—అది నిజం కాదు. ఈ నెల 25 వ తారీఖు వరకు నేను ఇంటి వద్ద ఉన్నాను. అప్పటికి జరుగలేదు. నేను తహసిల్దారుతో మాట్లాడినాను. ఫోనులో మాట్లాడాను. ఇది వచ్చి అబద్ధం. డెరిలిక్షన్ ఆఫ్ డ్యూటీకి తహసిల్దారుపై కూడా చర్య తీసుకోవాలి. అసలు చర్య తీసుకోకపోవడం, తీసుకున్నట్లు అబద్ధం చెప్పడం. ఇది మరీ సీరియస్ కు రెండు సందర్భాలలో చర్య తీసుకోవలసి ఉంది.

(శ్రీ) ఎన్. జనార్ధన రెడ్డి :—కలెక్టరు ఆర్డరు ఉంది. Order No. 4347/78 dated; 1-7-1978, pending completion of enquiry he was placed under interim suspension....ప్రక్కన ఉన్న గ్రామం పెదబొందవలి గ్రామ మునసబును ఇన్-ఛార్జి పెట్టారు.

Sri Ch. Parasurama Naidu:—Sir, that was in July but that order was cancelled.

Mr. Deputy Speaker :—I am sorry, we cannot go on discussing like this.

ANNOUNCEMENT

re : Answers to Questions (Starred and unstarred) placed on the Table.

Mr. Deputy Speaker:—"I am to anuounce to the House that the answer to 48 Starred Questions and 141 Unstarred Questions received from the Government till 4.00 p.m. on 28th September, 1978 are placed on the Table of the House today. They will form part of the proceedings.* A copy each of these answers will be sent to the Members who have given notice of the Questions and another set of answers (Starred and Unstarred) will be placed in the Legislature Library for the use of Members".

Business of the House

(శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముసీరాబాద్): — దేవరకొండ కాబూకాకు చెందిన విలేజి కరణం గురించి చెప్పినప్పుడు మంత్రిగారు సస్పెండ్ చేసామని చెప్పారు. ఇంతవరకు సస్పెండ్ చేయడం జరుగలేదు. దాదాపు 20 రోజు లైనది. ఇక్కడ చేస్తాం అంటారు. కాని అక్కడ జరగడం లేదు.

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:— దానిని గురించి నావద్ద ఇప్పుడే సమాచారం లేదు. గౌరవ సభ్యులు వన్ను కలిస్తే ఆ విషయం ఏమిటో చూస్తాను.

(శ్రీ గొతు లచ్చన్న: —మంత్రిగారు ఎష్యూరెన్సు ఇచ్చారు కదా. వారికి జ్ఞాపకం ఉందా అని సభ్యులు అడుగుతున్నారు.

Mr. Deputy Speaker:— There is an Ansurances Committee for that purpose and if necessary it will go into that...

(శ్రీ కె. గోవిందరావు:— ప్రశ్నల విషయంలో మిగతావి చేబులుపై పెడ తాం అన్నారు. అనేకమైన ప్రశ్నలు మేము ఇచ్చినవి, ప్రాముఖ్యత ఉన్నవి. సభ ముందుకు రాకుండా పోతున్నాయి. వాటిని అన్‌స్టార్డ్‌గా ట్రీట్ చేస్తున్నారు. సూతకిక్ మునసబు గురించి నేమ ఇచ్చినది ముఖ్యమైనది ఉంది. అటువంటి ముఖ్యమైనవి సభ ముందుకు రాకపోతే ఎట్లా?

Mr. Deputy Speaker:- I am sorry and we cannot help it. I have already told that they will form part of the proceedings.

(శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు:— ప్రభుత్వానికి అసౌకర్యంగా ఉండే ప్రశ్నలను మన సెక్రటేరియటులో సిజరింగ్ చేస్తున్నారు.

Ms. Deputy Speaker:- No please. That is not the point. If that is the case, we would not have got all these questions and motions. I am sorry. You cannot get up like this and go on speaking. 10-10 a m.

(శ్రీ గొతు లచ్చన్న:— 28వ తేదీనాడు హెడ్స్ ఆఫ్ స్టేట్స్, వగైరా డిమాండ్స్‌మీద చర్చ జరిగేటపుడు తమద్వారా ప్రభుత్వానికి తెలియచేసి వుంటిని. ఒక ఎలుగు గొడ్డు ప్రజల మీద పడ్డమ్మల్ల ఇక్కడ చనిపోయారు. ఈవిషయంలో మీరు చర్య తీసుకున్నారు. ప్రజలలో చాల ఆందోళనగా వుంది. రైతులు

వ్యవసాయ పనులు మానివేసే పరిస్థితి వచ్చింది. ఇంతవరకు ప్రభుత్వము ఏమీ చర్య తీసుకోనలేదని నాకు సమాచారము. దానిమీద ముఖ్యమంత్రిగారు స్పష్టముగా ప్రకటన చేయాలని కోరుతున్నాను.

డా. యం. చెన్నారెడ్డి:- ఆరోజే, వెంటనే, హౌస్ నుంచి వెళ్లగానే కలెక్టరుకు, యస్.పి.కి ఆదేశము యిచ్చాము. ఇది ఫారెస్టు డిపార్టుమెంటుకు సంబంధించింది కాబట్టి కన్సర్వేటర్ ఆఫీసరుకు ఆదేశము యిచ్చి అవసరమైతే ఆ జంతువును డిస్టార్బ్ చేయమని ఆ రోజునే కలెక్టరుకు, యస్.పి. కి ఆదేశము యిచ్చాము. అచ్చన్నగారు ముందుగా చెప్పివుంటే ఆ టెలిగ్రామ్ కాపీ తెచ్చి వుండేవాణ్ణి. We have done and taken immediate action.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ:- పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. 888 క్రింద నోటీసు లెజస్లేచరు సెక్రటేరియట్‌కు యిచ్చాను. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఈ నెల 19-21 తేదీల మధ్య కురిసిన వర్షాలవల్ల పైర్లకు వివరీతమైన నష్టము సంభవించింది. మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లు రెండవసారి నాట్లు వేసుకొంటే మరల వర్షాలు వచ్చి పైర్లు నష్టపోవడం జరిగింది. గుంటూరు జిల్లాల్లో లక్ష ఎకరాలు నష్టపడినట్లు కలెక్టరు ప్రకటించారు. ట్రాఫిక్ చీరాల-ఒంగోలు మధ్య ఆగిపోయింది. రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో వున్నారు. నా నియోజకవర్గములో 7, 8 గ్రామాలలో కోతులు తయారయి అరటి, చెరుకు తోటలను పాడు చేస్తున్నాయి. ఈ నాటికి రక్షణ లేదు.

Mr. Deputy Speaker:- This we will convey to the Minister and he will certainly take action and inform you please.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు:—మేము ఎన్ని చెప్పినా అరణ్యరోదన అవుతోంది. ఈ సమావేశము అయ్యేలోపల సీతానగరం షుగర్ ఫ్యాక్టరీ గురించి చెబుతామని అన్నారు. ఏమీ చెప్పలేదు. ఇప్పుడు చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ:—ఈ 3 జిల్లాలలో రెండవసారి వర్షాలు పడి లక్షల ఎకరాలలో పైర్లు నష్టపడినాయి. రెండవసారి రైతులు ఎంతో కష్టపడి పెట్టుబడి పెడితే మరల వర్షాలు వచ్చి నష్టపరిచాయి. పాండు పాడు అనగాలిపాడు మొదలైన గ్రామాలలో రోడ్స్ పాడైపోయాయి. ట్రాఫిక్ ఆగిపోయింది. జిల్లాల్లో అందోళనకర పరిస్థితులు వున్నాయి. మాకు రక్షణ ఎక్కడ వుందని అడుగుతున్నాను.

Mr. Deputy Speaker:—We will pass it on to the Government for taking necessary and immediate action and also to inform the members concerned.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ:—గతములో యిచ్చిన సహాయాన్ని ఉపయోగించుకున్నా మరల దెబ్బతిన్నారు. అందోళనగా వుంది.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు:— సీతానగరం షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ సమయం చెప్పమనండి.

(శ్రీ కె. బి. నరసప్ప :—సీతానగరం యిస్యూ సీరియస్‌గా పరిశీలన చేస్తున్నాము. 3, 4 సార్లడిస్కస్ చేశాము. హరియప్ చేస్తున్నాము. ఈ సాయంకాలము ముఖ్యమంత్రిగారి దగ్గర చర్చిస్తాము.

(శ్రీ గొతు లచన్న :—ఈ స్టేటుమెంటు కొత్త కాదు.

(శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :—నెల రోజులనుంచి చెరుకు రైతులు యిక్కడ వుంటున్నారు. వారికి ఒక అస్యూరెన్స్ యివ్వాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—I am sorry. This is not the way- How many times I have to allow. Atleast I hope the Government will take it seriously and do it.

డాక్టరు యం. చెన్నారెడ్డి :— మీరు ఇంతకాలము ఎంతో బోరుగా కడిపించి ఇప్పుడు అస్యూరెన్స్ అవర్ పెట్టించారు. మేము ఎట్లా చెప్పేది.

Mr. Deputy Speaker:—I am sorry. You please understand the feeling of the members of the House. Though I am not trying to accommodate all the members here about important matters I am trying to give them an opportunity and certainly you can understand it. Mr. Venkat Rao, you have to sought my permission please, but I have not admitted it. Anyhow, what is that matter.

(శ్రీ పి. వెంకటరావు :—అధ్యక్షా, ఇది గవర్న్‌మెంటును అడిగేది కాదు. తమ దృష్టికి తీసుకవస్తున్నాను. ఇక్కడ జరుగుతున్న చర్చలుకాని, రాష్ట్రములో జరుగుతున్న కార్యకలాపాలు, వాటినన్నిటి మీద ఆల్ ఇండియా రేడియో పక్షపాతవైఖరితో, ఈ ప్రభుత్వముపైన కక్ష సాధించాలనే ఉద్దేశముతో ఇక్కడ ప్రసారమైన.....

(Interruptions)

They cannot represent All India Radio,

(Interruptions)

They are not Radio, They are not All India Radio, I am beinging this matter to your kind Notice

Sri V. Sobhanadeeswara Rao :—When it is not AllIndia Radio, it is not All India Radio.

(Interruptions)

Mr. Deputy Speaker :—If you want to bring to my notice. please don't bring any inferences.

(శ్రీ పి. వెంకటరావు :—ఏ కేసుల్లో అన్యాయము జరిగిందో, ఏ విషయాలలో ఈ రాష్ట్రానికి అన్యాయము చేస్తున్నారో, ఈ ప్రభుత్వము మీద కక్ష సాధించాలనే ధోరణిలో ఆల్ ఇండియా రేడియోను అపరాగా పెట్టుకుంటున్నారో.....

డాక్టరు యం. చెన్నారెడ్డి :—ఇప్పుడు ఒక గౌరవసభ్యుడు ఈ హౌస్ ప్రొసీడింగ్స్ గురించి తన అభిప్రాయము, తనకు వున్న బాధ, కంప్లైయింట్

చెప్పవలసిన అవసరము వున్నప్పుడు ఎక్కడ చెప్పాలి ? రేడియో అనగానే జైపాల రెడ్డిగారు అందరూలేవాలి అని చెప్పేధోరణి ఆక్షేపణకరమైన విషయము.

ప్రతిపక్ష సభ్యులు :—నో,నో,నో.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—దీనిని మేము కూడ సహించము. ఆల్ ఇండియా రేడియో మాది మాత్రము కాదు. గౌరవసభ్యులు చెప్పేది వినాలి.

(Interruptions)

Mr.Deputy Speaker :—I am not allowing anybody. Please sit down. Nothing will go on record.

I would like to tell the Hon'ble Members here, let it be Mr. Jaipal Reddy or others, when I have permitted Mr. Venkat Rao to speak, I can not allow others before I hear him. Definitely you will also be given an opportunity, whether you represent All India Radio or not but it is not proper for anybody to interrupt a member when he is speaking and that too without my permission.

(Interruptions)

(Many members rose from Opposition and Treasury Benbhes)

I am not allowing please. You cannot stop, when I have allowed a member to speak.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :—యాస్పెర్షన్స్ కాస్ట్ చేయడం మంచిది కాదు. ఆల్ ఇండియా రేడియో ఒక్క ప్రభుత్వానికి సంబంధించినదికాదు. అందరికి సంబంధించినది.

Mr. Deputy Speaker:—It is not against you or against anythingelse. That is his personal experience. It is not against you.

Sri S. Jaipal Reddy—Sir, the Chief Minister has been good enough to refer to my gesticulations.

(Interruptions).

No, I am on my legs . . .

నేను సభ్యులను ఇంటర్వీన్ కావాలని చెప్పినప్పుడు వారు చూశారు కాని
10-20 a. m. కూర్చోండి అని చెప్పినప్పుడు వాటినీ వారు గుర్తు పెట్టుకోలేదు. అధ్యక్షా, వెంకటరావుగారు ఏ. ఐ. ఆర్. డిపార్టు గురించి చెప్పారు. ఈ ప్రభుత్వం ఏ విషయంలో జోక్యం కల్గించుకోవాలో వాటికి సంబంధించిన ప్రశ్నలు వేయ వచ్చునని తమరు ఉదారంగా చెప్పారు. ఏ న్యూస్ పేపరు కానీ ఏ. ఐ. ఆర్. కానీ కలరబుల్ డిపార్టు చేస్తే మనం ప్రివిలేజ్ మోషన్ తీసుకురావచ్చు. అదేది లేకుండా వారు ఏ. ఐ. ఆర్. మీద ఇక్కడ ఎలిగేషన్స్ చేయడం మంచిదా ? ఆ పాయింట్ మీద నేను ఇంటర్వీన్ అయినాను. అప్పుడు చాలా మంది రూలింగ్ పార్టీ సభ్యులు లేచారు. లేచినప్పుడు we have to respond to that

We are here to lend Co-operation. I would like to make it clear that it will be responsive co-operation but not conventional co-operation. We will respond in the measure what we get the response of the Government.

Dr. M. Channa Reddy :—Mr. Speaker, I have some observations to make Honourable Sri Jaipal Reddy talks about the responsive co-operation. What I said was when one Member, Sri Venkata Rao is on his legs and making some statement, if it is irrelevent I am prepared and the House is prepared to submit to your discretion. Before just hearing the word 'radio' people got up like shock. It really shocks all of us. What I want is let the whole thing be heard whether it is grievances or not because I have not atleast fully understood what he said . What I surmise is that it is not properly reported. That is certainly the business of the House. Whatever it is, we will leavel it to the Presiding Officer and the Speaker. What I really wanted was let the Member get a full opporutnity to express himself. I don't want anything beyond that.

(శ్రీ) గౌతు లచ్చన్న :—పి.ఐ.అర్. పతుపాత వైఖరి అని అటువైపు ఫ్యులు అన్నప్పుడు జైపాల్‌రెడ్డిగారు నోటీసు ఇవ్వవలసివుంది అని చెప్పటానికి లేచినప్పుడు అటువైపు సభ్యులు లేచారు.....

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—నోటీసు లేకుండా శోభనాద్రీశ్వరరావుగారు లేచారు. నోటీసు లేకుండా మిగిలినవారు లేచారు.

That is why, I have allowed him to speak.

(శ్రీ) గౌతు లచ్చన్న :— పతుపాత వైఖరి అన్నప్పుడు నోటీసు ఇచ్చి మాట్లాడాలి అని తమరికి చెప్పడానికే వీరు లేచారు.....

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—వారు లేచి లేవండి అని మిగిలిన వారిని లేవమనడం నేను ఆక్షేపించాను. వారు చెప్పేది వినవీయండి, మాకు వివాలవి వుంది.

(శ్రీ) గౌతు లచ్చన్న :—వారు మాట్లాడటానికి పర్మిషన్ తీసుకున్నారా అని అడగటం తప్పా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—అన్ని మాటలూ అందరూ ఆడుగుతూనే వున్నారు. వారు చెప్పింది విన్న తరువాత అడగవచ్చు కదా.

(శ్రీ) గౌతు లచ్చన్న :—మీ పర్మిషన్ తీసుకున్నారా అని అడగడానికి లేచాడు.

Mr. Deputy Speaker :—How can it be possible..ఒక సభ్యుడు వా పర్మిషన్ తీసుకుని మాట్లాడుతున్నప్పుడు let us not disturb them. If it is objectionable language or if it is a matter which is not permissible, I will definitely disollow it.

(శ్రీ) గౌతు లచ్చన్న :—ఈ సమస్య మీద నోటీసు ఇచ్చారా అని అడగడానికి వారు లేచారు.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఒకసారి ముఖ్యమంత్రిగారు ఇక్కడలేని సందర్భంలో వారిని రిఫర్ చేసి మాట్లాడుతున్నప్పుడు ఇక్కడలేని వ్యక్తి గురించి మాట్లాడటానికి వీలులేదని, ఆక్షేపణచేసి, గలభా చేసిన సభ్యులు ఇప్పుడు ఈ రాష్ట్రానికి సంబంధించని సంస్థ గురించి పక్షపాత వైఖరి అని ఆరోపణ చేస్తున్నాడు మేము అడ్డు పడటంలో తప్పేమిటి ? ఆలా మాట్లాడటానికి వీలులేదని గలభా చేసిన సభ్యులే ఇప్పుడు మాట్లాడుతున్నాడు మేము అడ్డు పడవలసిన అవసరం ఏర్పడింది, దానిని ముఖ్యమంత్రిగారు గమనించాలని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker:—Now, let me make it very clear that as you are aware we do not have Zero hour and as a matter of fact, have not been allowing anything to be raised immediately after question houre, let it be either Sri S. Jaipal Reddy or Sri P. Venkat Rao. But I thought it proper to give him an opportunity, so that if it is a matter of urgent nature, we can inform the Government. So, keeping that in view I thought of allowing and accordingly, I allowed Mr. Venkat Rao. thinking that there is nothing wrong in allowing him. Similarly we have allowed so many times, in the House as well as in the Council. We have allowed also members to have some comment regarding the information and working of All India Radio and Press also. There is nothing new here and as far as the Assembly is concerned, when I have permitted a member, there is nothing wrong if he says anything objectionable. But, certainly, the Speaker is hereto expunge, to take action, to disallow. or to dishonour what I want. But atleast here, you haue not allowed a member to say about the All India Radio. You have not allowed him to say a word about it. I am very sorry, we have to learn....Even yesterday also, I had to observe these things. Let us maintain the decorum of this House and we have good traditions of the Andhra Pradesh Legislative Assembly and am happy and fortunate that you have been all along giving me all co-operation, atleast on the days when I was sitting here as a Speaker.

So, I request you all to co-operative with me, to bear with me and also being the last day, when you want to get something to the notice of the Speaker, let us allow 5 to 10 minutes, which I thought I can give. Equally I have given everybody an opportunity. But let us not also have any objectionable things. You can express the same words and express your feelings in some other language.

10.30 a.m.

(శ్రీ) గౌతు లచ్చన్న:—గౌరవనీయ వెంకటరావుగారిని మాట్లాడనివ్వకుండా జయపాల్ రెడ్డిగారుగాని మరొకరుగాని ఆటంకపరుస్తున్నారనే భావం తమకు

వక్తపరిచారు. అది సరి కాదు. ఇది మీకు నోటీసు యిచ్చి పర్మిషను తీసుకోవాలా లేదా అని అడగడానికి జయపాల్ రెడ్డిగారు లేచారు. లేచిన సందర్భములో గాలాభా పుట్టింది.

Mr. Deputy Speaker:—As I have allowed others, I have also allowed Mr. Venkata Rao to speak.

(శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :—పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. మేము రేజ్ చేసినదానికి సమాధానం లేకుండా పోయింది.

(శ్రీ సి హెచ్. శ్యామల రావు :—మేము చెప్పదలుచుకున్న దేమిటో సభ్యులకు తెలియదు. (శ్రీ రామమూర్తిగారు లేచి యిక్కడ లేనటువంటి ఆల్ యిండియా రేడియోగురించి ప్రస్తావన తేవటం పొరపాటు అంటున్నారు. ఆ రోజు ప్రధానమంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి మధ్యన జరిగిన లేఖల గురించి, యిక్కడ లేనటువంటివారి గురించి ప్రస్తావన తెచ్చారు. ఈనాడు ఆల్ ఇండియా రేడియో గురించి నాలుగు నిమిషాలు చెబుతామంటే అంత ఆగ్రహ పడవలసిన అవసరం ఎందుకు వచ్చింది, ఈ నాడు ఆల్ యిండియా రేడియో జనతా పార్టీ గుత్తాధిపత్య సంస్థ అయింది. కేవలం అభూతకల్పనలు చేస్తున్నది.

(Interruptions)

Mr. Deputy Speaker:—This will not go on record.

(Interruptions)

Sri S. Jaipal Reddy :—Point of order, Sir.

Mr. Deputy Speaker : —There is no comment made against anybody. Nothing has happend. You can raise a point of order when some thing has happened.

(Interruptions)

Sri P. Ganga Reddy: —When the Speakers has already given a ruling nobody can raise the matter again.

Sir S. Jaipal Reddy:—Point of Order, Sir My point of order is you were good enough to allow the questions to be raised in regard to matters about which the motions have been tabled about A.I.R. Now, no question was put, no motion was tabled so far. So, no comment on A.I.R. can be made. This is my point of order.

Mr. Deputy. Speaker:—There is no point of order.

(శ్రీ పి. వెంకటరావు:—ఈ సభలో జరుగుతున్న చానిగురించి, రాష్ట్ర అవసరాల విషయము గురించి ఆల్ యిండియా రేడియో ప్రజల దృష్టికి తీసుకు రాకపోగా దేశ సమైక్యతకు, సమగ్రతకు భంగకరమైనటువంటి విషయాలలో కలగజేసుకొని యీ హౌస్ యొక్క రాష్ట్ర ప్రజల యొక్క గౌరవాన్ని పోగొట్టే విధంగా ప్రవర్తిస్తూ పక్షపాతంగా ఈ ప్రభుత్వం మీద ఒక రకమైన దాడి చేస్తూ యీ సభలో జరుగుతున్న విషయాలను పక్కదోవ పట్టించే విధంగా చిత్రీకరణ చేస్తున్నారు.

(యింటరప్షన్స్)

Mr. Deputy Speaker:—If there is any objectionable thing, I will disallow.

(శ్రీ పి. వెంకటరావు :—రాష్ట్రానికి ముఖ్యమైనటువంటి విషయాలలో ఆల్ ఇండియా రేడియోలో ప్రముఖమైనటువంటి శీర్షికలలో వార్తలు వీ పోకుండా అనవసరమైన విషయాలలో కతలు, కార్పణ్యాలు వెంచే విషయాలలో శీర్షికలు యిచ్చుకుంటూ ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధిని కుంటుపడేట్లు చేయడానికి, యీ రాష్ట్రములోని ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టడానికి చేస్తున్నారు.

Mr. Deputy Speaker :—I will go into the matter and I will if necessary, write to All India Radio.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, తమరి అనుమతితో ఒకటి మనవి చేస్తాను. ఇక్కడ ఆల్ ఇండియా రేడియోకు సంబంధించి గాని పబ్లిక్ ప్రచార సాధనాలకు సంబంధించిగాని అభిప్రాయాలు చెప్పే సంపూర్ణ స్వాతంత్ర్యం మాకు వుంది. తమరి అనుమతితో చెప్పవచ్చు. కాని యివాళ ప్రత్యేకించి 329 తప్ప వేరే అవకాశం లేనప్పుడు ఆఖరు రోజు కావడంవల్ల, తమరు అనుమతించినప్పుడు ఏదైనా చర్చనీయాంశం కాకూడదని అంశంపైన తమ దృష్టికి తెచ్చి మంత్రుల వాంమీ పొంది వెళ్ళిపోవడానికి అవకాశం వున్న విషయం అయితే బాగుంటుంది. కాని ఇలాంటి చర్చనీయాంశం, అభిప్రాయ భేధాలకు అస్కారం వుండే అంశం, రాజకీయ అభిప్రాయభేధాలు ఇక్కడ తేల్చుకునే వద్ధతిలో గాకుండా మిగతా విషయాలు చెప్పకుంటే అభ్యంతరం లేదు. కాని ఆల్ ఇండియా రేడియో గురించి తమరు అనుమతి ఇస్తే చెప్పడానికి వెంకటరావుగారికి వంపూర్ణ స్వేచ్ఛ వుంది. వారు చెప్పేటప్పుడు ఏ పక్షము అయినా అడ్డుకోవడం అక్రమం. అయితే తమరు అనుమతి స్తే మిగతా పార్టీల వారికి కూడా యీ చర్చలో పాల్గొనే అవకాశం వుండాలి. తమరు అనుమతిస్తే సంతోషపడతాము. లేకపోతే ఆ విషయం ప్రస్తక్తి రాకుండా నిలిపివేయడం మంచిది.

Mr. Deputy Speaker :—I am very sorry. We are not having any Zero hour. I do not want any further discussion on this.

(శ్రీమతి మల్లు స్వరాజ్యం :—అధ్యక్షా, ఈనాడు అసెంబ్లీ ఆఖరు రోజు. మంత్రులు ఎమేమి వాగ్దానాలు యిస్తారో, ఏమి సమస్యలు పరిష్కారం చేస్తారో వింతామని ప్రేక్షకులు, అనేకమంది రిప్రజంటేటివ్స్ వచ్చి వున్నారు. అసాధారణ పరిస్థితి వచ్చినట్లు ఆఖరు రోజున ఎవరిని గ్యాలరీలోకి రానివ్వకుండా సమావేశాలు ముగించడం మంచిదికాదు. ప్రశాంతంగా వున్నప్పుడు అప్రశాంత పరిస్థితులను సృష్టించుకోవడం మంచిదికాదు. అందుకని పర్మిషను ఇచ్చి వారి గ్యాలరీస్‌లో కూర్చునే అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—నేను 329 క్రింద నోటీసు ఇచ్చివున్నాను. అవకాశం లేదు. కాబట్టి జీరో అవర్‌గా భావించి రేజ్ చేయడానికి అవకాశం ఇవ్వాలి.

శ్రీమతి మల్లు స్వరాజం :—అధ్యక్షా, నేను ఆడిగిన విషయం ఏమి చేశారు.

మిస్టరు డిప్యూటి స్పీకరు :— గత రెండు దినాల చరిత్ర వల్ల we wanted to be a bit careful.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :—ఎం. ఎల్. ఏలు సంతకం చేస్తేనే వారు వస్తారు గదా.

Mr. Deputy Speaker:—If you want, you can get your visitors.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇటీవల సంభవించిన వరదల దృష్ట్యా ప్రభుత్వం రిలీఫ్ మెజర్సు అమలు చేయడం జరిగింది. రెండురోజులు తరువాత మేము తీసుకున్న మెజర్సు ఫైనలైజ్ చేసి తెలియపరుస్తామని ముఖ్యమంత్రిగారుఅన్నారు. 10-40 a.m ఇప్పుడు రెవిన్యూ మంత్రిగారు నోటి మాటలలో చెప్పిన ఆ జి. ఒ. లలో బక్కటి కూడా మాదగ్గర లేదు. ఇప్పుడు అసెంబ్లీ అయిపోతున్నది. కాబట్టి ఈ సందర్భంలో ఇచ్చిన జి. ఒలు మొత్తం అన్నీ ఒక వారం రోజులలోగా సభ్యులందరి ఇళ్ళకు పంపించి ఏ రకమైన చర్యలు తీసుకున్నారో అవన్నీ పూర్తిగా తెలియపరిచే అవకాశం అయినా మంత్రిగారు ఇస్తారా ?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—ఫ్లడ్సు విషయంలో ఇచ్చినటువంటి జి. ఒలన్నీ సభాముఖంగా చెప్పాను. తిరిగి ఆ జి. ఒలు కావాలంటే ఇవ్వడానికి ఆక్షేపణ లేదు.

Sri P. Govardhana Reddy (Mungode) :—Under 329, I have given a motion about the atrocities and gundaism committed by the C.P.M. workers at Suryapet. That was not taken up, Sir.

Mr. Deputy Speaker :—I have received that motion and I referted it to the Chief Minister for taking action.

(Interruption)

శ్రీ పి. గోవర్ధన రెడ్డి:—నా తరువాత ఇచ్చిన వారివి వచ్చాయి కాని నాది రాలేదు. ఇది చాలా సీరియస్ మాటరు.

(మార్క్సిస్టు సభ్యులు లేచిరి)

మిస్టరు డిప్యూటీ స్పీకరు :—మీరు సీనియర్ సభ్యులు ఇట్లాగ లేచి ఎవరికి వారు మాట్లాడితే ఎలాగ.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఆదిలాబాద్ పట్టణంలో నిన్నరాత్రి 9—15 నిమిషములకు ఒక దుర్ఘటన జరిగింది. దాని గురించి సభా ముఖంగా హోం మంత్రిగారి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. ఆదిలాబాదు పట్టణంలో పోలీసుల యొక్క అయుర్ధతవల్ల, వారి అలసత్వం వల్ల ఆ దుర్ఘటన జరిగింది. నిన్న రాత్రి 9—15 నిమిషములకు ఒక వ్యక్తిని చాకుతో, మారణాయుధాలతో పొడవడం జరిగింది.

Mr. Deputy Speaker :—Kindly pass on all the details to the Chief Minister.

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, తమ ద్వారా లేబరు మినిస్టరుగారికి, ముఖ్యమంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. వర్కు ఛార్జ్‌డు ఎంప్లాయీస్ నిన్నటి నుంచి స్ట్రయికు, చెకిటి గులు జరుపుతున్నారు. వారి కోరికలు అంగీకరిస్తాము, అమలు జరుపుతాము అని ఇక్కడ హామీలు ఇస్తున్నారు. అక్కడ వారితో సంప్రదించి పెకిటింగులు, ఆందోళనలు లేకుండా సంతృప్తికరమైన హామీ ఇస్తే సరిపోతుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు, లేబరు మినిస్టరు గారు వారిని పిలిపించి ఆ విధంగా చేస్తే బాగుంటుంది. ఆ విధంగా చేస్తామని హామీ ఇవ్వాలి. గోవర్ధనరెడ్డిగారు కమిటీకి ఒప్పుకుంటామని అన్నప్పుడు మీ పని తేలిక అయింది. కాంట్రవర్సీ లేదు. వారు చెప్పిన సూచనను అంగీకరించి ఒక కమిటిని వేయండి.

(శ్రీ) జి. వెంకటస్వామి :—వర్కు ఛార్జ్‌డు ఎంప్లాయీస్ గురించి నా డిమాండుకు చెప్పిన రిప్లయిలో చెప్పాను. నేను తప్పకుండా వారిని పిలిపించి నెగోసియేషన్సు చేస్తాను.

(శ్రీ) బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—అధ్యక్షా, బస్సు రూట్సు నిర్ణయం అయినాయి. 25వ తేదీన ప్రతి బస్సు డిపోలో ఏఏ రూట్సుకు దరఖాస్తులు తీసుకోవాలో పెట్టారు. 26 వ తేదీ దానికి ఆఖరు రోజు అన్నారు. కాబట్టి చాలా మంది వాటికి అప్లికేషనులు పెట్టుకోలేక పోయారు. ఒకే ఒక్క రోజు టైము ఇచ్చారు. కాబట్టి ఆటైము పొడిగించాలని మనవి చేస్తున్నాను.

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :—మంచిది. పొడిగిస్తాము.

(శ్రీ) కె. గోవింద రావు :—విశాఖపట్టణం జిల్లాలో సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలలో ఉన్నటువంటి ముఖ్య విషయాన్ని రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను, డిశంబరు వరకు కిస్తు వసూలుకు టైము ఉంది. పంట వచ్చిన తరువాత, చెరకు ఆడిన తరువాత, బెల్లం చేసిన తరువాత కిస్తులు చెల్లించడానికి అవకాశం ఉంది. కాని ఇప్పుడు బాగా దెబ్బతిన్నటువంటి ప్రాంతాలలో కూడా కిస్తులు వసూలు చేయడానికి ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చినట్లు తెలుస్తున్నది. రెవిన్యూ అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. జప్తులు చేస్తామని అంటున్నారు. కాబట్టి రెవిన్యూ మంత్రిగారు వాటిని ఆపుదలచేసి పంట వచ్చే వరకు, బాలుగు డబ్బులు చేతికి వచ్చేవరకు టైము ఇప్పించాలని, రెవిన్యూమంత్రి గారు దీనిమీద స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎన్. జనార్ధన రెడ్డి :—అది ఈ సంవత్సరానిది అయితే కిస్తి టైములో కలెక్టు చేయమని ఆదేశాలు ఇస్తాము.

(శ్రీ) కె. గోవింద రావు:—ఎరియర్సు ఉంటే వసూలు చేయమని అంటారు. ఇప్పుడు రైతుల దగ్గర డబ్బులు లేవు. డబ్బులు లేకుండా వసూలు చేయమంటే ఎలాగ

(శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :– ఎరియర్సు కూడా వసూలు చేయవద్దు అంటే ఎలాగ ? అయినా నేను దానిని సింపథిటిక్ గా కన్సిడరు చేస్తాను.

(శ్రీ పి. నవ్యానినాయుడు (ఎలమంచిలి) :—అధ్యక్షా, నిన్న మునకాడ గ్రామంలో కొట్లాట జరిగింది ఒక మనిషిని చంపివేసారు, ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయని ఫోనులో మెసేజి వచ్చి ది. ఇది పట్టపగలు జరిగింది. దానిమీద ఎంక్వయిరి చేయించాలని కోరుతున్నాను.

(శ్రీ పూల సుబ్బయ్య :—నేను టుబాకో గ్రోయర్సు గురించి నిన్న ఒక మోషను ఇచ్చాను. ఇప్పుడు లక్షమంది రైతులు పొగాకు అమ్ముడానికి నా నా అవస్థలు పడుతున్నారు. ఇది చాలా ముఖ్యమైన సమస్య. అనంతపూర్, కర్నూలు, కడప, మహబూబ్‌నగర్, గుంటూరు, ప్రకాశం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, నల్గొండ, కరీంనగర్, వరంగల్ –ఇలాగ చాలా జిల్లాలలో ఈ పొగాకు అమ్ముడు కాక రైతులు నా నా అవస్థలు పడుతున్నారు. అయినా ప్రభుత్వానికి దయ రాలేదు. వారి ఆర్థిక పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. అక్కడ కొనుగోలు జరగడంలేదు. ఆఖరికి కలెక్టర్ల ఎదుట, సబ్ కలెక్టర్ల ఎదుట, తహశీల్దార్ల ఎదుట, ధర్నా చేసి అరెస్టు అయితే తప్ప ఈ ప్రభుత్వం కదలే పరిస్థితి లో లేదనే అభిప్రాయానికి ఆ రైతులు వచ్చారు.

Mr. Deputy Speaker :—I am sorry. The Agriculture Minister is not here to answer.

Messages from the Council 10-50 a.m.

(1) re: Transmission oft he copy of the A.P. Municipalities (Fourth Amendment) Bill, 1978.

Mr Deputy Speaker :—I have received a message from the Acting Chairman, A.P. Legistative Council which is as follows:—

"In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978 (L. A. Bill No. 23 of 1978) as passed and agreed to by the Legislative Council on 27th September, 1978 without any amendment and signed by me."

(2) re: Transmission of the copy of the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1978.

Mr. Deputy Speaker:—There is another message received from the Acting Chairman, A.P. Legislative Council, which reads as follows :—

"In accordance with Rule 145 (5) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1978 (L.A. Bill No. 32 of 1978, which was passed by the Andhra Pradesh

Legislative Assembly on its sitting held on 28th September, 1978 and transmitted to Legislative Council for its recommendation, duly signed by me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bills'.

ANNOUNCEMENT

re : Constitution of Committees—

(1) Petitions Committees :

Mr. Deputy Speaker :—Under Rule 274 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assrmbly, I am to nominate the following to the Petitions Committees :

1. Deputy Speaker ... Chairman
2. Sri S. Sambayya
3. Sri B. Seshasayana Reddy
4. Sri Mutham Reddy
5. Sri N. S. N. Reddy
6. Sri Vadde Ranga Rao
7. Sri Vasireddi Rama Rao
8. Sri Chapala Yerraiah

(2) Privileges Committee :

Mr. Deputy Speaker :—Under Rule 256 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I am to nominate the following to the Committee on Privileges :

1. Deputy Speaker ... Chairman
2. Sri Ch. Narapa Reddy
3. Srl K. Bapiraju
4. Sri K. Narasimha Reddy
5. Sri K. Chandrababu Naidu
6. Sri M. Narayana Rao
7. Sri A. Kishan Das
8. Sri Narsimhulu
9. Sri P. Shiva Reddy
10. Sri K. Govinda Rao
11. Smt. M. Swarjyam
12. Sri D. K. Satyana Reddy
13. Sri Chenchu Laxmayya
14. Sri C. Janga Reddy
15. Sri V. Sanyasi Naidu

(3) Subordinate Legislation Committee:

Mr. Deputy Speaker :—Under Rule 261 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly

I am to nominate the following to the Committee on Subordinate Legislation :

1. Sri Nalabati Suryaprakaoa Rao ... Chairman
2. Sri D. Venkata Reddy
3. Sri S. Lakshma Reddy
4. Sri Gogineni Nageswara Rao
5 Sri D. Venkat Rao
6. Smt. M.N. Vijayalakshmi Devi
7. S.i Siddayya
8. Sri Srinivasa Rao
9. Sri J. Chandramouli
10. Sri N. P. Venkateswara Chowdary
11. Sri Ch. Kasayya
12. Sri K. V. Krishna Reddy

(4) Assurances Committee:

Mr. Deputy Speaker :—Under Rule 267 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I am to nominate the following to the Assurances Committee :

1. Sri Shiv Rao Shetkar, ... Chairman
2. K. V. Ch. Mohan Rao
3. P. Sambasiva Raju
4. K. Veera Reddy
5. Ch. Mallikarjuna Rao
6. Sri M. Srinivasa Rao
7. Sri Pellakuri Ramachandra Reddy
8. Y. S. Rajasekhar Reddy
9. Sri Poola Subbaiah
10. Sri A. Venkateswarlu
11. Sri K. B. Siddayya
12. Sri N. Narasimha Reddy

(5) Rules Committee :

Mr. Deputy Speaker : —Uuder Rule 270 of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I am to nominate the following to the Rules Committee :

1. Hon. Speaker .. Chairman
2. Hon. Deputy Speaker
3. Dr. M. Channa Reddy
4. Sri G. Rajaram
5. Sri P. Ganga Reddy
6. Sri I. Ramakrishna Raju
7. Sri N. Ganapathi Rao

8. Sri G. Pattabhiramaswamy
9. Sri R. Venkatrao
10. Sri P. Sundarayya
11. Sri G. Latchanna
12. Sri Ch. Parasurama Naidu
13. Sri S. Jaipal Reddy
14. Sri Bhattam Srirama Murthy
15. Sri Ch. Rajeswara Rao

(6) Backward Classes Welfare Committee:

Mr. Deputy Speaker :—Under Rule 277 of Rules Procedure and Conduct of Business of the Andhra Pradesh Legislative Assembly, I am to nominate the following to the Committee on Welfare of Backward Classes:

1. Sri A. Rajaram .. Chairman
2. Sri Narayana Appal Naidu
3. Sri J. Venkateswar Rao
4. Sri B. R. Doraiswamy Naidu
5. Sri T. Balagoud
6. Sri S. Palakonda Rayudu
7. Sri. Poola Subbaiah
8. Sri M. Jagannadham
9. Sri B. Narayanaswamy

(7) Scheduled Castes Welfare Committee:

Mr. Deputy Speaker :—Under Rule 273 of Rules of Procedure and Cunduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I am to nominate the following to the Committee on Welfare of Scheduled Castes :

1. Sri A. Rathnam .. Chairman
2. Sri D. Narsaiah
3. Sri M. Eranna
4. P. Prakasa Rao
5. B. Sammaiah
6. Sri Murthi Adayya
7. Sri Koratala Satyanrayana
8. Sri Hindi Narappa
9. Sri B. Armugum

(8) Scheduled Tribes Welfare Committee:

Mr. Deputy Speaker: —Under Rule 275 of Rules of procedure and Conduct of Business in the Andhra Pradesh Ligislative Assembly, I am to nominate the following to the Committee on Welfare of Scheduled Tribes:

1. Sri P. Jangan Naik .. Chairman
2. Sri D. Kondal Rao
3. Smt. B. Sarojini Devi
4. Sri Aambajai
5. Sri S. Vijayarama Raju
6. Sri N. Venkatasubbaiah
7. Sri G. Appala Naidu
8. Sri P. P. Janardhana Reddy
9. Sri Ramachandraiah

(9) Library Committee:

Mr. Deputy Speaker: —Under Rule 281 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assmbly, I am to nominate the following to the Library Committee:

1. Sri G. Ramachandraraju .. Chairman
2. Sri B. Ramasubba Reddy
3. Sri K. V. Pathi
4. Sri Gurunatha Reddy
5. Sri A. Lakshminarayana
6. Sri Sivaramama Krishna Rao
7. Sri B. Suryanarayana

Mr. Deputy Speaker: —Now, I will take up matters under Rule 329.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :—కమిటీలలో మా పోటిపారము ఎందుకూ పనికిరామనా. ఇక్కడ లేడీస్ 9 మంది ఉన్నారు. వాళు ఏమీ అక్కరలేదు గాని లేడీస్ వి కమిటీలలో ఎక్కువగా వేయలేదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ;—చాల మందిని తీసుకోవడం జరిగింది.

Matters Under Rule 329
re: Murder of Sri Chinna at Kothagudem.

శ్రీ పి. వెంక. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—అధ్యక్షా. ప్రజావాయకుడు, కార్మిక నాయకుడు, పేద ప్రజలకోరకు, బలహీన వర్గాల గురించి పని చేస్తున్న కొత్తగూడెంలో రుద్రంపూర్ ఐ.స్టీ.కి చెందిన కమ్యూనిస్టు కార్యకర్త అయిన చిన్నని ఈ నెల 12-9-78 వ తేదీ సాయంత్రం మార్క్సిస్టు పార్టీలో ఉన్నవారు అదే పేటుతో దౌర్జన్యవాదులు బర్ల జీవరత్నం, విజయకుమార్, ఎర్ర మల్లయ్య, పోతుమడి సుబ్బారావు, మహమ్మదు అనేవారు పిరికిముగా హత్య చేసినారు. అంతేగాక సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ కార్యకర్తల పైన కమ్యూనిస్టు కార్యకర్తలపైన దాడి చేయడానికి పురికొల్పుతున్నారు. ఈ మధ్యనే కొత్తగూడెంలో నిరసనగా ఈ హత్యను ఖండిస్తూ వేలాదిమంది పెద్దపెద్ద ప్రదర్శనలు చేశారు. కార్యాలాలు బందు చేయడం జరిగింది. ఇందులో పోలీసు నకాలంలో చర్య తీసుకున్నట్లయితే ఈ హత్య జరిగేది కాదు. పోలీసులయొక్క నిర్లక్ష్యం వలన ఈ హత్య జరిగింది. కావున ఈ యొక్క సి.బి.సి.ఐ.డి ఇవ్వాలి. ఈహత్య చేసిన గుండాలపైన కఠినమైన చర్య తీసుకోవాలి అని విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రిగారికి తెలుపుతూ ఉన్నాము.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—12-9-78 సాయంత్రం 6-30 గంటల ప్రాంతంలో బళ్ళ జీవరత్నం మరో 16 మంది సి.పి.ఎం.కు చెందినవారు భాస్కర రావు కుమారుడు అయిన ఒడేల్ అనే కుమారు అని పిలవబడే ఏలువని చిన్ని ట్రేడ్ యూనియన్ తగాదాల మూలంగా రుద్రపూర్ మార్కెట్ సమీపంలో పొడిచి చంపివేశారు. చిన్ని భారత కమ్యూనిస్టు పార్టీలో యాక్టివ్ వర్కరు. ఆయన రుద్రంపూరు ఏవ ఇన్ క్లూన్‌లో బొగ్గు నించే పని చేసేవారు. కొత్తగూడెం (2) టౌన్ పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 148, 302, 149 సెక్షన్ల క్రింద 181/78 నేరముగా కేసు నమోదు చేయబడింది. 14-9-1978వ తేదీన 18 మంది నిందితులను అరెస్టుచేసి జుడిషియల్ కస్టడీకి పంపించారు. మిగిలిన 4 నిందితులు పరారీలో ఉన్నారు. అదే రోజు హత్య జరిగిన తరువాత రుద్రంపూరులోని సి.పి.ఐ.కి చెందిన బొమ్మకంటి నరహరి బండేల నర్సయ్య అనే వ్యక్తులు ప్రతీకార చర్యగా పై హత్యకేసులో నిందితులు అయిన శ్రీరాములు, తండ్రి అయిన ఏల్లా మల్లయ్య ఇంటిలో అక్రమంగా ప్రవేశించి ఆయనను పొడిచారు. ఇది కొత్తగూడెం రెండవ టౌన్ పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 452, 302, సెక్షనుల క్రింద నం. 182/78 నేరముగా కేసు నమోదు చేయబడింది. ఇద్దరు నిందితులను అరెస్టుచేసి జుడిషియల్ కస్టడికి పంపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ. ట్రేడ్ యూనియన్ల తగాదాల కారణంగా రెండువర్గాల విషయంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడులో 107 సెక్షను క్రింద భద్రతా చర్యలు తీసుకోబడ్డాయి. చని పోయినవారు, హత్య నేరములో నిందితులుగా పేర్కొనబడిన వారు అందరు ఆ భద్రతా ప్రొసీజరులో రెస్పాండెంట్లుగా ఉన్నారు. వారు శాశ్వతిక బాండు ప్రాసి ఇచ్చారు. 12-9-78, 13-9-78 తేదీలలో రుద్రంపూరు, రామవరం మరి 7వ ఇన్‌క్లయిన్‌లో కార్మికులలో ఉద్రిక్త పరిస్థితి నెలకొని ఉన్నది. 13-9-78న కొత్తగూడెంలో అన్ని బొగ్గు గనుల కార్మికులు పనికి
11-00 a. m. పోవడం జరుగలేదు. చాలామంది సి. పి. ఐ. అభిమానులు స్మశానంవరకు ఊరేగింపు జరిపి అంత్యక్రియలలో పాల్గొన్నారు. బొగ్గు గనుల ప్రాంతంలో సకాలంలో సంచార గస్తీదళాలు ఏర్పాటుచేయడం ముఖ్యమైన స్థలాలలో పోలీసు దళాలు ఉంచడం, నిందితులను పట్టుకోవడంవల్ల ఆ తరువాత ఎట్టి సంఘటనలు జరగలేదు. బందోబస్తు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఈ విషయంలో మా ప్రజాశక్తిలో ఇది సి.పి.ఎమ్. పార్టీకి సంబంధించినది కాదు లోకల్ తగాదాలు అని వచ్చింది. మీరు విచారణ జరిపి తెలుసుకోవచ్చు.

re : Deterioration of Law and Order situation in Khammam Taluq.

Sri S. Jaipal Reddy :— On 17th of this month, 7 legislators belonging to Janatha Party including myself and other important office-bearers of Janatha party went to Khammam and visited number of villages. Soon after our visit, we tabled a motion and it came today Sir, in Khammam Town and villages, we are amazed to find that the law and order have totally failed. It is evident that as many as 25 murders have been committed in the last 6 months in Khammam taluk alone. I do not see that on those murders were on account of factionalism. Few of them were as a result of factionalism and the remaining were purely of criminal in nature. We had a 2 hour conference with the Collector. He also admitted that Khammam taluk particularly had witnessed in the last few months a murder wave not a crime wave. He also conceded that the forces at his disposal were not adequate. He, for example, pointed out that Khammam Town which has a population of nearly 1 lakh has only one police station. As we went to villages, the district police authorities found it necessary to send platoons of armed police along with us. When we went to villages, people received us not only with garlands but with defensive weapons. 100% of the people were having weapons in their hands because the conditions in those villages are dangerous, and terrible tension was prevailing in those villages. I have so far not seen such an area which was so terror striken where the people are holding their weapons. I would like to ask the Government as to why such conditions were created. People told us in the villages that the local police was partial and were committed to a particular section. They told us that the Superintendent of Police himself was openly committed to a particular section.

We did mention this to the District Collector. We visited the Hospital. You can understand the alarming dimentions of the crime problem in the Khammam taluk, when we are bringing to your kind notice that the district hospital authorities are not able to cope up with the situation. The number of those wounded and killed are in the increase. The people are not safe there. Whenever people go to participate in security proceedings, they were being killed. We have seen one such case at Nelakondapally. When one Shervayya went to participate in the proceedings, he was killed. We went to his home. We find that he was a poor man with a property of 1½ acres. All those persons who were killed belonged to B. C. and S. C. I do not say that people belonging to Janata Party were alone killed. It is quite posible that few others belonging to other parties were also killed. I would like to ask the Government as to why such a terrible situation was allowed to be created. Even Khammam town is not safe. Fire arms are openly being operated. The accused in one murder are committing

other murders. They are being released on bails. The police are not able to prevent these incidents. I would particularly like to bring to your notice that the Superintendent of Police of Khammam District had been in the district both as Addtional Superintendent of Police and Superintendent of Police for nearly 5 years. How is it that senior officer of his cadre is allowed to remain in a particular place for a long period ? What are the steps that this Government would like to take to instil security among the citizens of Khammam Taluk, Town and Khammam District ?

Dr. M. Channa Reddy : —Sir, in this case, for want of adequate time, the full report is not there. I got only a Wireless Message saying—"The Superintendent of Police, Khammam is submitting a detalied report through a Special Messenger to the Chief Secretary separately". This we got on 28th night. Till this morning, we did not get the comprehensive report of the Superintendent of Police. The Special Messenger is supposed to get. Therefore, I want to make it clear that the report I am having is not a comprehensive one.

Secondly, the Superintendent of Police is not there as Superintendent of Police continuously but in differrnt capacities. He is already under orders of transfer. Because, as a routine, after 3 years we will have to change an officer. He is already under the orders of transfer. The Report I am having with me is here and I will read that.

"According to the Superintendent of Police, Khammam, Sri Jaipal Reddy, MLA, and some other MLAs. visited three main villages of Bachodu, GoigollaPalli and Madhpuram and three hamlets viz., Gopaigudem. Bluvarigudem and Dammigudem, out of 163 main villages in Khammam taluk. Faction and group rivalries for supremacy are existing in 9 villages namely, Bachodu, Goiaollapalli, Berole Eluvarigudem, Gopaigudem, Mallipalli, Naikandgudem, Madapuram and Gudurpad. It is incorrect to say that the people in these villages are living in condition of terror. 5 riotings one hurt case, 19 cases of theft and damages of electric motors and oil engines, starters, one case of dacoity, one case of mischief by fire, 5 other thefts, twice cases of affray and two cases under other I.P.C. sections (miscellaneous) in all being 37 cases are reported in the above villages during the last five months in Khammam taluk. Police are freely registering investigating and charging cases as per law impartially against all accused. Police pickets have been patrolling and taking security action aginst extremists. It would appear that the position has been explained by the Collector to Sri Jaipal Reddy and the other members accompanying him on 17-9-1978 that with a view to strengthen the existing police establishment, the question of setting up of second town police station, Khammam is under active consideration.

(శ్రీ వి. కోదండరామేశ్వరరావు:— ముఖ్యమంత్రిగారు సమగ్రమైన వివేదిక ఇంకా అందలేదని చెప్పారు. అక్కడ పరిస్థితులు అందోళన పడవలసిన స్థితిలో లేవని, అక్కడి వారికి రక్షణ లేదనేటువంటి విధంగా భయపడవలసిన పరిస్థితి లేదని యస్ పి గారు తమ రిపోర్టులో తెలియపరిచారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మేము స్వయంగా చూశాము. అక్కడ బచ్చోడు గ్రామానికి వెళ్ళే మధ్య దారిలో బీరవోలు అనే గ్రామం ఇంకోటి ఉంది. ఏక్చువల్ గా వెల్ పన్ ఉన్నది బచ్చోడు గ్రామంలో. ఇంతకు ముందు జైపాల్ రెడ్డిగారు చెప్పినట్లుగా బీరవోలు గ్రామంలో కొంతమంది భూస్వాములు, వారి యొక్క గూండాలు దారమ్మట బస్సులలో వచ్చే వారిని లాగి కొట్టారు. అసలు కాలికి ఒక ఫ్రాక్చరు కాదు, ఒక కాలుకు రెండు ఫ్రాక్చరులు అయిపోయి వారు ఈ జీవితంలో కిరిగి మామూలుగా తిరుగుతారనే ఆశలేదు. ఇప్పుడు అక్కడ ఉన్న పరిస్థితి ఏమిటంటే అక్కడ ఉన్నటువంటి పోలీసు యంత్రాంగము ఈ దౌర్జన్యాలు చేస్తున్న వారిని చేయనీయకుండా చర్యలు తీసుకోవడంలో విఫలులైనారు. కేవలం రెండు వేలు వ్యవధిలో వాలుగు ఇన్సిడెంట్లు మాధాపురం అనే గ్రామంలో జరిగాయి. ముఖ్యమంత్రిగారు కేవలం యస్ పి రిపోర్టు మీద ఆధారపడకుండా ప్రత్యేకంగా ఒక ఇంటిలిజెన్సు అధికారిని అక్కడికి పంపించి అక్కడి పరిస్థితి చూడాలి. చిన్నచిన్న రైతులు, వెనుకబడిన తరగతుల వారు, హరిజనులు మేము అక్కడికి వెళ్ళినప్పుడు మొత్తమంతా కదలి వచ్చి వారి బాధలు గోడుగోడున చెప్పుకున్నారు. అక్కడ ఉన్న పోలీసులు-ఎమ్మిందారులు పోయినా యింకా భూస్వాములుగా కొనసాగుతున్న వ్యక్తులు, రాజకీయంగా ప్రాబల్యము గలవారు తమ ఆర్థిక శక్తి తగ్గిపోతుందనే అభిప్రాయముతో ఇది అంతా కూడా కావాలని చెప్పి చేస్తున్నారు. ఉదాహరణకు అక్కడ ఉన్నటువంటి భువనసుందర రెడ్డి అనే పెద్ద భూస్వామి తన గూండా అయినటువంటి ఉప్పల రామయ్య అనే ఆతనితో పెరిక అనే వెనుకబడిన కులానికి చెందిన శారిని చంపించాడు. మొత్తం వేదవారు అంతా వచ్చి మాకు చెప్పారు. ఈ రామయ్య ఇంతకు ముందు కూడా మర్డరు కేసులలో ఉన్నాడు. ఈ శారిని ఇప్పుడు చంపాడు. శారి తమ్ముడిని కూడా చంపుతానని త్రెటెన్ చేస్తున్నాడు. అక్కడి వారంతా వచ్చి చెప్పుకున్నారు. అక్కడి పోలీసు యంత్రాంగము అంతా విఫలమైంది. వెంటనే అక్కడ ఉన్న యస్ పి గారిని ట్రాన్స్‌ఫర్ చేయమని, దీర్ఘకాలంగా అక్కడ ఉన్న పోలీసువారి నందరినీ కూడా వేరే చోట్లకు ట్రాన్స్‌ఫర్ చేసి రిపోర్టులలో ఉన్న అన్ని విషయాల మీద విచారణ చేయించమని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అక్కడి వారు కంప్లయింట్సు కూడా ఇస్తున్నారు. వారి పంటలు కోసుకు పోతున్నారని, ఎలక్ట్రిక్ మోటార్లు దొంగిలించడం జరుగుతోందని, చిన్నచిన్న రైతులను టెర్రరైజ్ చేసి వారిని తమ పార్టీకి దాసోహమనే స్థితిలో తీసుకోవాలనే అభిప్రాయంతో ఉండి అక్కడ తీవ్రవాద చర్యలు జరుగుతున్నాయని వారు కంప్లయింట్సు ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడుతూ ఉంది. వీటికైన వెంటనే చర్యలు

తీసుకొని వేదవారికి, రైతులకు రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రికి మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో మొదటి నుంచి ఒక వర్గానికి పోలీసు మద్దతు ఉండడం వల్ల అత్యాచారాలు జరిపిన వారి పైన పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా వీటిని పెంచుతూ వచ్చారు. నరే ఏదో ప్రభుత్వం మారింది, ఇకముందైనా రక్షణ కలుగుతుండని వారు అనుకున్నారు. ఇప్పుడు జైపాల్ రెడ్డిగారు అక్కడ యస్.పి ని మార్చడం జరిగిందని చెప్పారు. ఆ విషయం నాకు తెలియదు, కాని పాత యస్.పి గారే ఉంటే రక్షణ సంగతి ఇంక చెప్పనక్కరలేదు. నాగేశ్వరరావు అనే వ్యక్తిని జనతా పార్టీ ఆఫీసు ముందు పొడిచారు. నేను ఈ విషయం హామీమ్ గారికి రిప్రజెంట్ చేశాను. నేను వారితో ఎన్నికలలో పోటీ చేసినా ఆయన నేను చెప్పగానే బైటకు వచ్చి పొడవబడిన వ్యక్తిని కూడా చూడడం జరిగింది. ఇప్పుడు గాయం మానిందనుకోండి. ఈ విధమైన అత్యాచారాలు అక్కడ జరుగుతూ ఉన్నప్పుడు పోలీసులు ఎలాంటి చర్య తీసుకోకపోవడం జరుగుతోంది. ఇప్పుడు అక్కడ ఉన్న ప్రమాదమేమంటే ఈ అత్యాచారాలు సాగిస్తున్న వ్యక్తులు కాంగ్రెస్ (ఐ) లో చేరారు. వారి రక్షణ కోసము చేరారో లేక చెన్నారెడ్డిగారి శక్తి వల్ల చేరారో నాకు తెలియదు. ఎవరయినా అత్యాచారాలు చేస్తే వారు పార్టివారని షీల్డు చేయకుండా ఉండాలని, అక్కడి ప్రజలకు రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ యస్. నరసింహారెడ్డి:— అధ్యక్షా, వీటికి ముఖ్యకారకులు భువనసుందరరెడ్డిగారు. వారు ముఖ్యమంత్రి గారికి బంధువట. ఆయన నాయకత్వంక్రింద ఇవి అన్నీ జరుగుతూ ఉన్నాయి. అక్కడ మల్లిఖార్జున్ అనే 13 సంవత్సరముల జనతా పార్టి కార్యకర్తను ఈ భువనసుందరరెడ్డి గారు చేతులు కాళ్లు నరికించాడు. ఆయన దొంగ లెక్కలు చూపించి అక్కడి భూములు తాను దక్కించుకొనే దానికి ప్రయత్నము చేస్తూ ఉంటే అక్కడ ఉన్న పల్లెజులు ప్రభుత్వానికి ఆ భూములు తీసుకొని తమకు ఇవ్వాలని ప్రయత్నం చేయడంవల్ల ఈయన అక్కడ ఉన్న కార్యకర్తలను హత్యలు చేయించడం జరిగింది. అక్కడ వున్న యమ్.పి గారు, యమ్.ఐ లు, సిఐలు అందరూ కూడా కాంగ్రెస్‌ను పార్టి వారి కార్యకర్తలుగా పని చేస్తున్నారు. ఈనాడు అక్కడి జనతా పార్టి కార్యకర్తలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. అక్కడ లా అండ్ ఆర్డరు అనేది లేకుండా పోయింది; ప్రజలకు రక్షణ లేదు.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :— ఇప్పుడు వచ్చిన యింటెరిమ్ రిపోర్టులో ఉండే యిన్‌సిడెంట్స్ వల్ల పరిస్థితులు బాగా ఉన్నవని నేను కూడ చెప్పడంలేదు. ఎంతో ఉద్రిక్తత ఉన్నదని గౌరవ సభ్యులు చెప్పేదానితో యిప్పుడున్న పరిస్థితులలో అంగీకరించడానికి నేను సిద్ధంగా లేను. ఎస్.పి ని నార్మల్ రొటీన్‌లో ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము. అంతేగాని మరేమి కాదని కూడ నేను స్పష్టం

చేస్తున్నాను. అక్కడ పరిస్థితులు యింకా తీవ్రంగా ఎట్లా ఉంటాయో క్రొత్త అధికారి పోయిన తరువాత ఈ పాయింట్ పైన తొందరగా జాగ్రత్తగా చూడమంటాము. అవసరం అయితే పై నుంచి కూడ విచారణ చేయించి ప్రజలకు తృప్తికరంగా ఉండేడట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి :—ఖమ్మం జిల్లాలో హత్యలు, ఆత్మ హత్యలుగా మార్చేటంత పోలీసులు ఉన్నారు.

Mr. Deputy Speaker :—I have also seen and visited those areas I have also informed the Home Minister. He has assured the House that he will go into all these matters.

re: Opening of Fire By a Land-Lord on Demonstrators at Chinametpalli Village, Karimnagar District.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, 14 సెప్టెంబరు 1978 వ తేదీరాత్రి 8-30 గంటలకు సి పి ఐ.ఎమ్ ఎల్. పార్టీవారు చిన్న మెట్టపల్లి లో ఒక సభ జరిపారు. జగన్మోహనరావు మద్దతుదారులు కొందరు ఆ సభను చెడగొట్టి ఆ ఊరిలోని ఉగ్రవాదుల ఆస్థులకు నష్టం కలుగజేశారు. సి.పి.ఐ.ఎమ్.ఎల్. కార్యకర్తలు అదేరాత్రి ఆ చుట్టుప్రక్కల వివిధ ఊళ్ళకుపోయి 600 మందిని ప్రోగు చేశారు. వారు కర్రలు, గొడ్డళ్లు, గునపాలు మొదలైన వాటితో 15వ తేదీ ఉదయం 8-30 గంటలకు జగన్మోహనరావు యింటికిపోయి వారి పరివారిగోడ చాటి లోపలకు వెళ్లారు. రాళ్ళు రువ్వగా జగన్మోహనరావుకు అతని పనివారికి గాయాలు తగిలాయి. ఆ తరువాత వారు పశువుల కొట్టానికి నిప్పు పెట్టారు. జగన్మోహనరావు తుపాకి పట్టుకొని వెళ్ళచిస్తువ్వటానికి వారు యింకా ఇంటి లోనికి వొచ్చుకొని వస్తువ్వారు. కాబట్టి ఆత్మరక్షణకు తన డబుల్ బారల్ తుపాకి పేల్చగా 12 మంది గాయపడ్డారు. ఈలోగా కోరట్ల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ తన బలగంతో అక్కడికి చేరుకొని జగన్మోహనరావును, అతని కుటుంబీకులను, అతని ఆస్థిపాస్తులను కాపాడారు. కోరట్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు జగన్మోహన రావు యిచ్చిన స్టేట్ మెంట్‌ను ఎండార్స్ చేసారు.. ఐ.పి.సి. 147, 148, 149, 452, 435, 395, 396, 436, 320, 427, 307 సెక్షన్స్ క్రింద నం. 166/78 నేరంగా కేసు రిజిస్టర్ అయింది. జగన్మోహనరావు తన యింటి మొదటి అంతస్థునుంచి తుపాకిని పేలుస్తున్నప్పుడు అతని మేనల్లుడైన సురేశ్‌రావును నిందితులు చూచారు. అందువల్ల 17-9-78 రాత్రి 8-30 గంటలకు జగన్మోహన రావు సోదరి, సురేశ్‌రావు తల్లి శాంతమ్మ బోరన్‌పల్లిలోని తన యింటిలో ఒంటరిగా ఉన్నారు. అప్పుడు కల్లూరి నారాయణరావు దాదాపు 800 మంది సి.పి.ఐ.ఎమ్.ఎల్. కార్యకర్తలతో మరి కొందరితో కలిసి ఆ యింటిపై దాడి జరిపారు. గాయపరుస్తామని ఆమెను భయపెట్టి ఇంటిలోని తలుపులను పగలగొట్టి సామాను బైటకు తీసుకువచ్చి నిప్పు పెట్టారు. ఆయిల్ యింజన్ హల్లర్ మోడ

నాశనం అయ్యాయి. అందువల్ల దాదాపు 25 వేల రూపాయలు నష్టం కలిగింది. ఇంతేగాక ఒక సూట్ కేసునుంచి 1000 రూపాయల రొక్కం, 1000 రూపాయలు విలువచేసే స్టీల్, యితడి పాత్రలు కూడ ఎత్తుకుపోయారు. ఈ విషయాలను పోలీసులకు తెలియచేయవద్దని శాంతమ్మను హెచ్చరించారు. అయినప్పటికీ అతి కష్టంమీద శాంతమ్మ కాలినడకతో జగిత్యాల పోలీసు స్టేషన్ చేరుకొని 19-9-78 మధ్యాహ్నం రెండు గంటలకు ఆ విషయమై ఫిర్యాదు చేసినది. కేసు 150/78 నేరంగా రిజిస్టర్ అయింది. జగిత్యాల పోలీసు స్టేషన్‌కు చెందిన ఆ నేరంలో 5 మంది, కోరట్ల పోలీసు స్టేషన్‌కు చెందిన 166/78 నేరం క్రింద 78 మంది అరెస్ట్ అయ్యారు. వారు జుడిషియల్ కస్టడీలో ఉంచబడ్డారు. మొత్తం మీద 12 మందికి తుపాకి గుండ్లవల్ల గాయాలు అయ్యాయి. వారిలో 11 మంది యిప్పటికి హాస్పిటల్‌నుంచి డిస్ చార్జి అయ్యారు. ఒకరు వరంగల్ ఎమ్.జి.ఎమ్. హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. అతనికి ప్రమాదం తప్పినట్లు తెలిసినది. చిన్న మెట్టపల్లి లో తగినంత పోలీసు బలగం ఉంచడం జరిగింది. పరారిలో ఉన్న మిగిలిన నిందితులను కూడ పట్టుకొనేందుకు చర్యలు తీసుకోబడ్డాయి. పరిస్థితి అదుపులో వున్నది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇప్పుడు మూడు ముఖ్యమైన విషయాలు దృష్టిలో ఉంచుకోవలసి వస్తుంది. 14వ తారీఖునాడు వారు జరుపుకొన్న మీటింగ్ మీద దౌర్జన్యం జరిపేటప్పుడు అక్కడ భూస్వామి చేశారు. తరువాత కొట్టాడు. ఆ సందర్భంలో పోలీసు వున్నది. పోలీసులుకూడ అందులో జోక్యం చేసుకోలేదు. తప్పు చేసిన భూస్వామి ఆ వర్గ మీద ఆయన కేసులుపెట్టి వారిని అరెస్ట్ చేయడం వెంటనే జరిగింది. ఆ రోజే జరిగినా కొంత పరిస్థితి బాగా ఉండేది. అది జరగక పోవడం మూలంగా తిరిగి 15వ తారీఖునాడు యిది జరిగింది. వారు చెప్పిన ప్రకారం నేను అర్థం చేసుకొన్నది—సబ్జక్ట్ టు దిక రెక్షన్-పోలీసు] ఉండగానే భూస్వామి కాల్పులు చేశాడు అని. భూస్వామి కాల్పులు చేసేంతవరకు పరిస్థితి ఎందుకు పోయింది? ఏమి చేస్తున్నట్లు? ఎక్కడైనా నేరం జరిగితే అప్పటికప్పుడు పక్షపాతం లేకుండా ఎవరు తప్పుచేస్తే వారిమీద యాక్షన్ తీసుకుంటే సమస్య యిట్లా పెరగదుగదా? ఒకరికి ఒక తీరు చట్టం, మరొకరికి మరొక తీరు చట్టం అవడంవల్ల వస్తున్న చిక్కు యిది. భవిష్యత్తులో ఎక్కడైనా సంఘటన జరిగితే పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా ఉండి జరిగిన దానిలో ఉన్న నేరస్థులవరకు ఆ కేసులు పరిమితం చేసి చర్య తీసుకోవడం, అట్లాగే ఎక్కడైనా ప్రమాదం అటువంటి, ఉద్రిక్తత ఉన్నప్పుడు పెరగ నీయకుండా వెనువెంటనే అవసరమైన విధంగా వారిని సమాధానపరచి, సంప్రదింపులు జరిపి, ప్రివెంటివ్ మెజర్స్‌గా యింకా ఏదైనా చర్య తీసుకొని అవడం అనేది అవసరం ఉంటుంది. ఆ చర్య తీసుకుంటారా?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ముఖ్యమంత్రిగారికి అక్కడనుంచివచ్చిన రిపోర్ట్ లోనే స్పష్టంగా వున్నది. ఇంకా కొన్ని గాప్స్ ఉన్నాయి. స్పష్టంగా కనపడింది ఏమంటే—ఉగ్రవాదులు కమ్యూనిస్టులే కాదు. ఉగ్రవాదులు భూస్వాములు కూడ. ఉగ్రవాదులు అయిన భూస్వాములు చేస్తున్న దుర్మార్గాల వల్ల ఉగ్రవాదులైన కమ్యూనిస్టులు దానికి సమాధానంగా దిగారు. 14 వ తారీఖు నాడు రాత్రి ఉగ్రవాది కమ్యూనిస్టు—సి. పి. ఐ. ఎమ్. ఎల్.—పార్టీ వారు బహిరంగసభ జరిపి బుట్టకథ చెపుతూ వుంటే గుండాలను పంపించి బహిరంగసభ చెడగొట్టి బుట్టకథ చెప్పే వాళ్లను పారద్రోలి ఆ బుట్టకథను చెప్పించిన దుకు తోడ్పడిన గ్రామాస్థులను 15, 20 కటుంబాల వారు, వారంతా ఉగ్రవాద కమ్యూనిస్టులు కాదు. ఇతని కులం వారు, బంధువులు వారందరు ఉన్నారు. వారి ఇండ్లపైన బడి దర్వాజాలు పగులగొట్టి కుర్చీలు పగులగొట్టి సామానంతా చిందరవందర చేసి ఆ తరువాత తృప్తిగా నిద్రపోయినాడు. తెల్లవారుఝాము వరకు 600 మంది ప్రోగు అయి కత్తులు కటారులు పట్టుకొని వారు చెప్పినట్లుగా దాడిచేసినారు. రాత్రి జరిగినది. తెల్లవారి వీరంతా చేరిన తరువాత పోలీసులు వచ్చారు. సబ్ ఇనస్పెక్టర్, అయిదుగురు కానిస్టేబుల్స్‌తో వచ్చారు. కానిస్టేబుల్స్ చేతులలో కట్టెలు మాత్రమే ఉన్నాయి. అంతకంటే ఎక్కువ ఏమీ లేదు. వారు నిలబడ్డారు. యుద్ధం సాగతోంది. భూస్వామి యింటి ముందు వీరు, ఇంట్లో అయన తుపాకితో పేల్చుతూ ఉన్నారు. పోలీసులు చూస్తున్నారు. ఇంకో గంట తరువాత గాని పోలీసు హావ్ రాలేదు. దీనినిబట్టి భూస్వాముల దౌర్జన్యం, వీరు మొదలే ఉగ్రవాదులు. పోలీసు నిస్సహాయ పరిస్థితి పరిస్థితిని ఎదుర్కొడానికి వీరు సన్నద్ధంగా లేరు. ఉగ్రవాదులు సంసిద్ధంగా ఉన్నారు. ఏ అవకాశం దొరికినా తమయొక్క సిద్ధాంతం ప్రచారం చేద్దామని. నేను నిన్న నే నా ఉపన్యాసంలో మనవి చేశాను. ఈ పరిస్థితులను రెచ్చగొట్టి, సంఘ వ్యతిరేక శక్తులను రెచ్చగొట్టి, ఉగ్రవాదులను రెచ్చగొట్టి తమ స్వార్థాలకొరకు దౌర్జన్య పద్ధతులను ఉపయోగించుకొనే భూస్వాముల మీద మొదటి చర్య తీసుకోవడం, అది శాంతియుతంగా తీసుకుందాము. రాజకీయ ప్రచారం ద్వారా తీసుకుందాము. అవసరం అయితే పోలీసు చర్యల ద్వారా తీసుకోవాలి. ముఖ్యమంత్రి గారు ఈవిషయంపట్ల కూలంకషంగా చర్చించి సమగ్రంగా ఆలోచించి ఖచ్చితంగా ఏది మొదలో, ఏది తరువాతో ఆ పద్ధతిలో తీసుకుంటే తప్ప సమస్య పరిష్కారం కాదు అని మనవి చేస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—ఏది జరిగినా ఉగ్రవాదులమీద ప్రతీకారం చేయడం అనేది మన ప్రభుత్వం యొక్క పాషన్ అయిపోయింది ప్రభుత్వం ముందు నిర్ణయం తీసుకోవాలి. ప్రాపర్టీ విలువ ఏమిటి? ప్రాణం విలువ ఏమిటి? అని. బస్సుల దగ్గర పిల్లలు ఏదో చేశారని కాలవండి. 80 మంది చావని, 50 మంది చావని, అంటే ప్రభుత్వం యొక్క పద్ధతి యిదేనా? ఇదేనా నిర్ణయం. ఈ జగన్మోహనరావు యొక్క పూర్వాపరాలు ఏమిటి? ఆయనకు పోలీసులకు మధ్య

కాన్స్పిరసి వున్నదా? లేకపోతే ఈ పోలీసులు అంత కాలం నుంచి ఎందుకని ఊరుకొని ఉన్నారు. ఆయనకు వైరవీలు చేసే అలవాటు వున్నదని చాలమంది చెపుతారు. తగాదాలు వచ్చినాయా? అసలు ఈ ఫైరింగ్‌లో యింతమందిని కాల్చిన తరువాత 290 మందిని అరెస్టు చేశాము అన్నారు. జగన్మోహనరావును సంబంధించిన వారిని అరెస్టు చేశారా? ఆయన తుపాకిని సీజ్ చేశారా? ఇదేమి చర్య తీసుకోకుండా రేపు ప్రొద్దున భూస్వాములందరికీ తుపాకి లైసెన్సులు యిచ్చి యింకా వేదలను చంపించే ఏర్పాటు చేస్తే బాగా ఉంటుంది ఈజీగా నక్సలైట్ సమస్య పరిష్కారం అవుతుంది. ఈ విధంగా ఏమైనా చేయాలి అనుకుంటున్నారా? దీనికి యిట్లా పుట్ డౌన్ చేయాలి అనుకుంటున్నారా? దీనిలో న్యాయం కలగచేయాలి అనుకుంటున్నారా? ఈ విషయాలన్నీ చెప్పాలి అని కోరుతున్నాను.

11-30 a.m. డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు చెప్పింది ఆఫ్ ది మార్క్‌గావున్నది; దాని గురించి నేనిప్పుడు చెప్పడం సాధ్యం కాదు. గౌరవసభ్యులు ఓంకార్‌గారు, రాజేశ్వరరావుగారు చెప్పింది సిద్ధాంతరీత్యా, ప్రాక్టికల్‌గా...

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—ఆఫ్ ది మార్క్ అంటారేమిటి, జగన్మోహనరావుగారిని అరెస్టు చేశారా, లేదా? అది చెప్పండి.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—తుపాకులు యిచ్చి, కత్తులు యిచ్చి చంపించండి, కాల్చి వారిని చంపించండి అని చెప్పినదానికి ఆవిధంగా చెప్పాను. ఆ కోపం నేను అర్థం చేసుకుంటాను, అది ఏపీషియేట్ కూడా చేస్తున్నాను.

ఈ విషయంలో నక్సలైట్సుగాని-ఉగ్రవాదులు-అనిగాని, ఏ పేరు పెట్టినా ఆ పేరు విషయంలో నాకు తగాదా లేదు; పేరు పెడుతున్నారనే ఆక్షేపణ మాకెందుకు, ఆక్షేపణ ఎందుకు-అయితే, వారు మీటింగు పెట్టినప్పుడు యీ విధంగా చెడగొట్టడం తప్పే, మీటింగు డిస్టర్బ్ చేసినపుడు, దానిపై పోలీసు ఏమి చర్య తీసుకున్నది? అని వారు సూటి ప్రశ్న వేశారు. నా వద్ద వున్న రిపోర్టులో ఆ విషయం లేదుగాని, తీసుకోకపోతే అది పోలీసు వారి తప్పేనని నేను ఒప్పుకుంటాను. మీటింగు పెట్టినవారెవరయినా కంప్లెయింట్ చేశారో, లేదో అది కూడా మేము చూస్తాం. ఇవన్నీ జరగలేదనుకున్నా, ఎవరూ కూడా లా తమ చేతిలోకి తీసుకోకూడదు. ఆయన ఆత్మరక్షణకోరకే ఫైరింగు చేశారా, లేదా అసలు ఏమి జరిగిందనే విషయాలు యిన్వెస్టిగేట్ చేస్తున్నారు. నేను యీ సందర్భంగా గౌరవసభ్యులు చెప్పిన విషయంలో పరీక్షిస్తున్నాను-యిటువంటి వాటిలో అప్పుడప్పుడు, చిక్కులు వెరగకుండా, దీనిని ఆపడానికి ప్రయత్నం చేస్తే కొంత డిఫ్యూజ్ అవుతుంది. కాబట్టి, ఇందులో వివరాలన్నీ తెలుసుకుని, దానిపై చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—జగన్మోహనరావుగారిని అరెస్టు చేశారో లేదా? ఆయన తుపాకీ సీజ్ చేశారా, లేదా? అని అడిగితే చెప్పరేమిటి?

re: Giving of Arrack Shops to Individual Societies against Group Societies.

డాక్టరు ఎం. చెన్నా రెడ్డి :-ఈ రిపోర్టులో ఆ వివరాలు లేవు, అరెస్టు చేశారో. లేదో నాకు తెలియదు.

(శ్రీ) సి. జంగా రెడ్డి :—అధ్యక్షా, ఇనాళ వరంగల్లు, కరీ నగర్ జిల్లాలలో కషులు సాధించుకోవడానికి ఎం ఎల్ పేరుతో, నక్సలైట్స్ పేరుతో భూస్వాములు అన్నివర్గాల కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వంగట్టి చర్యలు తీసుకోకపోతే చాలా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని నేను హెచ్చరిస్తున్నాను. ఈ సంఘటనలపై స్పెషల్ నిఘా వేసి గట్టి చర్యలు తీసుకోవాలి.

re: Giving of Arrack shops to Individual Societies against group Societies.

(శ్రీ) యస్. ఆళ్వార్ దాస్ (విశాఖపట్నం) :—అధ్యక్షా, ఇది పాత కథే. బీదవారిని, అమా యకులైన వారిని ధనికులు, గడుసువారు దోచుకుంటున్న పాత కథే, అయితే గిరిజనుల విషయంలో యిది మరీ నీచంగా జరుగుతున్నది. వారు అమ్మే వస్తువులు చవగ్గా తీసుకోవడమేగాక, సారాయి అనే పేరుతో వారిని ఎంతో దోచుకుంటున్నారు. పెయిన్స్‌లో వుండే మనుషులు గిరిజనుణ్ణి అడ్డు పెట్టుకుని యీ దోపిడీ చేస్తున్నారు. గవర్నమెంటు యిది చూసి, ప్రతి విలేజ్‌లో ఇండివిడ్యువల్ సొసైటీస్ ఫార్మ్ చేసి, గిరిజనులను అందులో మెంబర్సు చేసి, వారితో అమ్మించారు. అది బాగానే జరిగింది. అయితే వెస్టెడ్ ఇంటరెస్ట్స్ వూరుకుంటాయా ? మళ్ళీ గ్రూప్ సొసైటీస్ అనే పేరుతో విశాఖపట్నంలో ఏడెనిమిది బ్లాక్సులో వారే ఎక్స్‌ప్లాయిట్ చేసి, మొనాపొలీ చేసి యీ గిరిజనులను దోచుకుంటున్నారు. వారు దీనిపై చాలా ఎక్సయిట్ అయివున్నారు. ఈ విషయం మన ముఖ్యమంత్రిగారి వారు విశాఖపట్నంవచ్చినప్పుడు గిరిజనులందరూ చెప్పారు. మేము కూడా వున్నాం. With his robust commonsense he grasped the point and in his anxiety to do justice he has intimated to the Collector to give all the arrack shops to individual societies only in which tribals are members అని వారు చెప్పి వెళ్ళారు. అయితే, యిది స్కాటిల్ చెయ్యడానికి అప్పటినుంచీ ప్రారంభమైంది ప్రయత్నం. కలెక్టరు గారు కమిషనర్ గారికి పంపించారు. కమిషనర్ గారు కూడా అది మంత్రిగారికి పంపించారు. అయితే అది అక్కడితో ఆగిపోయింది. మంత్రిగారు ఏ విషయమూ చెప్పరు, అయ్యా, చీఫ్ మినిస్టర్ గారు యిట్లా చెప్పారు అని అంటే వారు నవ్వడం తప్పతే వేమీ చెప్పరు, అది ఎక్స్‌ప్రెషన్‌లెస్ ఫేస్, అందులో వేమి అర్థం వుందో తెలియడం లేదు వారందరూ గిరిజనులు, చాలా యాక్టయిటీతో వున్నారు. ఇది స్కాటిల్ అవుతున్నదని చెప్పడానికి యిక్కడొక ఎంబ్లాం కూడా వున్నది ఈస్ట్ గోదావరి జిల్లాలో ప్రైజల్స్‌కు యివ్వమని చెబితే, యిక్కడ నుంచి ఒక ఆర్డరు పంపించారు. The attention of the Collector, East godavari is invited to the reference cited. The Collector is requested to reconsider the request for the allotment of arrack shops to tribal cooperative societies with a view to help the tribals. He is requested to instruct the Excise Superintendent to have a watch over

the functioning of these societies. The stay orde1 issued in th government telegram third cited is hereby vacated. ఇది 17 వ తారీఖున యిచ్చారు. 18వ తేదీన డిస్పాచ్ చేశారు. 21వ తేదీన కలెక్టర్ దీనిని ఇగ్నోర్ చేసి వేరే వాకి యిచ్చేశారు ఏమయ్యా, అని ఒక ఎం.ఎల్.ఎ. గారు అడిగితే మాకు అందలేదు అన్నారు. అందకపోతే అందులో స్టే ఆర్డర్ వెకేట్ అయినట్లు నీకెట్లా తెలిసింది? అని అంటే నేను ఫోన్ చేశాను. సెక్రెటరీగారికి, యిది యిస్యూ చేసిన సెక్రటరీగారికి వారు స్టే వెకేట్ చేశాము, యు గొ ఎహెడ్ విత్ అక్షన్స్ అన్నారు అని చెప్పారు. ఇది యిస్యూ చేసిన వారు యిందులో రెండు విషయాలు చెప్పారు. ఒక విషయం చెప్పి, ప్రైవేట్ బిల్స్ కు యివ్వండి అని చెప్పరా? ఆదిలాబాదుజిల్లాలో ఉట్నూరు, సర్నూరు, కాడకొండాపూరు, గంగపూరు, పాట్నాపూరు ప్రైవేట్స్ యీ విషయం రిపీట్ చేశారు. 'There is a great exploitation. Government cannot be an instrumeat in exploiting those people for the benefit of a private individual. ప్రభుత్వం చేయవలసింది ఏమిటంటే-ఎక్కడైతే ఇండివిడ్యుయల్ ప్రైవేట్ షాప్స్ ఉన్నాయో అక్కడ ఇవ్వాలి. Government cannot be an instrument to exploit those people for the benefit of private individual. ఇంత ఖచ్చితంగా చెబుతూంటే అర్థం కావడం లేదా? ఎందుకు ఇట్లా చేస్తున్నాం? ప్రైవేటికి ఇస్తే అక్కడ పబ్లిసిటీని లేవదీస్తారు. వారిని నక్సలైట్లు అనే పేరుమీద మనమే చంపిపేయ అని వస్తుంది. ఇటువంటి ప్రమాదం ఎవర్ట్ చేయవలసి ఉంది. ప్రభుత్వం క్లియర్ గా ప్రైవేటీకరణకు తప్పించి వేరే వారికి అక్కడ అరక్ షాప్స్ ఇవ్వము అని చెప్పాలి.

11-40 a.m.

(శ్రీ) గొతు లచ్చన్న :— నేను ఇందులో సంతకం పెట్టలేదు కాని మంత్రిగారికి జాబు వ్రాసాను. తప్పకుండా పరిశీలిస్తాను, యాక్షన్ తీసుకుంటాను అన్నారు. రిపోర్టు తెపించుకుంటానని అన్నారు. ఆ రిపోర్టు విషయం కూడా సమాధానంలో చెప్పండి.

(శ్రీ) పి. రంగారెడ్డి :—రూలు 329 క్రింద దీనిని ఇచ్చినారు. ఇందులో ప్రైవేట్ సొసైటీలు గ్రూపుగా వెడితే వానివల్ల నాన్—ప్రైవేటువ్ లాభపడి ప్రైవేటువ్వను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారని అన్నారు. వేరే సమస్యలు కూడా ఎన్నో లేవు. దీనికికొన్నిరూల్సు ఉన్నాయి. రూల్సు ప్రకారం సొసైటీలు చేయబడతాయి. ఈ సారి ఇది గవర్నమెంటు పెట్టుకోక కలెక్టర్లకు ఇచ్చాము. కలెక్టర్లు అప్లికేషన్స్ తీసుకుని మెరిట్ బట్టి ఇస్తున్నారు, ఎక్కడైనా ఇవ్వకపోతే నా దృష్టికి తెస్తే తెలుసుకుంటాను. ఎక్కడైనా అనకతవకలు జరిగితే చర్య తీసుకుంటాను. ఒక విషయం చెప్పాలి. క్రొత్తగా గ్రూవ్స్ మేము చేసి ప్రైవేట్స్‌కు ఇవ్వలేదు. ఉన్న గ్రూవ్స్, ఇండివిడ్యుయల్స్ చూసి ఇవ్వాలి అన్నారు. ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. దానిని దృష్టిలో పెట్టుకుని వాటిని డీల్ చేస్తామని మనవి చేస్తున్నాము.

(శ్రీ) ఎమ్. ఆదెయ్య (పాయికాపుపేట) :— ఈ విషయంలో 8 మంది కాంగ్రెస్ సభ్యులము మంత్రిగారి వద్దకు వెళ్ళాం. ఆయన చాలా నిర్మొహమాటంగా

మేము మనుష్యులం కానట్లు మానవమాత్రులం కానట్లు ట్రీట్ చేసారు. ప్రతి రోజూ రేడియోలో గిరిజనుల హరిజనుల అభివృద్ధికి పాటుపడుతున్నట్లు చెబుతూంటారు. ముఖ్య మంత్రిగారు సభాముఖంగా గిరిజనులకు హామీ ఇచ్చినప్పటికి కొన్ని వేల సంవత్సరాలుగా సమాజంలో హీనాతి హీనంగా అడవుల్లోతిరుగుతూ దరిద్రాన్ని అనుభవిస్తుంటే కట్టుకోడానికి గుడ్డ, తినడానికి తిండి లేక బ్రతుకుతుంటే, గిరిజనుల విషయంలో రూల్సు సవరించడానికి ఎవరూ ఒప్పుకోరా? అందుకు ఎవరు కోఆపరేట్ చేయడం లేదు, ఎవరు అడ్డం వచ్చారని అడుగుతున్నాను. సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసరును వేసి విచారించండి ఏజెన్సీ ఏరియాలలో జరిగిన వాటివల్ల ఎవరికి లాభమో, ట్రైబల్సుకు ఏమైనా ప్రయోజనం ఉందేమో. అజ్ఞాధికారులకు అనుకూలంగా చేస్తున్నారు. ఇందులో మంత్రిగారికి పరోక్షంగా సంబంధం వున్న విషయాన్ని కావాలంటే నిరూపించడానికి తయారుగా వున్నాను. ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్న విషయాన్ని ఎందుకు చేయకూడదని మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ విషయంలో ఏమాత్రం ఆలస్యం జరిగినప్పటికీ సహించేది లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. అప్పలనాయుడు :- అక్కడ ఏమి జరిగిపోతున్నప్పటికి మంత్రిగారికి చీమ కుట్టినట్లు లేదు. గూడు సొసైటీలకు యిచ్చినట్లు నాకు తెలిసినది. ఇందిరా గాంధీ ప్రభుత్వం వచ్చి గిరిజనాభివృద్ధికి ఎన్నో పనులు చేసిందని చెబుతూంటారు. ఆ కార్యక్రమాలు గిరిజనులకు ఎంత ఉపయోగించాయని ఆలోచించవలసి వుంది. ప్లెయిన్స్‌వాళ్లు వచ్చి అన్నింటిలోను మొనాపలీ తీసుకుంటున్నారు. ట్రైబల్స్‌కు అవకాశం లేకుండా వుంది. విశాఖపట్నం ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు వాగ్దానం చేసారు. కలెక్టరుకు చెప్పారు. మేము కొన్సన్స్‌కు వెళ్ళి అడిగితే మాకు తెలియదు అంటున్నారు డబ్బుతోనే ఈ ప్రభుత్వం నడుస్తున్నదనే నమ్మకానికి ఇప్పుడు ట్రైబల్స్ అందరూ వచ్చారు. ఏజన్సీ ప్రజలు ఈ అన్యాయాన్ని సహించి ఊరుకోరని చెబుతున్నాను జనం అంతా దండెత్తి వచ్చివడతారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ట్రైబల్స్‌కు న్యాయం చేయకపోతే ప్రజలు దండెత్తి వచ్చి పడతారని ఛాలెంజి చేస్తున్నాను.

శ్రీ జి. పరీక్షారావు :- వెడ్యాల్డు ఏరియాలకు గిరిజనులకు రాజ్యాంగములో రక్షణలున్నాయి. ఎక్సైజు అనేది గిరిజనులలో గిరిజన పాంతాలలో ఒక సోపల్ ఈవిల్‌గా ఉంది. గిరిజనుడు రు. 10 లు సంపాదిస్తే రు 9 లు కాగి ఒక రూపాయి మాత్రమే ఇంటికి తీసుకువెడతాడు. తను సంపాదించేదానిలో చాలా భాగం వాన్-ట్రైబల్ కంట్రాక్టరుకు యిస్తున్నాడు. కొన్ని సొసైటీలు ఏర్పాటు చేసారు. అవి పని చేస్తున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో కొంతమంది ఇండివిడ్యుయల్ కంట్రాక్టర్లకు యిచ్చారు. దీనిపై ప్రభుత్వానికి రిప్రజెంట్ చేస్తే 17-9-78 న ఆర్డరు యిచ్చారు. సెక్రటేరియటులో 18 వ డిస్పాచ్ ఐవది. 21 వ తారీఖున కలెక్టరుగారు ఆక్షను పెట్టారు. మేము 18 వ డిస్పాచ్ ఐనాయి ఆర్డర్లు అని చెబితే కలెక్టరుగారు నాకు అందలేదు, నేను ఫోను చేస్తే సెక్రటరీ స్టే వెకేట్

చేశాం, గో ఎహెడ్ విత్ ఆక్షన్ అన్నారు, అందుచేత ఆక్షన్ పెట్టాం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్డరుకు వాల్యూ ఏమిటి ఒని అడిగితే పరిశీలన చేస్తున్నాం అన్నారు. జరిగిన ఆక్షన్స్ కాన్సిల్ చేయాలని కోరుతున్నాం. ఇది గిరిజనులకు సంబంధించిన సమస్య. దీనిపై పాలసీ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—విశాఖపట్టణం జిల్లాలో చింతపల్లి, పాడేరు ఏరియాలలో విలేజి సొసైటీలకు ఇవ్వాలని పిటిషను పెట్టాం. ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. ఆర్డర్లు వచ్చిన తరువాత కమిషనరుకు పంపాం అన్నారు. మొదటి తారీఖు లోపల చేయకపోతే లాభం లేదు. చేసి ప్రయోజనం లేదు. ఇందుకు ఫరం కమిట్ మెంట్ యిచ్చి విలేజి కమిటీలకు యివ్వాలి. వారి లీడర్స్ చెప్పినదాని కయినా గౌరవం యిచ్చి చేయండి. దీనికి రూల్స్ ఆటంకం రావు, గూడ్సు సొసైటీలకు యివ్వాలంటే విలేజి సొసైటీలకు యివ్వకూడదని ఎక్కడ వుంది? దీనికి సరయిన డెసిషన్ యివ్వాలని కోరుతున్నాను.

11-50a. m.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ఇప్పుడు నా వద్ద సాంసిస్టెమెంటు కాపిలేదు, కాని ఆ స్టేటుమెంటులో ఏజెన్సీలలోని షాప్స్ ఏజన్సీ సొసైటీలకు ఇవ్వబడతాయని పాలసీగా ప్రకటించివున్నారు. కలెక్టరుకు అధికారం యిచ్చిన మాట నిజమే. ప్రభుత్వపాలసీకి ప్రభుత్వం యిచ్చిన గైడ్ లైన్స్‌కు లోబడి కలెక్టరు చేయాలి కాని తన యిష్టప్రకారం చేయటానికి వీలులేదు. అధికారపక్షం నుండి గౌరవసభ్యులొకరు చెప్పారు. కలెక్టరు గారు సెక్రటరీని అడిగితే స్టే చేశాముయు గో ఎహెడ్ విత్ ఆక్షన్స్ అని సెక్రటిరిగారు ఆదేశాలిచ్చినట్లుగా కలెక్టరుగారు చేశారని గౌరవసభ్యులు చెప్పారు, ప్రభుత్వం దానిని పరిశీలించాలి. అదే నిజమైతే తను చెప్పిన పాలసీని తనే అతిక్రమించి వ్యవహరించినట్లు అవుతుంది. ఈ ఆక్షన్ కాకముందే చింతపల్లి సొసైటి గురించి నాకు రిప్రజెంటేషన్ వస్తే దానిని కవరింగ్ లెటర్‌తో మంత్రిగారికి పంపించాను, కాని నాకు ఇంతవరకూ సమాధానం రాలేదు. ఇది అవసరమైన పద్ధతి. ఒక శాసనసభ్యుడు ఒక రిప్రజెంటేషన్ ఇస్తే దానికి సమాధానం ఇవ్వాలి. దానికి సమాధానం ఇవ్వకుండా ఆక్షన్స్ అయ్యాయి అని చెప్పటం సరైనది కాదు, ఏజెన్సీ ప్రాంతానికి ఆపకారం చేసిన వారు అవుతారు. ఏజన్సీ షాపులను ఏజన్సీ వారికి ఇచ్చే పద్ధతి అనుసరిస్తే బలహీన వర్గాలవారిని గిరిజనులను ఉద్ధరించటానికి పుట్టామని చెప్పుకొనేమాట రుజువు అవుతుంది, లేకపోతే మోసం చేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. గంగా రెడ్డి :—నేను ఆర్డరు వేసి మోస్టు అర్జెంటు అని 18వ తేదీన పంపాను. అది ముట్టిందో లేదో నేను చెప్పలేను. కుంభకోణం జరిగిందన్నారు. కుంభకూ లేదు, కోణమూ లేదు. కేసులు వుంటాయి. పరిశీలించి ఆర్డర్స్ ఇవ్వబడతున్నాయి. వచ్చిన దానిమీద ఏదో ప్రాస్తేనే ఎంత ప్రమాదమో ఆలోచించండి. సదిలాబాద్ విషయం చెప్పారు. ఫ్యాక్ట్స్ మాడకుండా నేను ఏమీ చెప్పలేను. నాకు ప్రైమ్‌బల్ పాయింటీల మీద ఇంటరెస్టు లేదు మీకు వుండవచ్చు.

Sri P. Ganga Reddy:—Whatevever cases are brought to our notice we will take specific action by holding an enquiry and wherever it is proved that ineligible persons are being benefited we will take necessary action. దీనిలో అనుమానం లేదు. మీరు చెప్పిన వాటిని విచారణ చేయిస్తాను, ఇంటరెస్ట్ లేదు అంటే పర్సనల్ ఇంటరెస్ట్ లేదనే ఉద్దేశంతో చెప్పాను, ఎవ్వరినీ కూడదనే ఉద్దేశం తప్ప వేరే ఉద్దేశం లేదు.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—రెండు రోజులలో ఇది ప్రారంభం కావాలి. ముఖ్యమంత్రిగారు చెప్పారు కాబట్టి వెంటనే రివైజ్డ్ ఆర్డర్స్ పంపిస్తామన్నారు. ఇంత వరకు చెలియ కర్చు పోతే ఇది ఏమి ఎడ్మినిస్ట్రేషనండి? ఆర్డర్స్‌కు వ్యతిరేకంగా ఈస్ట్ గోదావరి కలెక్టరు చేస్తే దానిని ఎందుకు కాన్సిల్ చేయరు ?

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :—మినిస్టరు ఈజ్ నాట్ అవేర్ ఆఫ్ దట్.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—మంత్రిగారికి ఎమ్. ఎల్. ఎ. గారు చెప్పారు.

Sri P. Ganga Reddy:—According to him he said 'I will immediately pass orders and he brought to my notice on 21st. He conducted auctions. I will call for the report.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—ఇష్టమైతే ఫోను చేయటం, లేకపోతే రిపోర్టు కాల్ ఫర్ చేయటం, ఇదే మిన్యాయం ?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఆరు పక్షాల సభ్యులు ఒకే విధంగా ఫీల్ అవుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఆర్డర్ పాస్ చేశారు. మంత్రిగారు వెంటనే ఆర్డర్ పాస్ చేశారు. ఆర్డర్ పాస్ చేశారంటే It is a policy decision. So, why not he say that groups will not be there atleast in tribal areas. They will all be split up into individual societies. చెప్పవచ్చు కాదా? పాలసీ డిసిషన్ మేరా, ఆర్డర్ మేరా?

Mr. Deputy Speaker:—He has passed orders to a particular case of East Godavari. I don't think it is general. He has not passed orders for the entire State.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన ఆర్డర్ గా తీసుకోవచ్చునని లోగడ వున్నది.

Mr. Deputy Speaker :—There are certain obligations for him also.

(శ్రీ గౌతు లచ్చన్న:—ఫ్రైబల్ ఏరియాలోని సారా షాప్స్ ఫ్రైబల్ సొసైటీలకు ఇవ్వాలని, ఫ్రైబల్ పీపుల్ కు ఇవ్వాలని ప్రభుత్వ పాలసీగా మంత్రిగారు స్టేటుమెంటు చేశారు. నేను దాని మీద ప్రత్యేకంగా జాబు కూడా వ్రాశాను కాని దానికి జవాబు లేదు. దాని గురించి ఏమైందో తెలియదు. ఫ్రైబల్ ఏరియాలలోవున్న షాప్స్ ఫ్రైబల్ సొసైటీలకేఇస్తారో లేదో స్పష్టంగా సమాధానం యివ్వాలి.

(శ్రీ పి. గంగారెడ్డి :—స్టేటుమెంటును పాటిస్తాను.

re : Irregularities in Survey and Localization of Lands under Nagarjunasagar Left Canal in Nalgonda District.

(శ్రీ ఎ. వాసుదేవరావు:— అధ్యక్షా, 1976వ సంవత్సరంలో ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టిన చోట గవర్నమెంటు స్పెషల్ టాక్సు వేయటానికి ఒక చట్టం చేసింది. అప్పుడు ఈ చట్టం అమలులో వుంది. ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఎడమ కాలువ ప్రాంతంలో స్పెషల్ టాక్సు వసూలు చేయటానికి ప్రయత్నిస్తున్నారు, స్పెషల్ టాక్సు వేయకూడదని నేను చెప్పటం లేదు. కాని ఆచరణలో వున్న ఇబ్బందులను పరిశీలించి ప్రభుత్వం సరైన పంథా అనుసరించవలసివుంది. 1976 చట్టం పాస్ అయిన అమలులోనికి వచ్చినా ఈరోజు వరకూ లెక్కలు తయారుకాలేదు. మొట్టమొదట నాగార్జునసాగర్ ఆయకట్టు నిర్ధారణ జరగటానికి స్పెషల్ సర్వే కండక్టు చేసి లోకలైజేషన్ చేశారు. ఇప్పుడు ఆ సర్వే నెంబర్లను ఆధారం చేసుకొని కొత్త నెంబర్లకు జోడించి ఇది ఫలానా సర్వే నెంబర్లను ఆధారం చేసుకొని కొత్త నెంబర్లకు జోడించి ఇది ఫలానా సర్వే నెంబరు అని డిజాయింవుగా చెబుతున్నారు. సాగుకు లాయిఖ అయిన భూములు అని వ్రాసినవి వాస్తవంగా చూస్తే పర్వతాలు మాదిరిగా వుంటున్నవి. లోకలైజేషన్ చేసినప్పుడు ప్రభుత్వపరమైన భూములు, బంచరాయిలు, పోరంబోకులు, డిఫారెస్ట్ చేసి వేరలకు ఇచ్చిన భూములు లోకలైజేషన్ క్రిందకు రాలేదు. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద ప్రతి బ్లాకులో లోకలైజేషన్ ఏరియాలకు, చెయిలెండ్ భూములకు, నీరు అందటంలేదు. మీరు బాక్సు వేయదలచుకొంటే అభివృద్ధి చేయదలచుకొన్నచోట వేయండి లెక్కలు సరిగా తెలియటానికి రికార్డు ఆఫ్ రైట్స్ ప్రవేశపెడతామని మీరు చెల్పారు, అక్కడ కూడా రికార్డు ఆఫ్

రైట్స్ కార్యక్రమం అమలు చేస్తే అధీనానికి, అనుభవానికి యాజమాన్యానికి వున్న సరైన లెక్కలు తేలతాయి. ఇదేకాకుండా రాష్ట్రం మొత్తం మీద లోకలైజేషన్ జరుగవలసివుంది. తమాషా ప్రొసీజర్ ఒకటి పెట్టారు. 1977 సంవత్సరం అక్టోబరు 31వ తేది గెజిట్‌లో లోకలైజేషన్ సర్వే నెంబర్లు ప్రారంభించారు. టాక్స్ వేయదలచు కొన్నప్పుడు ఎవరిమీద టాక్సు వేస్తారో వారికి ఇ డివిడ్యువల్‌గా నోటీసుఇవ్వండి. వారు అబ్జెక్షన్స్ ఇచ్చుకోటానికి టైమ్ ఇవ్వండి యాక్టులో కూడా పరిభుత్వానికి అధికారం వుంది. In the opinion of the Government, if there is any hardship in any case/cases, the Government notification remove them. దీనిపై ప్రస్తుతం ఎబెయన్స్‌లో పెట్టాలని మనవిచేస్తున్నాను ఈ విషయంలో కలెక్టరు రిపోర్టు యిచ్చారు. జిల్లా పరిషత్తు ఏకగ్రీవంగా తీర్మానము చేసి పంపించారని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— గౌరవసభ్యులు వాసుదేవరావు గారు వివిధ స్థాయిలలో ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. వారు చెప్పినట్లు లోకలైజేషన్‌లో సర్వేలో లోటుపాట్ల వల్ల ఇబ్బందులు కలిగాయి. నీటి పారుదల చేయబడినా రైతులు ఉపేక్ష భావంతో నీటి పారుదల చేయకపోతే ఆ భూములకు బెటర్‌మెంటు టాక్స్ వేయబడుతుంది.

శ్రీ ఎ. వాసుదేవరావు :— లెక్కలు ఏవి ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— ఎక్కడ తప్పులు వున్నాయో కలెక్టరును పరిశీలించమని ఆదేశించటం జరిగింది.

శ్రీ ఎ. వాసుదేవరావు :— పరిశీలిస్తే అన్నీ తప్పులని అర్థమవుతుంది. 12-00 noon

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— ఎక్కడెక్కడ సర్వే జరిగిందో అక్కడ బెటర్‌మెంటు టాక్సు మిగిలింది ఎస్సెస్మ్స్ చేయండని చెప్పాము. ఎక్కడి డెవలప్‌కాలేదో అక్కడ వసూలు చేయవద్దని చెప్పాము. ఎక్కడైనా అలా జరగకపోతే నా దృష్టికి తీసుకురండి.

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఇప్పటికి యాక్టు అమలులోకి వచ్చి 2 సంవత్సరాలు అయింది. కాబట్టి 2 సంవత్సరాలు బకాయి వుందంటున్నారు. లెక్కలు తయారుకాలేదు. సక్రమంగా నోటిఫికేషన్ జరగలేదు. ఇప్పుడు గత రెండు సంవత్సరాల బకాయిలు కూడా వసూలు చేస్తారా లేక రేపు జనవరి నుండి ప్రారంభిస్తారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— పరిశీలిస్తాము.

Re: Mismanagement of funds of Hanuman Co-operative Sugar Factory, Hanuman Junction, Krishna District.

(శ్రీ పి. వెంకటరావు :— అధ్యక్షా, కృష్ణా జిల్లా హనుమాన్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ 6 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. 800 కోట్లతో తయారు అవుతుందని అనుకొన్నది; 800 కోట్లకు పెరిగింది. ప్రభుత్వం కమిటి ఎప్పాయింట్ చేసింది. కమిటి మొత్తం 10, 15 లక్షలు తినేసినట్లు నిన్నిస్తున్నది. నేను ఫిర్యాదు చేశాను. కె. ఆర్. వేణుగోపాల్ కలెక్టరుగా వుండగా మేమంతా కలసి ఆ భూమిని 1500 రూపాయలకు ఇచ్చి చివరకు భూమాందును 2000 రూపాయలకు ఇప్పించటానికి ప్రయత్నించడం జరిగింది. అది భూమిని కమిటి 5,600 రూపాయలకు కొన్నది అందులో మిస్ఎప్రాప్రియేషన్ జరిగింది. ఆ భూమి లెవెలింగ్‌కు ఆరున్నర లక్షలు ఖర్చు పెట్టినట్లు తెలుస్తున్నది. కొంతమంది ఉద్యోగులు 10, 20 40 రూపాయలు ఎడ్వాన్స్‌గా తీసికొని వెళ్ళటం జరిగింది. జీప్స్ మిస్‌యూజ్ చేయడం జరిగింది. మంత్రిగారిని అడుగుతున్నాను. He must treat it as a serious thing. ఒలక్షన్‌లో యీ జీప్స్ వాడితే స్క్వాడ్‌వీడు రిటర్నింగు ఆఫీసరు సీజ్ చేయడం జరిగింది. ఈ రోజువరకు ప్రభుత్వం యాక్షను తీసుకోలేదు ఆ విషయములో ప్రభుత్వానికి ప్రాయశ్చం జరిగింది. ఎప్పుడు సమాధానం వస్తుందో తెలియడం లేదు. జీప్స్ సీజ్ చేయడం జరిగింది, గాబట్టి దానికి బాధ్యులైన వారి మీద యాక్షను తీసుకోవాలి. కమిటీని రద్దు చేసినా గతములో వున్న కమిటీ చైర్మన్ దానికి బాధ్యత వహించవలసిన అవసరం వుంది. వారందరి మీద సరైన యాక్షను తీసుకోవలసిన అవసరముంది. ఇది డిఫ్‌గా స్టడీ చేయడానికి దీని మీద హౌస్ కమిటిని వేయాలని కోరుతున్నాను. షేర్సు కట్టిన వారు కూడ గోల పెడుతున్నారు. 15 లక్షలదాకా మిస్ఎప్రోప్రియేషను జరిగింది.

(శ్రీ కె.బి. నర్సప్ప:— ఆంధ్రప్రదేశ్ సహకార చక్కర ఫాక్టరీల సమాఖ్య ఆర్థిక సలహాదారు 12-8-78 నాడు హనుమాన్ కోఆపరేటివ్ షుగరు ఫ్యాక్టరీ లిమిటెడ్ వారి లెక్కలను తనిఖీ చేయగా యీ క్రింది అవకతవకలు వున్నట్లు కనుగొనబడినవి. 1. షేరుధనం ఎకౌంటు నిర్వహించబడలేదు. ఫాక్టరీ పద్దులు. బ్యాంకు పద్దులు సరిచేయబడలేదు. కొంత మంది నుండి మార్జిను మనీ వసూలు చేయకుండా షేర్ సర్టిఫికెట్సు యివ్వబడినవి. ఇలా నాలుగైదు ఎలిగేషన్లు వున్నవి. ఫాక్టరీ ఎకౌంట్సు ఆఫీసరుకు ఎకౌంటు బాధ్యత యివ్వకుండా ఆఫీసు మేనేజరు ఇష్టానుసారంగా వ్యవహరించారు. సరకు సరుకు సప్లయి చేయబడినప్పటికి సప్లయిదారులకు ఎడ్వాన్సు చెల్లించారు.. కొంత మంది ఆఫీసర్సు యిష్టానుసారం ఎడ్వాన్సెస్ తీసుకున్నారు. 13-9-78 నాడు మా డైరక్టరు ఆఫ్ షుగర్సుగారిని పంపించాము. ఆయన ఫ్యాక్టరీకి వెళ్లినప్పుడు అవకతవకలు కనుగొన్నారు. కొంత మంది ఆఫీసర్సు 49,694 రూపాయలు ఎడ్వాన్సు తీసుకున్నట్లు లెక్కలు, యిచ్చి వుండటట్లు, కొంత మంది డైరక్టర్సు 7742 రూపాయలు

ఎడ్వాన్సు తీసుకున్నట్లు లెక్కలు యివ్వనట్లు, కొంత మంది కంపెనీవారు సరుకు నిమిత్తం తీసుకున్న 9 లక్షల 87 వేలు బాకీ వున్నట్లు కనుగొన్నారు. సొసైటీ వారికి స్వంత వెహికల్స్ వున్నా అద్దె వెహికల్స్ తీసుకొని 17014 రూపాయలు ఖర్చు పెట్టినట్లు కనుగొన్నారు, కృష్ణా జిల్లా కలక్టరుగారిని విచారణ చేయమని చెప్పడం జరిగింది, వారు చేస్తున్నాడు.

CALLING ATTENTION TO MATTES OF URGENT PUBLIC IMPORTANCE

re: (1) Drought conditions in Srikakulam District.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—అధ్యక్షా, శ్రీకాకుళంలో 1978 ఆగస్టులో 22 మి. మీటర్లు, సెప్టెంబరులో 102 మి మీటర్లు, నర్సన్నపేటలో ఆగస్టులో 152 మి.మీటర్లు, సెప్టెంబరులో 167 మి.మీటర్లు, పాతపట్నంలో ఆగస్టులో 167 మి.మీటర్లు, సెప్టెంబరులో 128 మి.మీటర్లు, సెప్టెంబరులో 128 మి.మీటర్లు పొందూరులో ఆగస్టులో 166, సెప్టెంబరులో 191 మి.మీటర్లు, సోంపేటలో ఆగస్టులో 210, సెప్టెంబరులో 110 మి.మీటర్ల వర్షపాతం పడింది. 1978 ఆగస్టు 18 నుండి సెప్టెంబరు 19వ తేదీ వరకు మాత్రమే వానలు లేవు. సెప్టెంబరు 10 నుండి వర్షం కురుస్తూనే వుంది. అన్ని చెరువులలో నీరు బాగా వున్నది. శ్రీకాకుళం, నరసన్నపేట తాలూకాలలో ఆముదాలవలస, హరిపురంలలో వర్షాలు వున్నాయి.

శ్రీకాకుళం, నరసన్నపేట తాలూకాలు రెండింటిలో వరినాట్లు మామూలుగా జరిగాయి శ్రీకాకుళం తాలూకాలో మామూలుగా 67,469 ఎకరాలు సాగు అవుతూ వుండగా యీ ఏడాది 69,716 ఎకరాలలో సాగు అయింది. నరసన్నపేట తాలూకాలో మామూలుగా 53,500 ఎకరాలలో సాగు జరుగుతూ వుండగా యీ ఏడాది 59,072 ఎకరాలలో సాగు అయింది. అక్కడక్కడ కొన్ని చోట్ల చాల తక్కువ విస్తీర్ణంలో సాగు కాలేదు. అక్కడకూడ సాగు పూర్తి కాగలదని ఆశించబడుతున్నది. రాగి, వేరుశెనగ మొదలైన మెట్టపైర్లు ఎండి పోవడం లేదు. 1978 ఆగస్టు, సెప్టెంబరు నెలలో వ్యవసాయ కూలీల కొరత పెద్దగా కనబడలేదు. మొత్తంమీద పరిస్థితులు సంతృప్తికరంగా వున్నాయని కలక్టరు రిపోర్టు ద్వారా తెలుస్తున్నది. అయినా యిది గత సంవత్సరముకంటే తక్కువగానే వుంది. కరువు పరిస్థితులు కనబడడం లేదు.

శ్రీ కె.ఎ ఎన్. భుక్త:—అధ్యక్షా, రెవిన్యూ మినిస్టరుగారు యిచ్చిన స్టేటు మెంటు వాస్తవం కాదనలేము. వారికి వచ్చిన రిపోర్టు మాత్రం వాస్తవం కాదు. 12-10 p.m.
The report of the Collector is not correct. I have given Calling Attention Notice The transplantation is not done in my constituency. That is correct. గత సెప్టెంబరు 10 నుండి వర్షం పడుతూనే వున్నారు. సెప్టెంబరు పదిండి రోజూ వర్షం పడుతున్నది. అది వ్యవసాయానికి పనికివచ్చే వర్షం కాదు. చినుకులు పడుతున్నాయి, టోటల్ మి.మీటర్లు కౌంటు చేసి

చెప్పారుతప్ప వ్యవసాయానికి పనికివచ్చే వర్షం కాదు. నా నియోజకవర్గములో కోటబొమ్మాళి సమితిలో 17 పంచాయితీలలో వరినాట్లు జరుగలేదు. 59 వేల ఎకరాలు గత సంవత్సరం జరిగితే 59 వేలు యీ సంవత్సరం జరిగి దంతే కెనాల్ ఫెడ్ ఏరియా నర్సన్నపేట నియోజకవర్గం. పాతపట్నం తాలూకా నా నియోజకవర్గం ఫిర్కాలో 21 పంచాయితీలలో 17 పంచాయితీలలో ఏ చెరువులో నీరు లేదు. అందుకని కలక్టరుగారి నుండి మళ్ళీ సక్రమమైన రిపోర్టును తెప్పించాలని కోరుతున్నాను. రాగి ఎకరాకు 2 బస్తాలు వచ్చేది బస్తా, బస్తాన్నర వచ్చింది. ఆ విషయం కూడ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, కలక్టరుగారి రిపోర్టును బేసు చేసుకొని మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు. మాకు మాగ్జిమం టాక్ యిరిగేటెడ్ సోర్సెస్ వున్నవి. మా జిల్లాకు అమరనాథరెడ్డిగారు యిన్‌చార్జి. వారు వచ్చేప్పుడు ఆ ఏరియా యినస్పెక్ట్ చేసి మేము చెప్పిన డిఫకల్టీస్ వుంటేనే వారి రిపోర్టు ప్రకారముగా రైతులకు ఫెసిలిటీస్ యివ్వండి. ఆ బాధ్యత ప్రభుత్వంమీద వుంది, అది చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—తప్పకుండా. ఆ జిల్లాకు అమరనాథ రెడ్డిగారు వున్నారు. వారు పర్యటించినప్పుడు రిపోర్టు యివ్వమని చెబుతాను.

(2) Lapses on the part of the management of Co-operative Sugar Factory, Amdalavalasa.

శ్రీ కె. వి. నరసప్ప:—అముదాల వలస సొసైటీలో 6051 మెంబర్లు వున్నారు. వీరు రూ. 22,28,000 షేరు ధనము చెల్లించి యున్నారు.

సొసైటీ బైలాస్ ప్రకారము రెండు విధములైన షేరు హోల్డర్లు వుంటారు—చెరకు సప్లయి చేయువారు-సప్లయి చేయని వారు చెరకు సప్లయి చేసిన మెంబర్ల మండి సొసైటీ వారు టన్ను ఒక్కంటికి రూ. 5లు తక్కువ కాకుండా వసూలు చేయుదురు. అది క్రిఫ్ట్ డిపాజిటు అట్లు వసూలు చేయబడిన మొత్తం మెంబర్ల అకౌంటుకు జమకాబడి ఆమొత్తం రూ. 100/—అయిన తరువాత దానిని అదనపు షేరు ధనముగా మార్చబడును. అట్లు మార్చి బడిన అదనపు షేరు మొత్తం నాన్—సప్లయి షేర్లుగా పరిగణింప బడును. సదరు మొత్తమును సప్లయి షేరు ధనముగా పరిగణింప వీలు లేదు.

1978-79 సీజనుకు మెంబర్లు సగటున 8 మెట్రిక్ టన్నుల వంతున చెరకు సప్లయిచేయవలసి యున్నది. ప్రస్తుత షేరు ధనము 8 టన్నుల వంతున తక్కువగా వున్న మెంబర్ల వద్ద నుండిమాత్రమే సొసైటీ వారు అదనపు షేరు ధనమును వసూలు చేయుచున్నారు.

సొసైటీ వారు 6 లక్షల విలువైన 6200 ఎరువుల బస్తాలు 2000 సభ్యులకు పంపిణి చేసినారు. 1977-78 సంవత్సరములో ఎక్కువ రోజులు గానుగ

వాడుట చేతను, 1978–79 సీజనుకు ఎరుపుల పంపిణి మరియు సభ్యుల వద్ద నుండి అగ్రిమెంట్లు తీసికొనుట ఆలస్యముగా అనగా 7–9–1978 తేదీ నుండి ప్రారంభించినారు.

(శ్రీ పి. శ్రీరామమూర్తి :—ట్రిప్ట్ డిపాజిట్లు 60 లక్షలు వుంది. నాన్ పవ్లయి షేర్ క్రింద వుంచుతున్నారు. షేర్ సప్లయి క్రింద రాదు. అముదాలవలస షుగరు ఫ్యాక్టరీ ఎక్స్‌పెన్షన్‌కు వర్మిషను రాలేదు. 25 లక్షల మేరు కేపిటల్ వుంది, దాని ప్రకారం కొంత ఎడిషనల్ షేర్ ఇచ్చి రేపు షేర్ క్రింద కన్వర్టు చేస్తామంటే రైతులు కడుతారు. లోగడ తీసుకున్నదానికి యింటరెస్ట్ పే చేయకుంటే రిప్రజంటు చేశారు. ఇప్పుడు తీసికునే ఎమౌంటును షేర్ కేపిటల్‌గా కన్వర్టు చేస్తామని మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాము.

(శ్రీ కె. బి. నర్సప్ప :—చేయడానికి ప్రయత్నం చేస్తాం.

(3) re: Possibility of general strike by jute Mill workers for interim relief.

కార్మిక ఉద్యోగవనతిశాఖ మంత్రి (శ్రీ జి. వెంకటస్వామి) :—ఈ క్రింది అంశాలు పరిశీలించడానికి ప్రభుత్వం యజమానులు, ఉద్యోగుల ప్రతినిధులు ఎనమండుగురుతోను ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులతోను ఒక జనపనార విషయాల కమిటీని ఏర్పాటు చేసింది.

1. అంశకాలిక పనివారు మరియు సిబ్బంది కలుపుకొని పరివారి వేతనాలు సవరించుట;

2. వినియోగదార్ల ధరలసూచి పాయింటు ప్రకారం తటస్థీకరణ యొక్క రేటు కలుపుకొని అందరు పనివారు మరియు సిబ్బంది యొక్క కరువు భత్యం సవరించుట;

3. వర్కు లోడ్లు మరియు పని షరతులు;

4. సిబ్బందిని కలుపుకొని పని వారందరికి మధ్య కాలిక సహాయం;

5. ఇతర సర్వీసు షరతులు.

5–8–77 తేదీగల జి.ఒ. యొక్క ఉత్తరువు తేదీ నుండి మూడు నెలల లోగా కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి పంపించాలి.

ఈ లోగా, రాష్ట్రంలోని జనపనార మిల్లుల పనివారు (వేతనాల సవరణ) 12-20 p.m. కరువుభత్యం సవరణ మున్నగునవి కోరుతూ 15–9–1978 తరువాత ఏ రోజు నుండైనా సమ్మె చేయగలమని నోటీసు ఇచ్చారు.

జనపనార విషయాల కమిటీకి చెయిర్మన్‌గా ఉన్న లేబరు కమీషనరు 1978, సెప్టెంబరు 28, 24 మరియు 26 తేదీలలో సమావేశాలు జరిపాడు. పరస్పర చర్చలు ఫలితంగారు లేబరుకమీషనరు మధ్యవర్తిత్వం వహించినందువల్ల జనపనార

మిల్లుల యాజమాన్యాలకు, యూనియన్లకు మధ్య ఈ క్రింది ఒప్పందం జరిగింది.

1. ఆయా కంపెనీలు 1-2-1978 నుండి నెలకు రూ. 18 చొప్పున 31-7-1978 వరకు అదనపు కరువు భత్యం చెల్లిస్తాయి. లేబరు కమీషనరు కార్యాలయం సూచించిన విధంగా ప్రస్తుత ధరల సూచీ సంఖ్య ప్రకారం కరువు భత్యం వర్తిస్తుంది ఏదేమైనప్పటికి, అవాస్తవమైన వినియోగదార్ల ధరల సూచి సంఖ్య (811)కి దిగువ ఉన్నప్పుడు, ఆ విషయం కోర్టు విచారణలో ఉన్నందువల్ల యాజమాన్యం కరువుభత్యంలో ఎట్టి మార్పుచేయదు.

2. యాజమాన్యాలు, "దీపావళి"లోగా కరువు భత్యం బకాయిలు చెల్లిస్తాయి.

2. జనపనార విషయాల కమిటీ జయప్రదంగా పనిచేసేటందుకు తగిన పరిస్థితి కలుగజేయడానికి, ఆన్ని విషయాలను కమిటీ పరిష్కరించడానికిగాను యాజమాన్యాలు ప్రతి పనివానికి తిరిగి రాబట్టుకోదగిన గరిష్ఠ అడ్వాన్సుగా రూ. 100 చెల్లించడానికి ఈ క్రింది షరతులకు లోబడి అంగీకరించడం జరిగింది

1. ఈ అడ్వాన్సు "దసరా"లోగా ఆనగా 10-10-1978 లోగా చెల్లించ బడుతుంది.

2. ఏ కారణం చేతనయినా జనపనార విషయాల కమిటీ పొడిగింపబడిన ఎడల మరియు వివిధ అంశాలపై ఎట్టి పరిష్కారం జరుగని యెడల 10-1-1979న యాజమాన్యాలు వారి శాశ్వత పనివారికి తిరిగి రాబట్టుకోదగిన ఇంకొక రూ. 50 (యాభై రూపాయలు మాత్రమే) అడ్వాన్సు ఇస్తాయి. బాడ్లీలు, అపెంటీసు వంటి ఇతర వర్గాలకు అందుకు తగినట్లుగా ఆ అడ్వాన్సు చెల్లించబడుతుంది.

3. జనపనార విషయాల కమిటీ సమక్షంలో వేతన స్వరూపంపై తుది పరిష్కారం కుదరని యెడల యాజమాన్యాలు, మరియు యూనియన్ల మధ్య అడ్వాన్సులు తిరిగి రాబట్టే విషయం చర్చించబడి, నిర్ణయించ బడుతుంది.

4. ఏ ఫ్యాక్టరీలోగాని ఇటీవల ఆదివారం పని నిలిపివేయబడిందో, అనగా, వెల్లిమర్ల, భజరంగ్ జూట్ మిల్స్‌లో అది వెంటనే పునరుద్ధరించబడుతుంది.

5. పై ఒప్పందం దృష్ట్యా, యూనియన్లు, పనివారు సమ్మె చేయకుండా ఉండడానికి అంగీకరించారు.

(శ్రీ జి. వీరాంజనేయ శర్మ (గుంటూరు-2) :—వారు ఏర్పాటుచేసిన వేజ్ కమిటీలో ఇంటీరియం రిలీఫ్ అనేది ఒక అంశం. ఆ ఇంటీరియం రిలీఫ్ విషయం

చర్చలు జరిగిన తరువాత కమీషనరుగారు నెలకు 20 రూపాయలు చొప్పున ఇమ్మని సూచన చేసారు. ఆ సూచనను వర్కర్సు ఆమోదించారు. మేనేజిమెంటువారు కూడా ఆమోదిస్తే ఫైనల్‌గా ఒక డెసిషనుకు రావడానికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. తరువాత ఒక రాజీ కుదిరిందని అన్నారు. కుదిరితే మంచిదే. సమ్మె జరగకపోతే సంతోషించే వాళ్లలో మేమూ ఉన్నాము. సంతోషిస్తాము. సమ్మె జరుగకపోయినా ఆ వేజ్ కమిటీకి కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్టు క్రింద ఉన్న పవర్సును నెట్టు చేస్తే ఆ వేజ్ కమిటీ బాగా పని చేస్తుందని, ఆ వేజ్ కమిటీ ఒక తీర్మానానికి రావడానికి అవకాశం ఏర్పడుతుందని, దానిమీద ఒక స్టేట్‌మెంటు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కోరటాల సత్యనారాయణ :—అధ్యక్షా, మొదట చేయవలసినది వేతనాలను పునర్నిర్ణయించాలి. తరువాత డి. ఎ ఇవ్వమనేది ప్రధాన విషయం. వర్కర్సు తోను, యాజమాన్యం తోను లేబరు కమిషనరుగారు సంప్రదించి ఇంటిరియం రిలీఫ్ క్రింద నెలకు 20 రూపాయలు ఇమ్మని చెప్పారు. దానికి కార్మిక ప్రతినిధులు అంగీకరించారు. యాజమాన్య ప్రతినిధులు నిరాకరించి వెళ్ళిపోయారు. ఈ రోజున జరిగిన ఒడంబడికను కార్మిక నాయకులు అంగీకరించినప్పటికి కార్మికులలో అసంతృప్తి తీవ్రంగా ఉందని మనం గమనించాలి. వేరు ఇస్తున్నటువంటి డబ్బు అడ్వాన్సుగా ఇస్తున్నారు. ఈ నాడు వేతనాలలో ఏమాత్రమూ పెంపుదల లేకుండా అడ్వాన్సుగా ఇచ్చి తిరిగి రాబట్టుకోవడానికి యాజమాన్యములకు అవకాశం ఉంది. 100 రూపాయలు అడ్వాన్సు ఇచ్చినందుకు ఆదివారం పని చేయాలని ఒక రకమైన షరతును పెట్టారు. ఈ వేజ్ లేబరు కమిషనర్ గారి ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటి, లేబరు డిపార్టుమెంటు కూడా దీనిలో భాగస్వామ్యులుగా చాలా విచారకరమైన విషయం. అంతకుముందు కార్మికులు ఆదివారం పని చేయడం లేదు. ఈనాడు చట్టరీత్యా కూడా ఆదివారం పని చేయవలసిన అవసరం లేదు. లేబరు కమిషనరు అధ్వర్యంలో ఏర్పడిన కమిటి ఆదివారం పనిచేయండని చెప్పడం విచారకరం. ఈ ఒడంబడిక జరిగినప్పటి నుంచి అశాంతికి, అందోళనకూ కారణం అవుతుందని మనవిచేస్తూ ఈ విషయాన్ని కార్మిక శాఖామాత్యులు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి :—యూనియన్ వారు, మేనేజిమెంటు ఒప్పుకున్న విషయం నేను చెప్పాను. ఆదివారం నాడు పని చేస్తామని వారు ఒప్పుకున్నారు. నేను లేబరు కమిషనరుకు అప్పగించాను. అసలు జూట్ మిల్ కమిటికి మినిస్టరు చైర్మన్‌గా ఉండేవారు. ఈసారి కమీషనరును చైర్మన్ చేసి మళ్ళీ ఏమైనా అప్పీల్ ఉంటే నేను కన్సిడర్ చేయవచ్చు అనే ఉద్దేశంతో లేబరు నాయకులతో మాట్లాడిన తరువాత ఆ ఒప్పందం చేసాము. గౌరవాభ్యులు అనేది నిజం. 20 రూపాయలు ఇవ్వాలనే డెసిషను కమీషనరుగారు ఇచ్చారు. దానికి మేనేజిమెంటు ఒప్పుకోకుండా

పోయిన సంగతి నిజం. వారిని పిలిచి మాట్లాడి ఏదో ఒక అగ్రిమెంటుకు రావాలనే ప్రయత్నంతో అగ్రిమెంటు చేసారు. దానిలో అన్ని యూనియన్సువారు సంతకాలు పెట్టారు. అందుచేత దీనిపైన ఇంకా ఎక్కువ చర్చ చేయడం మంచిది కాదు. వారికి ఈపేళ కాకపోయినా రేపు అయినా వేజ్ ఫిక్సేషను అవుతుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—వారు చెప్పిన ప్రకారంగా మంత్రిగారు అప్పీలేట్ అథారిటి. స్టాయిక్ అనే ప్రతిపాదన ఎప్పుడు వచ్చింది? Consequent on the failure of the management to comply with the advice of the Labour Commissioner, ఇప్పుడు తీసుకున్న నిర్ణయం మేనేజిమెంటుకు ఒక రకంగా లొంగిపోయినట్లు ఉంది. కార్మికులు తప్పకుండా అప్పీల్ లోకి వస్తారు. అప్పీల్‌లోకి వచ్చినప్పుడు అయినా దయచేసి గౌరవనీయులైన మంత్రిగారు కార్మికుల ప్రయోజనాన్ని కాపాడతారా?

(శ్రీ జి. వెంకటస్వామి :—తప్పకుండా.

PAPERS LAID ON THE TABLE

12-30 p.m.

1. re: Annual accounts on the working of A.P.S.F. Corporation for 77-78.

Sri G. Raja Ram (Minister for Finance) :—Sir, on behalf of the Chief Minister, with your permission, I beg to lay on the Table of the House, a copy of the Annual Accounts on the working of the Andhra Pradesh State Financial Corporation for the year 1977-78 along with the Auditor's Report, in compliance with sanction 38 (3) of the Financial Corporation Act 1951.

2. re: Annual accounts and Audit Report of the A.P., Ag. University for the year 74-75.,

Sri G. Raja Ram :—Sir, with your permission, on behalf of the Minister for Agriculture, I beg to lay on the Table of the House, a copy of the Annual Accounts and Audit Report of the Andhra Pradesh Agricultural University for the year 1974–75 as required under Sub-section (2) of Section 37 of the Andhra Pradesh Agricultural University Act, 1963.

Mr, Deputy Speaker :—Papers laid,

PAPERS PLACED ON TEH TABLE

re: Summary of main conclusions & Recommendations of the Committee on Taxation of Agri. Wealth & Income

Sri G. Raja Ram: —Sir, with you permission, on behalf of the Minister for Revenue, I beg to place on the table of the House a copy of the Summary of the main conclusions and recommendations of the Committee on Taxation of Agricultural Wealth and Income headed by Dr. K.N. Raj, in pursuance of an assurance given by him

while answering the L.A.Q., No: 679 (Starred) on 8—9—1978.

Mr. Deputy Speaker: —Paper placed.

GOVERNMENT BILLS.

THE ANDHRA PRADESH APPROPRIATION (NO. 3) BILL, 1978. (L.A. BILL No.33 of 1978)

Sri G. Raja Ram : —Sir, I beg to move:

"The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1978 be taken into consideration".

Mr. Deputy Speaker : —Motion moved.

(Pause)

The question is:

"The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1978 be taken into consideration".

Motion was adopted.

Sri G. Raja Ram : —Sir, I beg to move:

That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1978 be passed.

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

" That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1978 be passed."

The motion was carried and the Bill was passed.

ANDHRA PRADESH APPROPRIATION (No. 4) BILL, 1978) (L.A. BILL OF 34 OF 1978)

Sri G. Raja Ram : —Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1978 be taken into consideration".

Mr. Deputy Speaker : —Motion moved.

(Pause)

The question is:

"The Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1978 be taken into consideration.

Motion was adopted.

Sri G. Raja Ram : —Sir, I beg to move:

" That the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1978 be passed."

Mr. Deputy Speaker : —Motion moved.

(Pause)

The question is:

That the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1978 be passed.

The Motion was adopted and the Bill was passed.

12-30 p.m. ANDHRA PRADESH APPROPRIATION (No. 5) BILL, 1978.
(L.A. BILL, OF 35 OF 1978.)

Sri G. Raja Ram : —Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 5) Bill, 1978, be taken into consideration.

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

The question is :

The Andhra Pradesh Appropriation (No. 5) Bill, 1978, be taken into consideration.

Motion was adopted.

Sri G. Raja Ram : —Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 5) Bill, 1978 be passed."

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

The question is :

That the Andhra Pradesh Appropriation (No. 5) Bill, 1978 be passed.

Motion was adopted and the Bill was passed.

ANDHRA PRADESH APPROPRIATION No. 6 BILL, 1978.
(L.A. BILL OF 36 OF 1978)

Sri G. Raja Ram : —Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 6) Bill, 1978 be taken into consideration."

Mr. Deputy Speaker : —Motion moved.

(Pause)

The question is :

"that the Andhra Pradesh Appropriation (No. 6) Bill, 1978 be taken into consideration".

Motion was adopted.

re: Legislation for Equal Rights and Opportunities to Women with Men in all Fields of Activity

Sri G. Raja Ram:—Sir, I beg to move

"that the Andhra Pradesh Appropriation (No. 6) Bill, 1978 be passed.

Mr. Deputy Speaker —Motion moved.

(Pause)

The question is

"that the Andhra Pradesh Appropriation (No. 6) Bill 1978 be passed"

The motion was adopted and the Bill was passed.

Non-Official Bill.

The Andhra Pradesh Prevention of Legislators Defection Bill, 1978.

Sri Bhattam Sreeramamurthy: —Sir, I beg to move:

"that the leave be granted to introduce the Andhra Pradesh revention of Legislators Defection Bill, 1978".

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Prevention of Legislators Defection Bill, 1978.

Motion was adopted and the Bill was introduced.

NON OFFICIAL RESOLUTION

re: Legislation for Equal Rights and Opportunities to Women with Men in all fields of Activity.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—అధ్యక్షా, మొన్న నేను మాట్లాడుతూ ఉండగా సభ వాయిదా వేయడం జరిగింది. జనతా పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో స్త్రీలకు సమానమైనటువంటి హక్కులు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా రైట్సు మీద జనతా పార్టీ మేనిఫెస్టోలో ఈ విధంగా చెప్పబడి ఉంది.

"Women constitute half of the population of our country, No progress is possible if their Problems and interest do not receive due attention. The Janata Party believes in the equality of all citizens. It will therefore ensure the woman equal remuneration and equal opportunities in all walks of life. The education and training of women and their status in every sector of employment including the House-hold sector must receive a special attention. The drudgery of domestic work must be

relieved and simple convenience provided, Dowry is a social evil, That must be routed out completely and the party will give due consideration to the many valuable suggestions containing in the recently published Report on the 'Status of women in India, ఒక పొరబాటు అభిప్రాయము కలిగిస్తున్నారు. ఏమిటంటే జనతా పార్టీ స్త్రీలకు వారి హక్కులకు వ్యతిరేకం అని చెప్పేటటువంటిది. ఇది చాల పొరబాటు స్త్రీల హక్కులకొరకు సంపూర్ణమైనటువంటి హామీని ఇవ్వడమే కాకుండా ఈ మధ్యనే ఒక సెమినారు జరిగింది. అన్ని డిపార్టుమెంటులద్వారా ఈ సమస్యకి సంబంధించినటువంటి కార్యక్రమాలు అమలు జరపడానికి కూడా కృషిచేస్తున్నారు. ఏ దేశం యొక్క ప్రగతిని అయినా అభివృద్ధిని అయినా ఆ దేశంలో స్త్రీల యొక్క స్థానాన్ని బట్టి జడ్జి చేస్తారని చెప్పి మహాత్మాగాంధీ గారు చెప్పడం జరిగింది. అదే విధంగా వివేకానంద Can you better the condition of the women ? అని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. Then there will be scope for your well being otherwise you will remain as backward as you are now. మహాత్మాగాంధీగారు కూడా సమాజం అనేది ఒక బండితో పోల్చారు. దానికి రెండు చక్రాలు స్త్రీలు పురుషులు. ఇందులో ఏ ఒక చక్రము పని చేయకపోయినా ఈ బండి ముందుకునడవదు అని వారువెప్పడం జరిగింది. ఇది కొత్తసమస్య ఏమీ కాదు. స్త్రీల అధికారాల గురించి ఒక కాంట్రోవర్సీ అంటూఉండడానికి అవకాశం లేదు. ఎందుకంటే ఈమధ్య జరిగిన అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో గానీ ఐక్యరాజ్యసమితిలోగానీ చేసిన తీర్మానాలనుబట్టి ప్రపంచంలో ఉండే స్త్రీలందరకు 12-40 p. m. సమానమైన హక్కులు, అవకాశాలు కల్పించాలి అనేది నిర్వివాదమైన అంశంగా అందరూ వప్పుకోడం జరిగింది. స్త్రీలకు సమానమైన హక్కులు ఇవ్వాలనేటటువంటి విషయంలోగారి తీర్మానానికి అందరి సమర్థన ఉంటుంది. అసలు ఎందుకు ఈ హక్కులు అంటే :-All humanbeings are born free and equal in dignity and rights and that everybody is entitled to all the rights and freedom setforth therein without distinction or any kind, including any distinction as sex. సెవెంత్ నవంబర్ 1967 లో పాస్ చేసింది. అదే విధంగా కాన్‌స్టిట్యూషన్ ప్రియాంబిల్‌లో కూడా ఈవిధంగా డిక్లేర్ చేయడం జరిగింది. మన కాన్‌స్టిట్యూషన్‌లో ఉన్న అధికారాలు మనకు ఉన్నవి. అంతేకాకుండా ప్రపంచంలో ఇతర సోదరీమణులకు అధికారాలకొరకు కూడా మన దేశంలో స్త్రీలకు క్లేమి చేయడం జరిగింది. Preamble emphasises not only the discrimination against women is unjust ఎందుకు డిస్క్రిమినేషన్ ఉండకూడదు, ఇది అన్యాయం, ఇది అకర్మిం కాబట్టే ఈ డిస్క్రిమినేషన్ అనేది స్త్రీలు వేరు పురుషులు వేరు, పురుషులకు ఉన్న అధికారాలు స్త్రీలకు ఉండకూడదు అనడం అన్యాయమని చెప్పి రికమండ్ చేయడం వల్లనే ఈ ప్రియాంబిల్‌లో ఈ విధంగా చెప్పడం జరిగింది. and it is unjust and incompatible with human dignity

and With the welfare of the family and of society. స్త్రీల ట్రీట్ మెంట్ విషయంలో మానవత్వానికి, గౌరవానికి భంగకరంగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఈ విధంగా అందరికి సమానమైన అధికారాలు ఇవ్వడం జరిగింది. that women's full services and talents are needed alongside of those of men. ఒక్క పురుషులు మాత్రమే ఈ దేశాన్ని ఉద్ధరించగలుగుతారు అంటే అది పొరబాటు. స్త్రీలలో వున్న శక్తి కూడా దేశ అభివృద్ధికి, భవిష్యత్తుకు ఉపయోగించుకోవాలి అని చెప్పి ఇవి కూడా అంగీకరించడం జరిగింది. and for the and complete development of the country, the welfare of the world and for the cause of peace, the Assembly proclaims that the declaration ensures the Universal recognition in Law and in place of priniples of equality of men and women discrimination against women, denying or limiting as it does. Their equality of right with men is found unjust and constitute an offence against human dignity.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన రాజ్యాంగంలో కూడా వీటిని పొందుపరచడం జరిగింది. ఇతర దేశాలలో స్త్రీలు తమ హక్కులకోసం పెద్ద పోరాటాలు సల్పాల్సి వచ్చింది. వారికి అప్పుడు వోటింగ్ హక్కు కూడా లేని పరిస్థితులలో వాళ్ళు సేఫ్రగాడ్ మూమెంట్ అని పెద్ద మూమెంట్ లేవదీసి వోటింగ్ హక్కు పంపాదించుకోగలిగారు. మన దేశంలో స్త్రీలు స్వాతంత్ర్య సమరంలో వారు వహించిన ప్రముఖమైన పాత్ర, వారు చేసిన త్యాగాలు మొదలయిన వాటివల్ల మన భారత రాజ్యాంగంలోనే వారికి సమానత్వం పొందుపరచడం జరిగింది. రాజ్యాలను నిర్ణయించడంలో, ప్రభుత్వాలను నిర్ణయించడంలో ప్రజలను ఎన్నుకోవడంలో పురుషులతో పాటు స్త్రీలకు సమానమైనటువంటి వోటింగ్ హక్కు ఇవ్వబడింది. అదే విధంగా స్త్రీలకు ఆర్టికల్ 14,15,16 లలో Equality of opportunity in matters of public employment. డిస్క్రిమినేషన్ వుండకూడదని ఈ విషయాన్ని అందులో పొందుపరచడం జరిగింది. అప్పటినుంచి కూడా పోగ్రెస్ చాలా తక్కువ వున్నప్పటికీ అనేక చట్టాలు అమలు పరచడం జరిగింది. మన భారత దేశం స్వరాజ్యం పొందకముందు కొన్ని చట్టాలు అమలులో వున్నాయి. 1804లో ఒక బిల్లు పాస్ చేశారు. వతీసహగమనం అనే ఒకక్రూరమైన ఆచారం వుండేది. భర్తచనిపోతే భార్యనుబలవంతంగాఆ చితిపై పాశవెయ్యడం అది. అలాంటి దాన్ని రాజారామమోహనరాయ్ లాంటి పంక్తి ఆ రోజులలో ఉన్న పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని ఒక చట్టాన్ని తెచ్చి దీనికి పోరాడటం జరిగింది. దీనిని ఎబాలిష్ చేయించడం జరిగింది. దానివే రెగ్యూలేషన్ పేట్ అంటారు. declaring Sathi or self-immolation of widows illegal. Similarly, Hindu widow's Re-marriage Act, 1856-Indian Divorce Act - 1859 and Married Women Property Act.——ఈ విధంగా

స్వాతంత్ర్యానికి ముందు కొన్ని చట్టాలు ఉన్నా స్వాతంత్ర్యం తరువాత అనేక చట్టాలు తీసుకురావడం జరిగింది. వీటి అన్నిటి వల్లనే అవుతుందని కాదు. కొంత వరకు ముందుకు పోగలిగామనే సంతృప్తి. ముందుకు పోవలసింది చాలా ఉంది. నెహ్రూ అన్నట్లు ఆండ్ మైల్స్ టు గో, మైల్స్ టు గో అని ఇప్పుడు మార్గం చాలా అగమ్యగోచరంగా ఉన్నప్పటికి, చాలా అంధకారబంధురంగా ఉన్నప్పటికి ఇంకా మనం చేరవలసిన గమ్యస్థానం చేరడానికి చాలా వ్యయప్రయాసలకు లోనుకావలసియుంటుంది. అప్పుడే మనం ఈ సమానత్వం అనే గమ్యం చేరుకోగలుగుతాము. 1954లో స్పెషల్ మేరేజి ఏక్టు, హిందు మేరేజి ఏక్టు, హిందు మైనారిటి ఏక్టు ఈవిధంగా పార్లమెంటులో అనేక చట్టాలు పాస్ చేయడం ద్వారా కొంతవరకు స్త్రీలకు స్వాతంత్ర్యాన్ని కలిగించగలిగారు. నెహ్రూగారు హిందు కోడ్ బిల్లు పాస్ అయ్యేప్పుడు ఎంతో వ్యతిరేకత కొన్ని సెక్షన్లనుంచి ఎదుర్కొవలసి వచ్చింది. అయినప్పటికి ధైర్యంగా ఆయనకు స్త్రీల స్వాతంత్ర్యం పైన ఉన్నటువంటి గాఢమైన నమ్మకం వల్ల అయన వాటినన్నిటిని ఎదరించి ఆ చట్టం పాస్ అయ్యేట్లు చూడలిగారు. అదేవిధంగా Womens, emancipation and equality is part of ourright to property గురించి ఏదో చెబుతారు. ఆడ వాళ్లకు కూడా హక్కు ఇచ్చినట్లయితే మిగిలేది ఏమిటి భూమి వంచడానికి అని. సీలింగ్‌లో తగ్గించినప్పటికి కూడా అన్యాయం అనేది జరగకూడదు. ఎందుకంటే హిందు సక్సెషన్ ఏక్టులో పూర్తి ఆస్తి హక్కులు ఇయ్యలేక పోయానే అని నెహ్రూ బాధపడ్డారు. ఎంతో కొంత వరకు సౌకర్యం కలిగించగలిగాను గాని పూర్తి హక్కులు నేను ఇవ్వగలిగితే ఎంతో సంతోషించేవాణ్ణి అని అన్నారు. ఇప్పుడు కొత్తగావచ్చిన ల్యాండు రిఫారమ్సుగా గట్టిగా అమలుచేయాలని వాదించే వారిలో నేను ఒకడిని. స్త్రీలకు ఇదివరకు ఉన్నఅధికారాలు కూడా నెహ్రూఇచ్చిన అధికారాలు కూడా కొన్ని లేకుండా పోయాయి. అంటే స్త్రీకి మళ్లా ఈ ఎకనమిక్ ఇమాన్సిపేషన్ ఉంటేనే స్త్రీకి స్టేటస్ పెరుగుతుంది. అధికారాలు తీసివేయడంవల్ల శాశ్వతంగా మళ్లా ఒకరిపైన ఆధారపడి బ్రతకవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ చట్టం సెంటర్ చేయవలసినమాట నిజమే. ఇంతకాలంగా వాదిస్తూ వచ్చినా చేయ లేదు. మళ్ళీ మనం ఒకసారి తీర్మానం చేసి ఈ హిందు సక్సెషన్ ఏక్టు మార్చి పురుషులతోపాటు స్త్రీలకు కూడా ఆస్తి హక్కు కలిగించాలని, కావాలంటే సీలింగులో పొలం తగ్గించవచ్చును గాని స్త్రీలకు సమానమైన హక్కులు మాత్రం ఇవ్వాల్సిందని కోరుతున్నాను. మేజర్ బోయ్‌కి షేర్ ఉంది, కాని మేజర్ గరల్‌కు షేర్ లేదు, ఒకే తల్లిదండ్రుల పిల్లలకు. పురుషులకు హక్కు ఇచ్చినప్పుడు స్త్రీలకు హక్కు ఇవ్వకుండా చేయడం అనేది న్యాయం కాదు. నేను కొన్ని సూచనలు ఈమేరకు ఇవ్వదలుచుకున్నాను. హిందు సక్సెషన్ ఏక్టులో రెండు ఉన్నాయి. దయాభాగా, మితక్షరా అని రెండు పద్ధతులు అమలులో ఉన్నాయి. మితాక్షర మన పార్లమెంటులో ఉంది రెండు రాష్ట్రాలలో తప్ప. బెంగాలు, అస్సాంలో దయాభాగా ఉంది. అక్కడి పురుషులతో పాటు స్త్రీలకు సమానమైన హక్కులకు చట్టం ఉంది. మితాక్షరలో ఆ అధికారం లేదు. ఇప్పుడు స్టేటస్

ఆఫ్ ఉమన్ కమిటీ కూడా Recommendation on the stateus of women to abolish right by birth and to convert Mithakshra.—అంటే ఈ మిథాక్షర ఇతరచోట్ల ఏదైతే అమలులో ఉందో దానిని మళ్ళీ దయాభాగ పద్ధతికి మార్చ వలసిందని చెప్పి నేటన్ ఆఫ్ ఉమెన్ కమిటీ సలహా ఇచ్చిందో దానిని స్వీకరించి, ప్రభుత్వం దానికి తగిన విధంగా హిందూ సక్సెషన్ ఏక్టులో ఎమెండ్ మెంటు తీసుకు రావలసి యుంటుందని చెప్పవలసి ఉంది. ఇప్పుడు ఈ హిందూ సక్సెషన్ ఆక్టు యొక్క సెక్షను 6 ఎమెండు చేయవలసి ఉంది. తగిన విధంగా ఎమెండు చేయాలి. లేకపోతే ఆడలు ఈ సెక్షనే అనవసరం అనుకుంటే దీనిని డిలెట్ చేయవలసి ఉంటుంది. ఇదివరకటి చట్టాలే కాకుండా మైనింగు రంగములోను, లేబర్ ఫీల్డులోను వచ్చిన కొన్ని చట్టములు సక్సెషన్ ఆఫ్ ప్రాపర్టీ విషయంలో కొన్ని కొత్త చట్టాలను కూడా ప్రభుత్వం తీసుకు వచ్చినట్లయితే స్త్రీలకు సమాన హక్కులు కల్పించే దానికి కొంతవరకు దోహదం చేయగలమని నేను భావిస్తున్నాను. వేటన్ కమిటీ ఎన్నో చట్టాలను ఎమెండు చేయాలని సూచనలు ఇచ్చింది. దానిలో హిందూ మారేజ్ ఆక్టు విషయంలో కూడా కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా కంపల్సరీ రిజిస్ట్రేషన్ ఆఫ్ మేరేజెస్ విషయంలో కూడా కొన్ని సూచనలు ఇచ్చింది. ఎడాప్షన్, గార్డియన్‌షిప్, మెయిన్‌టెనెన్సు మొదలైన వాటి గురించి చేసిన సూచనలను గురించి నేను ఇక్కడ చెప్పేదానికి వ్యవధి చాలదు కాబట్టి వీటిని అన్నిటిని కూడా దృష్టిలో పెట్టుకొని సరయినటువంటి సవరణలు తీసుకువచ్చినట్లయితే స్త్రీల స్టేటస్ పెరగుతుందని, న్యాయమైనటువంటి సమానత్వం అనేది లభిస్తుదని నేను భావిస్తున్నాను. ఎంప్లాయిమెంటు విషయంలో కూడా అనేక మాచలు ఇవ్వడం జరిగింది. ఎంప్లాయిమెంటు విషయం తీసుకున్నట్లయితే మనకు చట్టములో ఈక్వాలిటీ ఆఫ్ అపర్చూనిటీ పేరుకి ఉన్నప్పటికి ఈ అపర్చూనిటీస్ అందరికి సమానంగా ఉన్నట్లుగా మనకు గోచరించడం లేదు. ఉద్యోగాల కోసం అనేక మంది స్త్రీలు అప్లికేషన్లు పెట్టుకొన్నా ఏదో ఒక విధమైన నెపంతో వాటిని తీసుకోకపోవడం జరుగుతూ ఉంది. అందుచేతనే కొత్త రిజర్వేషను వీరికి ఉండాలి. న్యాయముగా వీరికి వచ్చేది గాక కొంత రిజర్వేషను-ఇంత పెరసంటేజి అని ప్రత్యేకంగా పెట్టి వీరిని తీసుకోవాలి. ఆ విధంగా చేస్తే ఒక విధంగా లోపం భర్తీ చేయగలమని నేను భావిస్తున్నాను ఎంప్లాయిమెంటు విషయంలో స్త్రీల పెరసంటేజి ఏ విధంగా పడిపోయింది అన్నది స్టాటిస్టిక్సు తీసుకుంటే మనకు తెలుస్తుంది 1961–1971 స్టాటిస్టిక్సు చూస్తే—రూరల్ ఏరియాలలో 1961 స్త్రీలు 50.10 శాతం ఉంటే 1971లో 18 84 శాతం ఉన్నారు. అదే విధంగా అర్బన్ ఏరియాలలో 1961లో 88.88 శాతం ఉంటే 1971లో 9.25 శాతానికి వచ్చారు. ఈ విధంగా agriculture labourers. livestock, mining, quarry, households రంగాలలో there is deterioration, there is a fall in the employment of women. మరి ఇది ఎందుకు జరుగుతోంది అంటే స్త్రీలను రిక్రూట్ చేయడంలో ఏదో ఒక నెపం పైన - వీరు

12-60 p. m.

కాలవు మీద పోతారని—మొదలైనవి చెప్పి రిక్రూట్ చేయడం జరగడంలేదు. ఈ రిక్రూట్ చేసుకోవడంలో కొంత శ్రద్ధ తీసుకొని దానిని ఫుల్ ఫూర్తిఫ్ చేసి ఏకారణం చేత ఉద్యోగాల కోసం స్త్రీలను రిక్రూట్ చేయడం లేదో — ప్రమోషన్‌ల విషయంలో ఈ మధ్యన నేను ఒక చోట చదివాను. మద్రాసులో సమర్థవంతురాలైన ఒక లేడీ ఇంజనీరుకు కొంత కాలం క్రితం ప్రమోషన్ ఇవ్వడానికి ఇష్టపడలేదు. అంటే స్త్రీలు సమర్థవంతంగా పనులు నిర్వహించలేరా ? సమర్థులైన స్త్రీలు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు ఉన్నారని చాలా మంది ఒప్పుకుంటున్నారు. స్త్రీ అయినంత మాత్రాన ఎందుకు డిస్‌క్రిమినేషన్ చూపిస్తున్నారు ? మొదట్లో స్త్రీలను ఐ. ఏ ఎస్. కి తీసుకోడానికి చాలా రిస్ట్రిక్షన్స్ పెట్టారు. రిక్రూట్ చేసుకుంటాము కాని ఎప్పుడుపడితే అప్పుడు పంపిచేస్తామని అన్నారు. ప్రమోషన్లలో కూడా డిస్‌క్రిమినేషన్ చూపించడం జరుగుతోంది ఈ సమస్యను నేను పార్లమెంటులో లేవదీసినప్పుడు కొన్ని తర్జనభర్జనలు జరిగిన తరువాత అప్పటి ప్రధానమంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ ఈ డిస్‌క్రిమినేషన్ తీసి వేస్తామని ప్రకటించడం జరిగింది. రిక్రూట్‌మెంటు విషయంలో ఎంప్లాయిమెంటు ఎక్సేంజిలలో సెపరేట్ సెల్సు పెట్టాలని ఇంటర్ సేషనల్ ఉమెన్సు ఇయర్‌లోను అంతకుముందు చెప్పడం జరిగింది ఈ ప్రత్యేకమైన సెల్సు పెడితే స్త్రీలకు ఉద్యోగాలు కల్పించడంలో ఏ ఏ ఉద్యోగాలలో వారికి అవకాశాలు ఉన్నాయి. వాటిని వారు ఎలాగ ఉపయోగించుకోవాలో అన్న విషయ లో అన్ని డిపార్టుమెంటులకు మధ్య ఒక కోఆర్డినేషన్ డిపార్టుమెంటు ఉండాలి. ఇంటర్ డిపార్టుమెంటు, మినిస్ట్రీ ఆఫ్ కోఆర్డినేషన్ కమిటీ అనేది సెంట్రల్‌లో ఉంది. ఆ కమిటీ ఇక్కడ ఉందో లేదో నాకు తెలియదు. దాని పని ఏమిటంటే/— To consider the proposals sanction and recommend on the status of women in India-to make appropriate recommendations to hasten total involvement of women in talks of social development and total reconstruction, to review implementation of Constitutional provision and to suggest improvement to bring about the co-ordination among various departmental programmes. మరి అటువంటి కమిటి ఇక్కడ మన రాష్ట్రములో లేకపోతే ఉండాలని చెపుతున్నాను. వ్యవసాయంలో నూటికి 80 మంది స్త్రీలు అనాథరైట్ లేబర్‌గా ఉన్నారు. స్త్రీల ఎంప్లాయిమెంటుకు సంబంధించినంతవరకు వీరికి ట్రేడ్‌యూనియన్స్ లేవు. పురుషులైతే ట్రేడ్ యూనియన్స్ ద్వారా ఫైట్ చేస్తారు. వారి హక్కుల కొరకు పోరాడే దానికి స్త్రీలకు అటువంటి ఆర్గనైజేషన్సు లేవు. స్త్రీలకు ప్రతి ట్రేడ్ యూనియన్‌లోనూ ఒక వింగు ఏర్పాటు చేయాలి. స్త్రీలు పురుషులతో సమానంగా పని చేస్తున్నారు. ట్రాన్స్‌ప్లాంటేషను మొదలుకొని హార్ వెస్టింగ్ వైకు వరకు అన్ని పనులలో పురుషులతో సమానంగా పని చేస్తున్నా పురుషులతో సమానంగా కూలి ఇవ్వడం లేదు.

శ్రీ కె. అయ్యపురెడ్డి:—ఆక్టు పాస్ చేసినారు కదా.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—సమానమని ఆక్టు పాస్ చేస్తే సరిపోతుందా డౌరి ఆక్టు కూడా పాస్ చేసారు. మీరంతామీ పిల్లలకు కట్నాలు తీసుకోకుండా పెళ్ళిళ్లు చేస్తున్నారా? ఈక్వల్ వేజస్ ఫర్ ఈక్వల్ వర్క్ అనేది పార్లమెంటులో నేను ఉండగానే పాసయింది. అయితే అది ఎంతవరకు అమలు జరుగుతూ ఉంది? ఇప్పుడు మనము లెక్కలు తీసుకున్నట్లయితే వర్క్ విషయంలో ఏది సమానమైనది, ఏది కష్టమైనది. ఏది నాజూకైనది అనేది నిర్ణయించాలి. ఇప్పుడు ట్రాన్స్‌ప్లాంటేషన్ ఉంది అంటే స్త్రీలు చేయగలరు, అయితే వీరికి వేతనాలు ఎంత ఇస్తున్నారు. పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనాలు ఇస్తున్నారా? డిస్‌క్రిమినేషన్ ఉంటూనే ఉంది. ఈ డిస్‌క్రిమినేషను లేకుండా ప్రభుత్వం ఇంతవరకు చేయలేక పోయింది. అందరికి సమానవేతనాలు ఇచ్చేవిధంగా ఎలా అమలు పర్చాలి? ఈ ఎక్స్‌ప్లాయిటేషన్ ఆఫ్ ఉమెన్ లేబర్ అనేది ఏ విధంగా తీసేస్తారు సోషలిస్టు దేశాలలో స్త్రీలకు ఎన్నో రంగాలలో ప్రాధాన్యం ఇచ్చారు. వాళ్ళను నార్మల్‌గా మేట్ చేస్తున్నారు. కొన్ని ప్రొవిజన్స్ స్త్రీలకు వదలి పెడుతున్నారు. డాక్టర్ వంటి ప్రొఫెషన్స్. సోవియట్ రష్యాలో నూటికి 70,80 స్త్రీలే డాక్టర్స్‌గా ఉన్నారు. మనం పేరుకు చెప్పుకున్నాము, మనది సోషలిస్ట్ కంట్రీ అని. సోషలిస్ట్ కంట్రీ అంటున్నప్పుడు మనంఎందుకు భయపడాలి? ఎకనమిక్ రంగంలో యితర సోషలిస్ట్ దేశాలతోపాటు స్త్రీలకు ఉద్యోగావకాశాలు కల్పించే పనికి మనం జంకవలసిన అవసరం లేదు. ముఖ్యమైనది లా అండ్ ఆర్డర్. ఇప్పుడు సమయం లేదు కాబట్టి నేను అంత చెప్పలేను. ప్రతి డిపార్టుమెంట్‌లో వుమెన్ వెల్‌ఫేర్ ప్రోగ్రామ్‌కు వీటికి సంబంధం వున్నది. కాబట్టి యిది ఒకటి. విద్య విషయంలో బాలుర బాలికల నిష్పత్తి తీసుకున్నట్లయితే బాలికల సంఖ్య యిప్పటికి కూడా చాలా తక్కువ వున్నది దీనిని మనం ఎట్లా యింప్రూవ్ చేస్తాము? డ్రాక్‌వర్డ్ పీరియాస్ వున్నాయి. నిజామాబాద్ కరీంనగర్ లాంటి చోట స్త్రీలు బొత్తిగా చదువురానటువంటి వారు వున్నారు. డ్రాక్‌వర్డ్ పీరియాస్‌లో డ్రాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్స్. అందులో డ్రాక్‌వర్డ్ పాకెట్స్ వున్నాయి. దీనిలో స్త్రీల యొక్క విద్య మరి తక్కువలో వున్నది. కేంద్ర ప్రభుత్వం అడల్ట్ ఎడ్యుకేషన్ క్రింద పెద్ద ఎత్తున అనేక వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని నిర్ణయించినది. దీనిలో స్త్రీల వయోజన విద్యకు ఎంత ఖర్చు పెడతారు? అది డ సూచన చేయాలి. కొఠారీ అనే పెద్ద ఎడ్యుకేషనిస్ట్ చెప్పారు. మన దగ్గర కొంత డబ్బు వున్నది అనుకోండి. ఈ డబ్బులు స్త్రీ విద్యకు వినియోగిస్తారా? పురుషుడి విద్యకొరకు వినియోగిస్తారా అంటే ఆయన ఖచ్చితంగా స్త్రీ విద్యకే వినియోగించాలి అన్నారు. ఎందుచేతనంటే ఒక స్త్రీ విద్యావంతురాలైతే మొత్తం కుటుంబం విద్యావంతులు అవుతారు. దాని వల్ల ప్రయోజనం ఉంటుంది అని చెప్పారు. 1-00 p. m.

హాస్టల్స్ విషయంలో ఫెసిలిటీస్ విషయంలో అనేక సూచనలు ఉన్నాయి. మొన్న విద్యార్థులు వారి సమస్యల గురించి వచ్చినప్పుడు కొందరు విద్యార్థినులు వచ్చారు. దురదృష్టవశాత్తు ఆ హాస్టల్ నా నియోజకవర్గంలో వున్నది ఇప్పటి వరకు వారికి అక్కడ లైట్స్ లేవు. వారు ఎట్లా చదువుకోవాలి ? సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు హాస్టల్స్ ఈ విధంగా వున్నాయి. చదువుకోడానికి కరెంటు లేదు. ఇక్కడ చెప్పుకోడానికి వస్తే లాఠీ దెబ్బలు, జైలు ప్రాప్తం కాని వాటిని వినేది లేదు పేటన్నిటిలో సరైన శ్రద్ధ తీసుకోవాలి. లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎట్లా వున్నదో, స్త్రీలు ఏ విధమైన యిబ్బందులకు గురి అవుతున్నారో మనకు తెలిసినదే. పత్రికలలో రోజూ చూస్తున్నాము ఈ సమస్యను ఏట్లా పరిష్కారం చేస్తాము ? ఏవరో ఉద్ధరిస్తారు, ఏవరో వచ్చి రక్షణ కల్పిస్తారు అంటే అది అయ్యే పని కాదు. కొన్ని స్కూల్స్‌లో జూడో ట్రెయినింగ్ అని ఉంటుంది. జూడో కరాటే అంటే మీకు తెలుసో, తెలియదో? ప్రత్యేకంగా శరీర వ్యాయామము. స్త్రీలు తమకు తాము రక్షించుకోలిగిన ఏర్పాటు చేయాలి. ఒక వైపున అన్ సోషల్ ఏలిమెంట్స్‌ను పుట్ డౌన్ చేస్తూ, ఏవరెవరు దీనికి బాధ్యులో వారి పైన చర్య తీసుకుంటూ, రెండవ వైపున స్త్రీ తన శక్తి పైన తాను నిలబడగలిగి, యిటువంటి దుష్టులు వచ్చినట్లయితే తనకు తాను రక్షించుకోగలిగిన పరిస్థితులు స్త్రీలకు తయారు చేయాలి.

చైర్మన్ :—అబల అని అంటూ ఉంటాము. అబల అనే మాట అనలు నిఘంటువు నుంచి తీసివేస్తే బాగా ఉంటుంది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—థ్యాంక్స్. స్త్రీ అబల అంటే ఒక విధంగా అబల. ఫిజికల్‌గా స్త్రీ అబల కావచ్చు. కాని ఆమె అబల కాదు. మానసికమైన విల్ పవర్, వీటి విషయంలో పురుషుడి కంటే ఏన్నో రెట్లు గొప్పది. ఆమె సబల అని మహాత్మాగాంధి చెప్పారు. స్త్రీ తనకు తాను రక్షించుకోవడం అనేది మనకు కొత్త సమస్య కాదు, మన దేశంలో ఝాన్సీ రాణి తన పిల్లవాడిని వీపున కట్టుకొని కత్తితో యుద్ధం చేసినది. అందుచేత స్త్రీలు తమకు తాము రక్షించుకోలేరు అంటే నిజం కాదు. తమను తాము రక్షించుకోగలిగిన స్థితిలో స్త్రీలను పెట్టాని, మన తోటి సోదరులందరు విజయ లక్ష్మీగారు పెట్టిన ఈ రిజల్యూషన్‌ను బలపరుస్తారని పార్థిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్ :—శ్యామలరావుగారు 5 నిముషాలలో ముగించండి.

శ్రీ ఎస్. ఆళ్వారదాస్ :—ఈ క్వాలిటి కావాలంటే ఒప్పుకుంటాము They should not be more than equal. వారికి అరగంట యిచ్చి శ్యామలరావుగారిని 5 నిముషాలలో మాట్లాడమంటే ఈ క్వాలిటి ఏట్లా అవుతుంది ?

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—అది మేము సగం మంది వారు పక్కన ఉన్నప్పుడు సరిపోతుంది.

శ్రీ సిహెచ్. శ్యామలరావు :—అధ్యక్షా, శ్రీమతి విజయలక్ష్మీదేవిగారు ప్రవేశపెట్టిన ఈ అనధికార తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి స్త్రీ జాతికి ఆర్థిక రాజకీయ సాంఘిక సాంస్కృతిక కళా రంగాలలో సమానమైన ప్రాతినిధ్యం ఉండాలి అని పురుషులతో సమానంగా పురోగమించే అవకాశం కావాలని వారు ప్రతిపాదించారు. అది హర్షించదగిన విషయము. అభినందించదగ్గ విషయము. తప్పనిసరిగా బలపరచాల్సిన విషయం. కందుకు సందేహం లేదు. మనకు ఇతిహాస కాలం నుంచి 20 వ శతాబ్దం వరకు, ఆదికాలం నుంచి ఆధునిక యుగం వరకు స్త్రీజాతి ముఖ్యంగా సమాజంలోకు స్వార్థపు రధ చక్రాల కిందపడి నలిగిపోయిందని చెప్పడంలో సందేహం లేదు బలి అవుతూ ఈ సమాజాన్ని రక్షించుతూ వచ్చిన విషయం కాదనలేము. ఇతిహాస కాలం నాటి స్త్రీకి, ఈ కాలం నాటి స్త్రీకి నడకలో, నాగరికతలో ఆచార వ్యవహారాలలో తేడా ఉంటే ఉండవచ్చు. కాని పౌరుషంలో, పట్టుదలలో, యితర విషయాలలో ఏవిధమైన తేడా లేదు అని నా అభిప్రాయం. ఒకసారి చరిత్రను, పురాణాలను తిరగవేసి చూస్తే మన దేశ సంస్కృతికి జాతి ప్రగతికి స్త్రీలు ఏ విధంగా తోడ్పడుతూ వచ్చారో అర్థం అవుతుంది. సీత, సావిత్రి, అనసూయ, అరుంధతి పతివ్రతా మతల్లుల కాలంనాటి సౌశీల్యం. సౌభాగ్యం, ఈ రోజున మల్లమ్మ, వాగమ్మ, పాంచాలి, కత్తి పట్టి పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి మొదలుకొని లక్ష్మీకాంతమ్మ గారివరకు, సరోజినీ నాయుడు, విజయలక్ష్మీ పండిట్ గారి మొదలు కొని మన లక్ష్మీదేవిగారి వరకు, ఆంతేకాకుండా చరిత్రగతినే మార్చి అభ్యుదయ పథంలో స్త్రీ జాతితో పాటు అణగారిన బడుగువర్గాలకు ఆశాజ్యోతిగా మనపు త్రిప్పి నాంది చేసిన శ్రీమతి ఇందిరాగాంధివరకు చరిత్రలో మహోన్నతమైన విజయాన్ని సాధించిన మాట నిర్వివాదాంశమైన విషయం. ఎవరూ కాదనలేరు. 1-10 p.m.
స్త్రీ అంటే నా అభిప్రాయం—శాఖోపశాఖలుగా విస్తరించిన ఒక మహా వృక్షం అని. మనం సాధారణంగా అంటూవుంటాము—స్త్రీ అంటే శాంతానికి, సహనానికి మారుపేరు. దయకు, దాతృత్వానికి, ధర్మచింతనకు ప్రతిబింబము. త్యాగానికి, సౌభాగ్యానికి, శుభానికి, సుఖాలకు స్త్రీయే మూలకారణం. అంతెందుకు, స్త్రీయే లేని నాడు యీ సృష్టే లేదు. ఎప్పుడో—రాతి చకర్మిగతులలో. రాత్రిందినాల పరిణామాల్లో, కల్పాంతాలకు పూర్వం కదలికనెందిన పరమాణువు సంకల్పంలో ప్రభవించిన బట్టకట్టని, భాష తెలియని అనాగరిక ఆదిమానవుడు మొదలు, యీనాడు మారిన యీ ప్రపంచ జాతికంతటికీ మూలకారకురాలు స్త్రీయే. ఒక్కమాటలో చెప్పాలంటే—మన చరిత్రలో మొదటి నుండి యీనాటి వరకు తీసుకుంటే స్త్రీ పేరే ముందు వస్తుంది. భార్యాభర్తలు, తల్లి-తండ్రి, అలు—మగిలు, సీతా రాములు, పార్వతీ పరమేశ్వరులు, రాధా కృష్ణులు—యిట్లా మొదటి నుంచి కూడా స్త్రీకే ప్రథమస్థానం వుంది అంతేగాక, నా వుద్దేశంలో అసలు స్త్రీ తన జీవితంలో రసావతారాలు చాల్చే ధర్మమూర్తి. కుటుంబగౌరవాన్ని నిలబెట్టే ఆడబడుచు—ఆమె మొదటి అవతారం. మెట్టినింటి

మర్యాదను కాపాడే కోడలు— ఆమె రెండవ అవతారం. అనురాగవతి, అనురాగవతి అయిన భార్య—ఆమె మూడవ అవతారం, కులగౌరవాన్ని కాపాడే కులవతి ఆమె నాలుగవ అవతారం. బాధ్యతగలిగిన గృహిణి ఆమె అయిదవ అవతారం. నైతిక విలువలను కాపాడగలిగిన ఉద్యోగి ఆమె ఆరవ అవతారం, ఉత్తమ పౌరులను సృష్టించే ఉపాధ్యాయిని ఆమె ఏడవ అవతారం. ప్రభావ్యామిక నైతిక విలువలను పరిరక్షించే ప్రజాప్రతినిధి ఆమె ఎనిమిదవ అవతారం. సమత, మమత శాంత సౌభాగ్యాలను పెంపొందించే అధినేత ఆమె తొమ్మిదవ అవతారం. అధ్యక్షా, ఈ తొమ్మిది అవతారాల తరువాత ఆమె పదవ అవతారం ప్రమిటంటే-అన్నింటికీ మించినది. ఆ పరమేశ్వరునికంటే గొప్పవాడు— జన్మనిచ్చే జనని, అమ్మ, ఆ అవతారాన్ని మించిన అవతారం యింకొకటి లేదు. జాతికి జన్మనిచ్చే సృష్టికి మూలకారకులు భార్యాభర్తలు అంటే—భార్య అర్ధభాగం అని చెప్పుకుంటున్నాం. మనిషిలో అర్ధభాగం అయిన స్త్రీకి అన్ని విషయాలలో సంపూర్ణ యిచ్చేటలో ఏమాత్రం సందేహం వుండకూడదు. మన లక్ష్మీకాంతమ్మగారు చెప్పినట్లుగా—అంతర్జాతీయ మహిళా సంవత్సరమే కాదు, దశాబ్దం. ఈ సందర్భంలో— భారతదేశంలాంటి ప్రజాప్రధమంగా ఒక నారీరత్నాన్ని ప్రధాన మంత్రిని చేసిన ఘనత భారతజాతికి దక్కుతుంది, అందువల్ల ప్రపంచానికి స్త్రీలకు హక్కులు యివ్వాలి. లక్ష్మీకాంతమ్మ గారు ప్రతిపక్షం తరపున ప్రవేశపెట్టవలసిన యీ అనధికార తీర్మానం ప్రభుత్వ పక్ష సభ్యులు సానుభూతితో ముందుకు వచ్చి ప్రవేశపెట్టడం హర్షదాయకం. లక్ష్మీకాంతమ్మ గారి సూచనలు చాలావరకు మంచివే. వారికి నేను ఒక చిన్న సూచన చేస్తాను. ఈరోజున కేంద్రంలో జనతా ప్రభుత్వం వుంది. ఆ ప్రభుత్వంలో ఒక్క స్త్రీ కూడా మంత్రిపదవిలో లేదే, ఆ విషయంలో వారు జనతా ప్రభుత్వాన్ని ఒప్పించి, ఆ అవకాశం యిప్పించేందుకు కృషిచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—అక్కడ వున్నారు. ఇక్కడ మీ రిపర్సెంటేషన్ ఎంతో ఆ వివరాలు యివ్వండి.

శ్రీ బి. నిరంజనరావు:— అక్కడ వున్నారు, మీకు తెలియకపోతే పూరుకోండి.

చైర్మన్:— ఇక్కడ మన మంత్రిమండలిలో ఎంతమంది వున్నారో లక్ష్మీకాంతమ్మ గారు చెప్పలేదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:— అధ్యక్షా, హక్కులు ఒకరు యిస్తే వచ్చేవి, ఒకరు యిస్తే వుచ్చుకునేవి కాదు.

శ్రీ సి హెచ్. శ్యామలరావు:— ఇది హర్షించదగిన విషయం. అయితే చాలామంది సభ్యులు ఈ తీర్మానంపై మాట్లాడవలసి వుంది కాబట్టి, ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :—అధ్యక్షా, స్వాతంత్ర్య పోరాటంలో స్త్రీలు చాలా గొప్పగా పాల్గొన్నారు. వారు గనుక ఆ పోరాటంలో పాల్గొనకపోతే స్వాతంత్ర్యమే రాకపోయేది అని గాంధీజీ అన్నారు. ఆయన ఉద్యమాన్ని నడిపారు కాబట్టి ఆ మాట చెప్పాడు. అట్లాగే, ఏ చరిత్ర తీసుకున్నా, సాహిత్యం గాని, కుటుంబ రీత్యాగాని అన్నివిధాలా స్త్రీలు పాత్ర తీసుకుంటూనే వున్నారు. దురదృష్టకరమైన విషయమేమంటే—భారతదేశంలో, అన్ని సందర్భాలలోను, ఉద్యమాలు, పోరాటాలు అన్నింటా స్త్రీ పాల్గొన్నా ఆమెకు యివ్వవలసిన హక్కులు ఇవ్వనీయని పరిస్థితికి మాత్రం అట్లాగే వుంచారు. 30 ఏళ్ళ స్వాతంత్ర్యం తరువాత, ఇప్పుడు అనధికార తిరోగమనరూపంలో యిది రావలసిన పరిస్థితి వున్నదంటే దీనికి యీ 30 ఏళ్ళుగా దేశాన్ని ఏలుతున్న కాంగ్రెసు ప్రభుత్వమే కారణమని ఎందుకు చెప్పకూడదు ? తప్పకుండా చెప్పాలి. ఇచ్చాము ఓటు హక్కు అన్నారు. కాని, ఆ ఓటువెయ్యడంలో ఆమెకు స్వేచ్ఛవుందా? అక్కడా శాసించేవారు మగవాళ్ళే. ఏ ప్రభుత్వమయినా స్త్రీకి అవసరమైన సౌకర్యాలు చేశారా? క్రిందటిసారి యీ ఓటు తీసుకుపోయి పొయ్యిలో పెడతాం అనే స్థితికి వచ్చారు స్త్రీలు. అందువలన, స్త్రీకి మీరు యిచ్చిన గౌరవం, స్వాతంత్ర్యం ఎంతగొప్పవో ఆలోచించవలసిన అవసరమున్నది ఈ 30 ఏళ్ళలో యీ అసెంబ్లీలో కనీసం యీ తీర్మానం కూడా ఎందుకు ప్రవేశపెట్టలేదో ఆలోచించవలసి వుంది. నేను వచ్చిన మూడు నెలలుగా యీ తీర్మానాన్ని వ్రాసి, వేచి వేచి చివరకు లేడీ మెంబర్సు అందరూకూడా సంతకాలు పెడతేతప్ప వచ్చేట్లు లేదని సంతకాలు చేసి స్పీకర్ గారికి పంపించుకున్నాం; సమావేశంలో చివరిరోజున పావుగంట కూడా అవకాశం లేకుండా యిప్పుడు యిచ్చారు. దీనిపై కనీసం రెండు గంటలయినా చర్చించాలి. ఈ హౌస్‌లో అందరూ దీనిపై తమ అభిప్రాయం చెప్పి తీరాలి. ఆ తరువాత శ్యామలరావుగారు దశావతారాలు ఎత్తింది అన్నారు, అయ్యా, దశావతారాలు ఎత్తి, మీకు సేవజేసినా, మమ్మల్ని పడడుగులు వెనక వుంచి, మా జీవితాలను శాసించేవారుగా మీరేవున్నారు తప్ప తన చరిత్రను తాను నిర్ణయించుకునే విధంగా, తన స్వాతంత్ర్యాన్ని తాను ప్రకటించుకునే విధంగా, తనకొరకు తాను కట్టుబడేవిధంగా స్త్రీ ఎప్పుడూ ఏ అవతారంలోనూ లేదు. అది గమనించాలి. ఎప్పుడూ పడడుగులు మీ వెనకాలే వచ్చి, మీ కుటుంబాన్ని రక్షించి, మీ కుటుంబ గౌరవాన్ని కాపాడి, ఆమె వత్తిగా కాలిపోయి, యీ దేశాన్ని కుటుంబాన్ని సమాజాన్ని కాపాడింది. చివరికి, 30 ఏళ్ళ పరిపాలన తరువాత ఆమె జీవితం ఏవిధంగా యీనాడు తయారైంది? స్వాతంత్ర్యం ఆడిగిన వారానికి, మొత్తుకున్న పాపానికి ఆమె ఏ స్థితికి నెట్టబడింది అంటే—స్వాతంత్ర్యం అవ్వాళ్ళు కాబట్టి, నిన్ను బోపించవలసిన బాధ్యత నాపై లేదు, నీకు స్వాతంత్ర్యం వచ్చిందిగదా ఎట్లా బ్రతుకుతావో బ్రతుకు ; అని అజాగ్రత్త వహించే పరిస్థితికి స్త్రీకి యీనాడు వచ్చింది. ఈ దేశంలో, యిన్ని మాటలు చెప్పినా స్త్రీకి కనీస మర్యాద, కనీస గౌరవం లేదు. సమానత్వం అన్నారుగదా, మీకు మేము గౌరవం, మర్యాద యివ్వవలసిన అవసరమేమిటి అంటారు. అయినప్పటికి,

అసమానమైన, అగ్యవసరమైన అధికమైన బాధ్యతలు సమాజం యెడల మేము నిర్వహించక తప్పడంలేదు. కాబట్టి, తప్పనిసరిగా కొన్ని రిజర్వేషన్లు, హక్కులు, సౌకర్యాలు కల్పించకపోతే అసలు స్త్రీజాతే ఉద్ధరింపబడదని నేను చెబుతున్నాను. ఆ దృక్పథం సమాజంలో యింకా రానేలేదు. స్త్రీ ఎట్లా బ్రతకాలి? ఆమెను కాపాడేవారు, రక్షించేవారు ఎవరు? వెనక ఒక సామెతవుండేది, ఆలికి బువ్వ పెట్టలేనివాడు బయట ఏమీ చేయలేడు–అని, పాపం, అన్నివిధాలా పై త్తనం చేస్తూనయినా ఆ హక్కు అయినా యిచ్చారు. నీకు యింత చాకిరి చేస్తున్నది కాబట్టి ఆమెను సాకడం, తిండి, బట్ట యివ్వడం నీకర్తవ్యం అని చెప్పారు. ఇప్పుడేమంటున్నారు? నీకు స్వాతంత్ర్యం వచ్చింది—తిండి బట్ట నన్న అడగడం దేనికి? అంతెగాక, చివరకు కన్నబిడ్డలను కూడా ఆమె మెడపై వేసే వరకూ సమాజంలో మగవాళ్లు వెళ్ళారు. అందువలన స్త్రీ తమ బ్రతుకు తెరువు తాను వెతుక్కోవలసివచ్చి, బజారునడి దారి తెన్నూ తెలియని స్థితికి వచ్చింది. చివరికి యివాళో, నిన్నో ఒక పత్రికలో బాహాటంగా—వ్యభిచారం తప్పా, ఒప్పా? అని చర్చించేటంతగా యీ సమాజం కలుషితమైపోయింది. ఇంత పతనమైపోయిన యీ సమాజాన్ని కాపాడేవారెవరో అర్థం కావడంలేదు. జలదరిస్తున్నది ఒడలు. ఎక్కడకు పోతున్నాము? 30–40 సంవత్సరాల వెనుక వారంమేము. ఈ నాటి సమాజాన్ని చూస్తుంటే దారి ఏమిటో అర్థం కావడం లేదు. ఇదా స్వతంత్రం? ఇది స్త్రీలను గౌరవించడం కాదు. వారి జీవితాలను కించపరచడంకోసం బాధ్యతా రహితంగా వదిలిపెట్టి సమాజం తనకు తానుగా బొందత్రవ్వుకొని మురికిలో పడిపోవడం. బాధ్యతను ఏరకంగా వదిలివేస్తారనేది తీవ్రంగా గమనించాలని కోరుతున్నాను. ఇంతకాలం ఆలస్యం చేసి వాళ్ళకి ఇవ్వవలసిన హక్కులు ఇవ్వక, చూపవలసిన గౌరవాన్ని చూపక, చేయవలసినవిధంగా ఎడ్యుకేట్ చేయక, వారిని వారుగా నిలబెట్టకపోవడంవల్లనే సమాజం పతనమైనది. గతంలోకంటే వ్యభిచార గృహాలు పెరిగాయి. కాదనలేరుకదా. గతకాలంలో తల్లులు పిల్లలుకన్నతరువాత పిల్లలకు చిన్నప్పటినుంచి ధైర్యం కోసం శివాజీ, ఝాన్సీల చరిత్రలో మరొక చరిత్రలో చెప్పి పెంచేవారు. ఈ నాడు ఎట్లా పెంచుతున్నారు? తల్లులు పిల్లలకు బ్రతుకుతెరువుకోసం ఏ గడ్డినైనా గరవండి అని చెబుతున్నారు. బ్రతుకుతెరువుకోసం లొంగిపొండి అని చెబుతున్నారు. ఆయనను ఎట్లాగైనా మంచి చేసుకోమ్మని చెబుతున్నారు. లేకపోతే మోసం చేయండి అని చెబుతున్నారు. లేకపోతే బ్రతకలేరని చెబుతున్నారు. ఆర్థికపరిస్థితి ఆ విధంగా తయారైనది. మనం స్త్రీ జాతిని బాగుచేయాలన్నప్పుడు సమాజం మొత్తం వెనుకకుపోయి కూలంకషంగా కడుక్కోవలసిన పరిస్థితి ఉంది. లేదా స్త్రీలను ఈ విధంగా బాధ్యతారహితంగా వదలిన తరువాత గౌరవంగా బ్రతకడానికి చోటులేని పరిస్థితి కల్పించిన తరువాత పిల్లికూనను నాలుగుగోడల మధ్య పెట్టి కదలడానికి లేకుండా చేస్తే ఎట్లా తిరుగబడుతుందో అట్లాగే దేశం మొత్తం మీద స్త్రీలు తిరగబడతారు. సమాజం మొత్తం కుళ్లును కడిగివేసి ప్రభుత్వ దమన

నీతిని నొక్కిపారేస్తారు. ఇది నా విశ్వాసం. నేను ఊరికే చెప్పడంలేదు. కొద్దిగానో గొప్పగానో బంచెరాయి భూమి పంచుతున్నారుకదా. ఆ భూమిని నిలబెట్టుకోవడం స్త్రీలు ఎంతటి ధైర్యసాహసాలతో పోరాడారో చెప్పలేను. మగవారిని పోలీసులు పట్టుకుపోతే నాగలిమీదకు ఆడవారుపోయి పారతో ప్రత్వి పోలీసువాడు వస్తే మా చేతికి బేడీలు వేయండి అని నిలబడ్డారు. వారిని పడుకోబెట్టి అరికాళ్ళలో పాదాలు తగిలేట్లు కొట్టారు. పోలీసు స్టేషన్లలో చెరిచారు. ఇందిరాకాంగ్రెసు అయినా మరొకరైనా కాంగ్రెసు పరిభుత్వం ఉన్న 30 సంవత్సరాల కాలంలో జరిగింది ఇదంతా. బెంగాలులో కనీస హక్కులు అడిగినందుకు 110 మంది కార్య కర్తలను చంపారు. గౌరీ ఛటర్జీ అనే ఆమె భర్త కార్మికుడు. కార్మికుల యూనియనులో చేరినందుకు—లేని కారణాలు ఏమైనా కావచ్చు. రాజ్యాంగ విరుద్ధం కావచ్చు, అనుకూలం కావచ్చు—అర్ధరాత్రి పక్కనుంచి భర్తనుతెచ్చి ఆమె ఎదుట స్తంభాని కట్టివేసి 7 మంది పోలీసులు ఆమెను చెరిచి ఘోరంగా ఆమె భర్తను అక్కడే చంపారు. బిడ్డ భారతి అక్కడ ఉన్న గూండాను కత్తితో పొడిస్తే ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఇదంతా ఇందిరాగాంధీ నాయకత్వంలో జరిగింది. ఒక స్త్రీ ప్రధానమంత్రి ఐనదని స్త్రీ లోకంలో మొదట గొప్ప సంచలన వచ్చినమాట వాస్తవం. గర్వించిన మాట వాస్తవం. 31 సంవత్సరాల తరువాత ఆ విషయం చెప్పుకునేదానికంటే చెప్పుకోకుండా వుంటే మంచిది అనుకునే స్థితి లోనికి వచ్చాం. శాసన సభ్యత్వాలు, ఈ పదవులు మాకు ఇచ్చారా లేదా అనేది పరిధానంకాదు. సమాజంలోని స్త్రీలందరికి సరైన ఆర్థిక హక్కులిచ్చి గౌరవించి వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటుచేసి జీవితంలో సరైన ఆధారం ఏర్పాటు చేసి ముందుకు తీసుకుపోతారా, లేక మీ జీవితాలను మీరే గొంతుకలు కోసుకుని నాశనం చేస్తారా అని ప్రశ్నిస్తున్నాను. ఈ తీర్మానాన్ని బలపరచడమే కాదు. ఈ నాటికి చట్టంలో ఎందుకు మార్పు తీసుకురాలేదు? స్త్రీలను సరిగా చూడక పోవడం వల్లనే సమాజం చెడిపోయింది. భూస్వామ్య వ్యవస్థ ఈ నాటికి పంపూర్ణంగా ఉంది. భూమిని అంగీకరిస్తున్నాము. కొడుక్కు ఇచ్చిన భాగాన్ని విడ్డకు ఎందుకు ఇవ్వరు? కట్నం ఇచ్చి పంపించారుకదా, వారైనా భాధ్యత తీసుకుంటారా అంటే లేదు. ఏ ఆపద వచ్చినా, బట్టలు కావలసినా, ఏమి కావలసినా, తిరిగి పుట్టింటికి రావాలి. అక్కడ ఎక్కడ ఉండాలి? భైట. ఆస్థిలో హక్కులేమి ఇదివరకే ఇచ్చి పంపించాముకదా, పీడ పదిలిందనుకుంటే మరల వచ్చిందేమిటి అనే భావం అక్కడ. ఏమి వచ్చినా, కన్నవారున్నారుకదా, భాగు చేసుకుంటారని పంపుతారు. ఏమిటి ఈ పరిస్థితి? ఎక్కడ ఉన్నట్లు మనం? ఎవరికోసం చాకిరి చేసినట్లు జీవితమంతా? ఈ నాటికి స్త్రీలను మంత్రిగా తీసుకవచ్చినా, మరొక పదవిలో తీసుకువచ్చినా, తమ తమ రాజకీయాలకోసం ఉపయోగించుకుని తమ తమ పార్టీలు నిలబెట్టుకోడానికితప్ప వారి హక్కుల గురించి కాదు. అందు వల్లనే 30 సంవత్సరాలుగా ఎంతమంది స్త్రీ శాసనసభ్యులున్నా, మంత్రులున్నా, చివరికి ఇందిరాగాంధి ప్రధానమంత్రిఐనా, గణనీయమైన అభివృద్ధికాని మార్పు

కాని స్త్రీల విషయంలో రాలేదు. దీనికై స్త్రీలోకాన్ని కదలించవలసి ఉంది. ఏమైనా ఇందిరాగాంధీ పేరుతో మీరు అధికారంలో ఉన్నారుకనుక, ఉన్నంత మేరకై నా తలవంచుకుని ఈ తీర్మానాన్ని బలపరచి కేంద్ర ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చి ఈ చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉంది. అందుకే దీనిని బలపరచాలి. స్త్రీలను బాగుచేయాలనే సమస్య వచ్చినప్పుడు స్త్రీ వ్యవసాయ కూలీల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. అనేక సందర్భాలలో చెప్పాను. వారు నూటికి 70 మంది ఉన్నారు. స్త్రీలంటే ఇక్కడ కనిపించే కొద్దిమందినో ఉన్నత కుటుంబాలలోని స్త్రీలను మాచి అభిప్రాయానికి వస్తే సరైనదికాదు చాలామంది విదేశీయులు కూడా మోసపోతూంటారు. రష్యానుంచి బ్రెజ్నేవ్ గారు ఇండియా వచ్చినప్పుడు స్త్రీల పరిస్థితి ఇక్కడ చాలా బాగున్నదని వారిని చాలా గౌరవంగా చూస్తున్నారని అన్నారట. వారు షో రూములలోని బొమ్మలు చూసారో ఏమో కార్లలో తిరిగే ఆడవారిని చూచి అనుకున్నారో ఏమోకాని పైపైన చూస్తే అట్లాగే కనబడుతుంది, క్రిందకువెడితేనే వాస్తవం తెలుస్తుందని చెబుతున్నాను తోడుకోడానికి గుడ్డలేక చింకిరిబట్టలు వేసుకుని విపరీతమైన కష్టం చేస్తూంటే, కంకర మోసి మగవారితో సమానంగా ఇన్ని తట్టలు. ఇన్ని గజాలని కొలిచి పని చేస్తుంటే ఆడవారికి రూ. 1-25 లు మగవారికి రూ. 2-50 లు ఇచ్చే పద్ధతి మానలేదు. అడవికిపోయి మగవారితో బాటు మోపులు మోసినప్పటికి మగవారికి రూ. 4లు, ఆడవారికి రూ. 2 లు ఇచ్చే పద్ధతి ఈ నాటికీ ఉంది. నాలుగు సేర్లు ధాన్యం వారికి కొలుస్తారు. ఆడవారికి రెండు సేర్లు కొలుస్తారు. ఇప్పటికీ మానలేదు. ఏ పని చేయించు కోవాలన్నా స్త్రీలనే ఎక్కువగా పెట్టుకుంటారు. మంత్రి గారు చెప్పినట్లు బీడీ కార్మికులలో ఎక్కువ మంది స్త్రీలు. వరంగల్లు పోతే కుప్పలు తెప్పలుగా కనిపిస్తారు వెయ్యికి ఇంత అని లెక్క చెబుతారు. లెక్క వెస్తే రు. 1-25లు నుంచి రు. 1-75 కంటె ఉండదు. దీనితో ఏమి తిని ఎట్లా బ్రతకాలి? ఇంత దరిద్ర స్థితిలో ఉన్న స్త్రీలు విషయం ఏమి ఆలోచించారు? చివరకు శీలాన్ని అమ్ముకుని బ్రతకండి అనే స్థితికి వచ్చారు. దానికి విదర్భనమే నిన్న రోడా మిస్త్రీ చెప్పిన మాట. మేము మిమ్ములను సాకలేము అని చేతులు ఎత్తేసామన్న మాట. ఇది నిగ్గుచేసైన విషయం. పాలక వర్గం వారు చెప్పవలసిన మాట కాదు. ఇప్పటికైనా దీని తీవ్రత గమనించి తీర్మానాన్ని బలపరచండి. అనేక మంది గౌరవ సభ్యులు మాట్లాడుదాం అంటున్నారు. మాట్లాడాలి. మాట్లాడగా మాట్లాడగనైనా, కొట్లాడగా కొట్లాడగానైనా మన భావాలలో మన జీవితాలలో మార్పు వచ్చి మన దేశంలో మార్పు వచ్చి ఉన్నతమైన సమాజాన్ని నిర్మించగలిగితే, ఆదర్శ ప్రాయమైన సమాజాన్ని నిర్మించ గలిగితే చాలా మంచిది. ఇది కష్ట సాధ్యమేమీ కాదు. క్యూబా వెళ్ళి వచ్చిన వారు చెబుతుంటే విన్నాను. అక్కడ మనకంటె వెనుక స్వతంత్రం వచ్చింది. పోవలిట్టు పునర్నిర్మాణం పూర్తి కాలేదు. అక్కడకు వెళ్ళి వచ్చిన వారు

చెబుతుంటే నిజంగా ఇక్కడ ఇంకా ఎంత కాలం [illegible] ఇట్లా దేవుడా అని ఏడ్పు వస్తుంది. కార్మికుడుగా ఉన్న స్త్రీకి గాస్ ఇస్తారు లైట్ ఇస్తారు. అదే పోలింలో మగవాడు 8 గంటలు పనిచేస్తే స్త్రీ 6 గంటలు పనిచేసి ఇంటికి వెళ్ళి ఇంటిని పిల్లలను చూసుకుంటుంది. ఇక్కడ ఎందుకు చేయరు అట్లా? ఇక్కడ మగవారు 8 గంటలు పనిచేస్తే అడవారు 12 గంటలు పనిచేయవలసి వస్తున్నది. కార్మికులలోని వేద స్త్రీలను కూడగట్టుకుని ఈ సమస్య మీద పోట్లాడుదామంటే మగవారిపై బరువు 16 గంటలు అవుతుంది. సోషలిస్టు వ్యవస్థలో కొద్ది సంవత్సరాలలో స్త్రీలకు అనేక సౌకర్యాలు చేసి వైతిక విలువలను కాపాడారు. అటువంటి వ్యవస్థ కావాలని కోరుకుంటున్నాము. సోషలిజం సోషలిజం అంటూ రోజుకు పది సార్లు మాట్లాడేవారు సోషలిస్టు వ్యవస్థ అంటే ఎందుకు వెనుదీయాలి? అదే మార్గం. ఆ మార్గాన పోతేనే సమాజం కుళ్ళు, మసి కడుక్కుపోతుంది. మీరు అన్నా అనకున్నా, నేడు నామ భజన చేసేదే రేపు ఆచరణ చేయక తప్పదు. ఆ వ్యవస్థలో మాత్రమే మనకు విముక్తి ఉంది. ఈ నాటి వ్యవస్థలో ఈ చట్టాన్ని ఐనా చేస్తే కనీసం కొద్దోగొప్పో స్వతంత్రంగా బ్రతకడానికి అవకాశం కాదుకాని పోరాడడానికి అవకాశం వస్తుంది. ఆ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నాను. హౌస్‌లో ఎవరికి ఆక్షేపణలు లేవు కనుక మీనెత్తిన పడేది కూడా ఏమీ లేదు కనుక బానిసలు భూస్వాములపై దండెత్తే రోజులలో మీరు దళిత వర్గాల భజన చేస్తున్నారు కనుక దీనిని బలపరిస్తే ఆడవారు తిరగబడేది లేదు కనుక దీనిని బలపరచాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. పరిభాషతమ్మ (రాజంపేట):—అధ్యక్షా, ఈ వాడు పరిశీలనకెట్టిన అవధికార తీర్మానము మీద ఇంకెక్స్ట్ చూపుతూ అందరు సభ్యులూ పార్టిసిపేట్ చేస్తామని చెబుతున్నాందుకు సంతోషము. దానిని టూ సెన్స్‌లో రిపోర్ట్ చేయాలని కోరుతున్నాను. ఏదో తమాషాకు యిక్కడ మాట్లాడిపోవచ్చుననే ధోరణితో వుండకూడదు. అవాదిగా మన భారత దేశములో పురుషులతోపాటు సమానమైన హక్కులు స్త్రీలకు లేకపోవడమువల్ల సంఘంలో స్త్రీ ఎప్పటికి పురుషునికన్న వెనుకనే కనిపిస్తున్నది. భారతదేశ జనాభాలో సగముమంది స్త్రీలు వున్నారు. దేశములో సంపద ఉత్పత్తికి దేశాభివృద్ధి రంగాలన్నిటిలో స్త్రీ కూడా సగ భాగము పంచుకున్నపుడే దేశము అభివృద్ధి చెందుతుంది. అన్ని రంగాలలో కూడా స్త్రీ సమానంగా పాలుపంచుకోకపోవడం వల్ల ఈవాడు భారతదేశము మిగతా దేశాలకన్నా వెనుకబడి వుందని మా అభిప్రాయము. దేశము ఆర్థికముగా పురోగతి సాధించాలంటే దేశ జనాభాలో సగము వున్న స్త్రీలు అన్ని రంగాలలో సమానమైన భాగము పంచుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. [illegible] సగముకాకుండా చేతలలో చూపిస్తే బాగుంటుంది. రాజకీయముగాను, సాంఘిక సముగాను అభివృద్ధి చెందాలంటే ఆర్థికాభివృద్ధిపైన ఆధారపడివుంటుంది. ఆర్థిక పరమైన హక్కులు స్త్రీలకు కలుగచేసేటంతవరకు ఆర్థికాభివృద్ధి అరగదేమో అనే భయము కూడా వుంది. ఎకానమిక్ రైట్స్ స్త్రీలకు పూర్తిగా లేవు. పార్షియల్‌గా

మా ... రైట్‌లో స్త్రీలకు సమాన హక్కులు యిచ్చినప్పుడే స్త్రీలకు తగిన స్థానము వస్తుంది. పొలిటికల్ రైట్ లేనందువల్ల స్వరాజ్యంగారు చెప్పినట్లు స్త్రీ సమూహములో చులకనగా చూడబడుతున్నది. ఈక్వల్ రైట్స్ పొలిటికల్‌కి సంబంధించివచ్చేంతవరకు స్త్రీలకు న్యాయము జరగదు. స్వరాజ్యంగారు చెప్పినట్లు స్త్రీ ఒక దీపము లాంటిది. తాను కాలుతూచుట్టూ వున్న వారికి వెలుగు నిచ్చేది స్త్రీ దేవతామూర్తిగా పూజించే మన దేశములో స్త్రీకి పొలిటికల్ రైట్స్ కలుగ చేసినపుడే సమానమైన హక్కులు కలుగచేసినట్లు అవుతుంది. మనము యిక్కడ పాస్ చేసుకుని కేంద్రప్రభుత్వము మీద వత్తిడి తీసుకువచ్చి చేయగలిగినంత చేయాలని తెలియచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి (పాణ్యం):—అధ్యక్షా, ఈ తీర్మానమును హృదయ పూర్వకముగా బలపరుస్తున్నాను. ఈ తీర్మానముయొక్క ఉద్దేశానికి మించి యింకా దూరము పోతే గాని ఎట్టడుగున వున్న మహిళల సముద్ధరణ జరగదని నా అభిప్రాయము. కులము పేరిట, మతము పేరిట, సాంఘికాచారాల పేరిట సంప్రదాయాల పేరిట, కట్టుబాట్లు పేరిట ఇప్పటికి స్త్రీల మీద అత్యాచారాలు జరుగుతున్నాయి. పుట్టినప్పటినుంచి చచ్చిపోయేవరకు స్త్రీలకు అనాగరికమైన జీవితాన్ని కట్టబెట్టడం జరుగుతున్నది. పెర్సనల్ లాలో ఈ క్వాలిటీ లేదు. హిందూలాను చాలవరకు సంస్కరించారు. మిగతా లాలు పెర్సనల్ లా అని వాటిని సంస్కరిస్తే మన ఇంటర్ ఫియరెన్స్ జరుగుతుందని వాటిని సంస్కరించడము జరగలేదు. పెర్సనల్ లా క్వశ్చన్ అట్లా వుంచి చాల అనాగరికమైన పరిస్థితులలో వున్నారు కట్టుబాట్ల వల్ల సంస్కరించడానికి వీలులేకుండా పోయింది. నిన్న లక్ష్మీకాంతమ్మగారు మాట్లాడుతున్నప్పుడు ఒక గౌరవ సభ్యుడు లేచి ఇది మా పెర్సనల్ లా, ఇంటర్ ఫియర్ కావద్దు అన్నారు. వుమన్ అంటే హిందూ ఉమన్ అని దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తున్నారు. వుమన్ అనే పదానికి యిచ్చిన అర్థము, నిర్వచనము, ఆలోచన ఎప్పుడూ భారతదేశములో వున్న హిందూ వుమన్ వైపుకే పోతుంది. కాని ఇతర కులాల, యితర మతాల, యితర సాంఘిక కాచారాలకు సంబంధించిన స్త్రీల వైపు పోక పోవడము చాల శోచనీయమైన పరిస్థితి. ఇప్పటికి కూడ చాలమంది స్త్రీలు వెలుతురును చూడడములేదు. విజయలక్ష్మిగారు ఈక్వల్ ఎంప్లాయిమెంట్ అవకాశాలు అడుగుతున్నారు. వెలుతురు కూడ చూడడానికి వీలులేని స్త్రీల గురించి ఏమి చేస్తున్నారు? ఎంప్లాయ్‌మెంటే కాదు. నేచురల్ రైట్ వారికి కలుగచేయాలి. దేవుడిచ్చిన సూర్యుణ్ణి, ప్రపంచాన్ని చూసే అవకాశము కలుగచేయాలి. సాంఘిక దురాచారాల పేరుతో, కట్టుబాట్ల పేరుతో వారిని మూసిపెడుతూ వుంచే ఏమి చేస్తున్నారు? మా పెర్సనల్ రైట్స్, మాట్లాడవద్దు అంటే పార్టీ రాజకీయాలలో వున్న వారి గొంతు నొక్కుకుపోతున్నది. వారి పెర్సనల్ రైట్స్‌లోకి ఇంటర్ ఫియర్ అయినే ఆ కులాలకు, మతాలకు చెందిన ఓట్లు రావు అని, వారు ఎంతో అనాగరికంగా వున్నా, మానవత్వానికి బాహిరముగా ప్రవర్తిస్తున్నా వారి

మానాన వారిని విడిచిపెడదామనే ఆలోచన చేస్తున్నారు. నేనీ విషయము ఎందుకు చెబుతున్నానంటే నా నియోజకవర్గంలో ఎంతోమంది స్త్రీలు వున్నారు. వారి దుస్థితి చూస్తే వారికి విముక్తి లేదా అనిపిస్తుంది. ఆ ప్రాంతములో పర్యటించినప్పుడు వారు అయ్యా మమ్మల్ని రక్షించేవారు లేరా మాకు సహాయపడేవారు లేరా, మాకు పట్టపగలు పాయిఖానాకు పోయే వాళ్ళకు కూడా లేదు, మాకు సౌకర్యాలు కల్పించండి అని అడుగుతున్నారు. అంధకూపంలో వున్న ఆ స్త్రీజాతిని సముద్ధరించటానికి నాగరిక ప్రపంచంలోవున్న స్త్రీలు ఆలోచించడం లేదు ఎడ్యుకేటెడ్ వుమెన్ గురించి మాత్రమే ఈ తీర్మానం కన్‌ఫైన్ అయినట్లు కన్పిస్తున్నది. ఎంప్లాయ్‌మెంట్ వుండితీరాలి. కాని ఎడ్యుకేటెడ్ వుమెన్ కే వాళ్ళకు కల్పించాలన్నట్లుగా ఈ తీర్మానం కనబడుతున్నది. దానికి నా ఆక్షేపణ లేదు, సంపూర్ణంగా నా సహకారం వుంటుంది. నేను దీనిని బలపరుస్తున్నాను. దీంతో పాటు వెనుకబడివున్న వారి పంగతి కూడా ఆలోచించాలి. ఏ వర్గంలో వున్నప్పటికీ, ఏ పార్టీలో వున్నప్పటికీ స్త్రీలు అందరూ ఏకమై అట్టడుగున వున్న స్త్రీ జాతి సముద్ధరణకు పూనుకోవాలి.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—ముస్లిం స్త్రీల గురించి మాట్లాడవద్దన్నారు.

శ్రీ ఇ. అయ్యవుు రెడ్డి:—వారు ముస్లింలకు ప్రాతినిధ్యం వహించవచ్చు. కాని లక్ష్మీకాంతమ్మగారు మొత్తం స్త్రీజాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక కాస్టు, ఒక రీజియన్, ఒక కమ్యూనిటికి చెందిన వారి గురించి మాట్లాడవద్దు అనే దానిని ఖండించాలి. అలా ట్విస్టు ఇవ్వటానికి వీలులేదని చెబుతూ నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. శ్రీపాల్ రెడ్డి:—అధ్యక్షా, దీనిపై మాట్లాడాలని ఇంకా చాలా మంది సభ్యులు ఉత్సాహపడుతున్నారు కాబట్టి దీనిని వచ్చే సెషన్‌కు వాయిదా వేస్తే బాగుంటుంది.

STATISTICS FOR THE MEETING OF THE ASSEMALY FROM THE 9TH AUGUST TO 29TH SEPTEMBER, 1978.

Mr. Deputy Speaker:

1.	No. of days from which the Assembly Sat	34
2.	No. of Hours for which the Assembly worked:	218 hrs.& 20 mts.
3.	No. of Speeches made by the Miniiters	211
4.	No. of Speeches made by the Members	976
5.	No. of Starred Questions Answered orally	469
6.	No. of Supplementaries	2184
7.	No. of Answers to Un-starred Questions placed on the Table of the House (Printed List)	225
8.	No. of Short Notice Questions Answered	45

9.	No. of Answers to Starred Questions placed on the Table on 29—9—1978 as per the orders of the Hon'ble Speaker	48
10.	No. of Answers to Un-starred Questions placed on the Table of the House on 29—9—1978 as per the orderd of the Hon'ble Speaker	143
11.	No. of Notices under Rule 329 admited	69
12.	No. of Call Attentions admitted and Statements made by the Ministers	59
13.	No. of Bills introduced	16
14.	No. of Bills passed	11
15.	Composition of the House as on 29—9—1978:	
	Indian National Congress (I)	212
	Janata Party	54
	Indian National Congress	8
	Communist Party of India (Marxists)	7
	Communist Party of India	6
	Majlis-Ittehad-Muslimeen	3
	Independents (includding one nominated member	3
	Vacant	2
	Total:	295

12-30 p.m

With the permision of the House. I adjourn the House *sine die*

(The House then adjourned *sine die*.)

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Fortieth Day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday the 29th September, 1978.

The House met at half-past Eight of the Clock.

